25-1Pg1exHMNWJQE.qxd:25-1Pg1exHMNWJQE.qxd 01/01/01 10:36 AM Page 1

సాహిత్యం
గత వారం రోజుల్లో వెలువడిన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 357 పేజీలు: 12 వెల: 6.50

**అమెరికాలో 500 మందిపైగా అక్రమ వలసదారుల అరెస్టు**

**అక్కడ..సంతల్లో అద్దెకు మహిళలు**


9లో

## ఆరు పోర్టులకు అనుసంధానంగా
# 8 పారిశ్రామిక నగరాలు

### క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు
### విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నంలో విస్తృత సౌకర్యాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలను నిర్మించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఇందుకు సంబంధించి 'ఎక్స్'వేదికగా సీఎం చంద్రబాబు ఈ సమాచారాన్ని వెల్లడించారు.ఈ అంశంలో కార్యచరణ చేపట్టినట్లు వివరించారు.పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా మంచి ఆదాయ వనరులు లభిస్తాయని భావిస్తున్నట్లు వివరించారు. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఆ పరిధిలో నగరాలను అభివృద్ధి జరుగుతుందన్నారు. పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలోమీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఎక్కడెక్కడ ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సల్టెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ పరిధిలో భూముల లభ్యత, ఇతర అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. విశాఖపోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో క్లస్టర్ అభివృద్ధి ప్రణాళికను ఏపీఐఐసీ తయారు చేయనుంది. మిగిలినచోట్ల మారిటైం బోర్డు ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పి4 విధానంలో అభివృద్ధి :** ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధిచేయటం ద్వారా పట్టణీకరణ జరు >>2


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సీఎం చంద్రబాబు


2లో

### పెండింగ్ నిధులివ్వండి..



## రహదార్లపై మంచు తెరలు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో జాతీయ రహదారులపై పలు ప్రాంతాలను పొగమంచు కమ్మేసింది. వేకువ జాము నుంచే మంచు కురవడంతో రహదారులపై మబ్బులు వాలినట్లు ఉండి,ముందు ఏ ముందో తెలియని పరిస్థితి,దీంతో మంచు తొలిగేంత వరకు పలు వాహనాలను చోదకులు రోడ్ల పక్క కాఫీ రెస్టారెంట్లు,డాబా హోటళ్ళ వద్ద నిలిపేస్తున్నారు.రోడ్డు పెట్రోలింగ్ పోలీసులు ఆ దిశలో వాహన చోదకులకు మార్గదర్శరం చేస్తున్నారు.విజయవాడ అం తర్జాతీయ విమానాశ్రయాన్ని పొగమంచు కమ్మేసింది. దీంతో రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. రన్‌వే విజిబులిటీ లేక ఇండిగో విమానం గాల్లో చక్కర్లు కొట్టింది. దట్టమైన పొగమంచు కారణంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి రెండు విమానాలు సుమారు రెండున్నర గంటలు ఆలస్యంగా విశాఖపట్నం ఎయిర్ >>2


రిపబ్లిక్‌డే వేడుకల కోసం పోలీసులు జరిపిన రిహార్సల్‌ను సిమ్లాలో అద్దంలో బంధించిన దృశ్యం. దేశంలోని అన్ని ప్రాంతాలలో శుక్రవారం ఇటువంటి రిహార్సల్స్ ముమ్మరంగా జరిగాయి. రేపటి గణతంత్ర దినోత్సవాలకు అన్ని రాష్ట్రాలలో రంగం సిద్ధమైంది.


శుక్రవారం నాగ్‌పూర్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు దృశ్యం

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
### 8 మంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

**ముంబయి, జనవరి 24:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. మహారాష్ట్రలోని భండారా జిల్లాలో ఈ ఫ్యాక్టరీ ఉంది. సంఘటన తర్వాత కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఈ ప్రమాదం సమా చారం వెల్ల డించారు. పేలుడు శబ్దం సుమారు ఐదు కిలో మీటర్లవరకూ వినిపించిందని >>2


అదనపు న్యాయమూర్తులు జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావుతో శుక్రవారం ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

## అదనపు న్యాయమూర్తులు పదవీ స్వీకారం
### ప్రమాణం చేయించిన హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్


**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువు శుక్రవారం బాధ్యతలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. వీరిరువురిని పదోన్నతిపై హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిపార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి >>2

# దావోస్ పర్యటన సక్సెస్
### భారి పెట్టుబడులకు ముందుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు
### బయోఫ్యూయల్‌లో రిలయన్స్ రూ.65వేల కోట్ల పెట్టుబడులు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి భారీగా పెట్టుబడులను ఆహ్వానించేందుకు తమ నాలుగు రోజులు తాము దావోస్‌లో సాగించిన పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ పర్యటనకు అత్యంత సంతృప్తినిచ్చిందని శుక్రవారం వేకువ జామున ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సంస్ద నిర్వహించిన సదస్సులో సీఎం చంద్రబాబు,మానవ వనరుల మంత్రి నారా లోకేష్,కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడు,రాష్ట్ర మంత్రి టీజీ భరత్, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన సుస్థిరమైన వృద్ధిరేటు, ఆధునిక సాంకేతికత, పనిచేసే యువత భారత్‌కు బలమని సీఎం వ్యాఖ్యానించారు.వివిధ అంతర్జాతీయ.జాతీయ సంస్ధలు రాష్ట్రంలో భారీగా పెట్టుబడుల పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు.ఈ సదస్సులో 2047 నాటికి అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందన్నారు. పునరుత్పాదక విద్యుత్‌లో ఏపీ కీలకంగా మారుతుందన్నారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగివచ్చేంత వరకూ సీఎం వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతూనే ఉన్నారు. నాలుగోసారి సీఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన అనుహ్యంగా సంతృప్తినిచ్చిందని, రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలుఅధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారు.

**ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో:** ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచటంలో సఫలమైనట్లు తెలినారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచింది. ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై సీఎం చర్చించారు. దావోస్‌కు వెళ్లేముందే స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో సీఎం వరుస భేటీలు నిర్వహించారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల >>2

## రాజకీయాల నుంచి తప్పుకొంటున్నా..
### ఎపి ఎంపి విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం
### రాజ్యసభకు నేడు రాజీనామా



**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయసాయి రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఆయన రాజకీ యాలనుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా తన రాజ్యసభ సభ్యత్వానికి ఈ నెల 25వ తేదీ న రాజీనామా చేస్తున్నట్టు కూడా ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విధులు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా నిలిచిన విజయ సాయిరెడ్డి అకస్మాత్తుగా రాజకీయాల నుంచి తప్పుకోవడం ఆ పార్టీ నేతలకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. తాను ఏ రాజకీయపార్టీలోను చేరడంలేదు. వేరే పదవుల్లో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడంలేదని వివరించారు. ఇది తనవ్యక్తిగత నిర్ణయమనిచెప్పారు. ఈ నిర్ణయం వెనుక >>2


శుక్రవారం డ్రెస్ రిహార్సల్స్‌లో ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరుమలరావు, డిఐజి బి. రాజకుమారి, ప్రోటోకాల్ డెరెక్టర్ మోహన్

## రిపబ్లిక్‌డే కు భారీ ఏర్పాట్లు
### విజయవాడ మున్సిపల్ స్టేడియంలో పతాకావిష్కరణ చేయనున్న గవర్నర్ నజీర్

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్దం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం స్టేడియంలో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరు మలరావు, డిఐజి బి.రాజకుమారి, ప్రోటోకాల్ డెరెక్టర్ మోహన్, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులు పోలీస్ ఉన్నతాధికారులు, నగర పోలీస్ కమిషనర్ బి.రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సర్వం సిద్దం చేసిన్నట్లు ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఉదయం 8.51 నిమిషాలకు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, చేరుకుంటారని, ఉ.8.55 నిమిషాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. >>2



## 2027 జులై 23 నుంచి గోదావరి పుష్కరాలు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి24 ప్రభాతవార్త:** 2027 జులై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈసారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సారి పుష్కరాల కోసం 8కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. 2015 లో ఇదే గోదావరి పుష్క రాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు దృష్టిలో ఉంచుకొని అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి అధికార యంత్రాంగం రూ.904 కోట్లతో ప్రతిపాదలు సిద్దం చేసింది. కేంద్రం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే రూ. 100 కోట్ల నిధులు కేటాయించింది. తాజాగా రైల్వే శాఖ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వే స్టేషన్ కు రూ 271.43 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రధాన ప్రాంతాల నుంచి రాజమండ్రికి ప్రత్యేకరైళ్లు నడుపుతామని, ముందస్తుగానే వాటి వివరాలు వెల్లడిస్తామంటున్న అధికార యంత్రాంగం తెలిపింది. అఖండ గోదావరి పుష్కరాలు2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమైంది .ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు >>2




## హెచ్‌ఆర్‌సి లీజు రెండేళ్లు పొడిగింపు

**విజయవాడ,జనవరి24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయ లీజును మరో రెండేళ్లు పొడిగించారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా దగ్గర్లోని డిమార్టు పక్కన ఉన్న కమిషన్ కార్యాలయాన్ని అదే భవనంలో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసుకునే వరకూ అద్దెను కొనసాగించాలని, కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్నభవనం 19,291 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. దీనికి అడుగుకు రూ.29.50పైసలు >>2

# 'ఆయుష్'లో అవకతవకలెన్నో!
### మందులు కొనుగోలు, నిధుల వినియోగం, బదలీలపై పలు ఆరోపణలు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆయుష్‌శాఖలో అవకతవకలు ఎక్కువయ్యాయనే అభియోగాలు ఎక్కువ అవుతున్నాయి.గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలు ఆసరాగా కొందరు అధికారులు అడ్డగోలు బదిలీలు చేస్తున్నారనే అభియోగాలు వెల్లువెతున్నాయి.మందులు కొనుగోళ్ళు.ఉద్యోగ నియమకాల్లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆయుష్ శాఖలో ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, అనుకూలమైన ప్రదేశాలకు బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం 16మార్చి2024 న తీసుకువచ్చిన జి.ఓ 53 పూర్తిగా ఆయుష్ ఇబ్బందికరంగానే మారిందనే విమర్శలు తలెత్తాయి.ఈ జి.ఓ కారణంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీలకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆ కేటగిరి ఉద్యోగులు ఆరోపణలు చేసారు. ఆయుష్ శాఖలోని ఎస్సీ,ఎస్టీలకు చెందాల్సిన ఉన్నత పోస్టులను ఇతర పోస్టులకు మారుస్తూ గత ఆయుష్ కమిషనర్ 2024 ఏడాది ఫిబ్రవరిలో ఓ ప్రతిపాదన చేయగా ప్రభుత్వం కనీసం పరిశీలించలేదని వారు అభియోగించారు.ఇది ఎటువంటి పరిస్థితులకు దారి తీస్తుందనే ఆలోచన చేయకుండా అప్పటి ప్రభుత్వం జి.ఒ.ఎం.ఎస్ నెం.53 ను విడుదల చేశారని ఆయుష్ ఉద్యోగుల ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలోగుట్టుచప్పుడు లేకుండా తీసుకువచ్చిన ఈ జి.ఓ వల్ల అప్పటిదాకా కొనసాగుతున్న విధానానికి భిన్నంగా హేతుబద్దత లేని పరిస్దితులు ఏర్పడ్డాయి,

ఆయుష్‌లో కేడర్ స్ట్రెంత్ విషయానికి వస్తే ఆరు పోస్టుల విభజనలో 4 ప్రాంతీయ ఉపసంచాలకుల పోస్టుల్లో రెండు పోస్టులు ఆయుర్వేదం, ఒక పోస్టు యునాని, మరొకటి హోమియోకు కేటాయించారు. ఉదాహరణకు కర్నూలు జిల్లా బనగానిపల్లె ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి చీఫ్‌మెడికల్ ఆఫీసర్ పోస్టు జిల్లా అదనపు డైరెక్టర్ ( ఆయుర్వేదం)గా అప్‌గ్రేడ్ చేయబడింది. ఇన్‌స్పెక్టర్ పోస్ట్ 2005 మార్చి 14నజారీ చేసిన జి.ఓ 67 ప్రకారం బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌కు చెందినది,1956లో ఆయుష్ శాఖ ఏర్పడిన తరువాత ఇన్‌స్పెక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఒక్క యునానీ మెడికల్ స్టోర్ కూడా లేదు.ఆయుర్వేదం విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఫార్మసీలు, డిస్పెన్సరీలు,ఆసుపత్రులు వుండటంతో ఇన్‌స్పెక్టర్ పోస్టును ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేశారు. రాష్ట్రవిభజన తరువాత జరిగిన ఉద్యోగ విభజనలో >>2

## రాష్ట్రం ఆరోగ్యం విచారకరం..
### నీతి ఆయోగ్ నివేదిక

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిందని, ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని నీతి ఆయోగ్ పేర్కొంది.ఈ మేరకు 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటాను నీతిఆయోగ్ విడుదల చేసింది. 2022-23ఆర్థిక ఏడాదిలో 17వ స్థానంలో నిలిచినట్లు డేటాలో నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉందని, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉండగా, 8వ స్థానంలో తెలంగాణ నిలిచిందని చెప్పింది. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో నీతి ఆయోగ్ పొందుపరి >>2



శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో ఇండోనేసియా ఆరోగ్య మంత్రి బుడిజీ సాధికన్‌తో సీఎం చంద్రబాబు

# పెండింగ్ నిధులివ్వండి..

## కేంద్ర ఆర్థికమంత్రి సీతారామ్‌ను కోరిన సీఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం భేటి అయ్యారు. ఫిబ్రవరి 1న పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రితో భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్థిక అంశాలపై కేంద్ర ఆర్థికమంత్రితో చంద్రబాబు చర్చించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి రూ. 11,500 కోట్ల ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో దానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ సహకరించడంపై ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి గతంలో సవరించిన అంచనాలకు సంబంధించి ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని అంచనాలను అయితే కేంద్రం ఆమో దించిందని వివరించారు. కేంద్ర జలశక్తి ఆమోదించిన తర్వాత కేంద్రం ఆమోదించాల్సి ఉందని తెలిపారు.సుమారు రూ. 45 వేల కోట్ల వరకు సవరించిన అంచనాలను కేంద్రం అంగీకరించాల్సి ఉందని ఈ విషయంలో సహకరించాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. విడతల వారీగా కొన్ని నిధులను కేంద్రం విడుదల చేసిందని వివరించారు. డయాఫ్రంవాల్, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి నిధులు విడుదల చేసింది.ఇప్పుడే పూర్తి స్థాయిలో పోలవరం నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో ఎక్కడెక్కడ నిధులు పెండింగ్‌లో ఉన్నది వాటికి సంబంధించిన అంశాలను చంద్రబాబు కేంద్రమంత్రితో ప్రస్తావించారు. ఏపీ రాజధాని అమరావతికి సంబంధించి గత బడ్జెజ్‌లో రూ. 15 వేల కోట్లు కేంద్రం కేటాయించింది. ఆ నిధులు ఇంకా విడుదల కావాల్సి ఉంది. దానికి సంబంధించి కొంత ప్రక్రియ జరిగింది. ఈ దిశలో రాష్ట్రానికి ఆర్థిక సహకారం అందించాలని నిర్మలా సీతారామన్‌ను చంద్ర బాబు కోరినట్లు సమాచారం. స్టీల్‌ప్లాంట్‌కి ఆర్థిక ప్యాకేజీ ప్రకటిం చినందుకు నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్ర బాబు ధన్యవాదాలు తెలిపారు. 2025-26 సాధా రణ బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించినట్లు తెలుస్తోంది. నిర్మలాసీతారామన్‌తో భేటీ అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

అంతకుముందు ఢిల్లీ విమా నాశ్రయంలో ఇండోనేషియా వైద్య శాఖ మంత్రి బుడి సాదికిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిశారు. దావోస్ పర్యటన ముగించుకుని అర్ధ రాత్రి దాటాక సీఎం ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో బుడిజీ సాదికిన్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఇరువురు నడమ పలు అంశాలపై చర్చలు జరిగాయి.

# రిపబ్లిక్‌డే కు భారీ ఏర్పాట్లు

>> విజయానంద్ ఉ. 8.56 నిమిషాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన నాయముర్తి గౌరవ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, ఉ.8.57 నిమిషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్ర బాబు నాయుడు, ఉ. 8.58 నిమిషాలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఉదయం 9 గంటలకు గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరింస్తారని తెలిపారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి తిరిగి వేదిక చేరుకుని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారన్నారు. గణతంత్ర వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై రూపొందించిన అలంకృత శకటాలను పరిశీలించి ఉత్తమంగా ఎన్నికైన శకటాలకు, మార్చ్ పాస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన కవాతు బృందాలకు జ్ఞాపికలను అందజేయనున్నారని తెలిపారు. వేడుకలలో ఇండి యన్ ఆర్మీ కంటింజెంటు, కాకినాడ ఏపిఎస్‌పి 3వ బెటాలియన్, సెంట్రల్ రిజర్వు పోలీస్, తమిళ నాడు రాష్ట్ర పోలీస్ దళం, విశాఖపట్నం ఏపి ఎస్‌పి 16వ బెటాలియన్, ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలురు బాలికలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలురు బాలికలు, యూత్ రెడ్‌క్రాస్ బాలికలు బాలుర బృందాలు కవాతులో పాల్గొని కనువిందు చేయనున్నారన్నారు. పోలీస్‌లు బ్రాస్‌బ్యాండ్, పైపు బ్యాండ్ ప్రదర్శనలో పాల్గొంటారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, స్వాతంత్ర సమర యోధులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు.

# తప్పుకొంటున్నా..

>> ఎలాంటి ఒత్తిళ్లు లేవని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా తనను నమ్మి ఆదరించిన వైయస్ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతమ్మకి సదా కృతజ్ఞుడినని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్రప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానని చెప్పారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.టిడిపితో రాజకీయంగా విభేదించినప్పటికీ చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉంది అని ఆయన చెప్పారు.

# అలకనంద ఆస్పత్రి సీజ్ ,యజమాని అరెస్టు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటు వంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరిం చారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉన్నట్టు అధికారుల విచారణలో వెల్లడయింది. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారన్నారు.

# 8 పారిశ్రామిక నగరాలు

>> గుతుందని అధికారులు చెబుతున్నారు. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులను విస్తరించేందుకు వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. చివరికి మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా క్లస్టర్లను నివాస ప్రాంతాలు, గోదాములు, ఆఫీస్ స్పేస్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా జోన్లుగా విభజించనున్నారు. వాటిని పీ4 (పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ తయారు చేయించాలని ఏపీ మారిటైం బోర్డు నిర్ణయించడం జరిగిందన్నారు. మొత్తం ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు కన్సల్టెన్సీల ఎంపిక కోసం టెండర్లు పిలవనుంది. పారిశ్రామిక నగరాల్లో గోదాములు, లాజిస్టిక్ సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబ డులను ఆకర్షించే అవకాశం ఉందని చెబుతున్నారు.

# గోదావరి పుష్కరాలు

>> 75,11,616మంది వస్తారని అంచనా వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్, టూరిజం, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పుష్కర ఏర్పాట్ల పైన సమీక్ష చేసారు. యాత్రికుల బస ఏర్పాట్లతోపాటు మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని భావిస్తున్నారు. రాజమండ్రి పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ. 456.5 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా పుష్కర ఘాట్ల కోసం కావాల్సిన నిధుల పైన అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారు. నిధుల సమీకరణతో పాటుగా గోదావరి తీరప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గోదావరి పుష్కరాల పైన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కార్యాచరణ ఖరారు చేయనున్నారు.

# దావోస్ పర్యటన సక్సెస్

>> అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఇన్నోవేషన్ హబ్‌లు ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు స్విస్‌మెన్‌ కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని ఓర్లికాన్ అనే సంస్థకు తెలిపారు. జ్యూరిచ్ లోనే తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతోనూ ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఏపీ తెలంగాణా ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా కలుసుకుని రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై చర్చించుకున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టండి గ్లోబల్ కార్పొరేట్ కంపెనీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

ఇక దావోస్ లో రెండోరోజు భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇటీవలే 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధాని విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ.65,000ల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతున్నట్లు తెలిపారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ ను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై సీఎం వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. డెన్మార్క్ కు చెందిన మార్స్క్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపర్చింది. ఏపీలో విస్తారంగా ఉన్న పోర్టులను వినియోగించుకోవచ్చుని సీఎం ఆ సంస్థ సీఈఓ విన్సెంట్ క్లర్క్ కు వివరించారు. అటు సిస్కోని కూడా డేటా సెంటర్లు, నెట్వర్క్ విడి భాగాల తయారీకి ముఖ్యమంత్రి ఆహ్వానించారు. దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ ఎల్జీ కెమ్‌తోనూ సీఎం చర్చలుజరిపారు. అనుబంధ సంస్థ ఎల్జీ కెమ్ ఎనర్జీ ఏపీలో నెలకొల్పాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ హైడ్రోజన్ తోపాటు హరిత ఇంధన రంగంలో ఆంధప్రదేశ్‌ను అగ్రగామిగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని వెల్లడించారు.

# రహదార్లపై మంచు తెరలు

>> పోర్టుకు వచ్చాయి. విజయవాడ నుండి మూడు గంటలు,చెన్నై ఉండి గంటన్నర ఆలస్యంగా విమానాలు చేరుకున్నట్లు విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఆయా విమానాలు తొమ్మిదిన్నర తర్వాత విమానాశ్రయం చేరుకొని తిరిగి గమ్యస్థానాలకు బయల్దేరినట్లు చెప్పారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి తదితర ప్రాంతాల్లో దట్టంగా మంచు కురుస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్‌తో పాటు నగర శివారులోని పెద్ద అంబర్‌పేట్,అబ్దుల్లాపూర్‌మెట్ పరిసరాల్లోపొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంది. అతి సమీపంలోని వాహనాలు కూడ కనిపించని స్థితి నెలకొని ఉంది. విజయవాడ -హైదరాబాద్ హైవేపై హెడ్‌లైట్‌ల వెలుగులో వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. కూడళ్ళలో జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు పోలీసులు సూచిస్తున్నారు.



శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

# గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘనస్వాగతం

**గన్నవరం, జనవరి 24, ప్రభాతవార్త :** దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. నాలుగురోజులపాటు దావోస్‌లో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న చంద్రబాబు పలు బహుళజాతి సంస్థల ప్రతినిధులతో భేటి అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూల వాతావరణాన్ని వారికి వివరించి రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వచ్చేలా ఒప్పందాలు చేసుకుని శుక్రవారం ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న చంద్రబాబుకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలి కారు. అనంతరం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉండవల్లి నివాసానికి తరలి వెళ్ళారు.

గన్నవరం నుండి చాపర్ లో ఉండవల్లి నివాసానికి చేరు కున్న చంద్ర బాబుకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మె ల్యేలు శ్రీరాం తాతయ్య, నక్కా ఆనందబాబు, గద్దె రామ్మోహన్, ఎంపి కేశినేని చిన్ని తదితరులు సిఎం కు స్వాగతం పలికారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

# పోలీసు కస్టడీకి తులసిబాబు

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రఘురామకృష్ణ రాజును సీఐడీ కస్టడీలో వేధించిన కేసులో ఆరో నిందితుడిగా ఉన్న తులసిబాబుకు కోర్టు 3 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ నెల 27 నుంచి 29 వరకు తులసిబాబుకు కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అతను గుంటూరుజిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

## వారం - వర్జ్యం

తేది : 25-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా. 8.33
అనూరాధ ఉ.7.07
వర్జ్యం : మ.1.01-2.42
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.8.15-9.00
మ.3.30-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

# పదవీ స్వీకారం

>> ద్రౌపదీముర్ము ఈ నెల 22 వ తేదీ బుధవారం ఆమోద ముద్రవేయడం జరిగింది. హైకోర్టు మొదటి కోర్టుహాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనారాయణ, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఎఫ్ఎసి) శ్రీనివాస శివరాం, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** శుభకార్యాలలో పాల్గొంటారు. తక్కువ పెట్టుబడితో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** మీకు అండగా నిలబడతారు అని ఆశించిన ఓ వర్గంవారు సకాలంలో అందుబాటులో వుండరు.

**మిథునం:** మీలో మొండితనం, పట్టుదల అధికమవుతున్నట్లుగా భావిస్తారు. సోదరులనుండి శుభవార్తలు.

**కర్కాటకం:** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. కోర్టు కేసులలో అనుకూలమైన తీర్పు

**సింహం:** నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. ఓర్పు, సహనాల విలువ తెలిసి వస్తుంది.

**కన్య :** గృహ నిర్మాణము, భూమి, కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి.

**తుల :** విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు.

**ధనుస్సు:** సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడుతారు. ఉద్యోగాలలో బదిలీ.

**మకరం:** గృహ సంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**కుంభం:** ఇరుగు పొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగినవి కాకపోయినా కొంత అసౌకర్యాన్ని కలుగ జేస్తాయి.

**మీనం :** సాంకేతిక వైద్య రంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రం ఆరోగ్యం విచారకరం..

>> చింది.నాణ్యతతో కూడిన ఖర్చులు, రెవెన్యూ సమీకరణ, ఆర్థిక హేతుబద్ధత, అప్పుల జాబి తా, అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యంవంటి అంశాలపై నీతి ఆయోగ్ కమిటీ అధ్యయనం చేసింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియా విడుదల చేశారు.

# భారీ పేలుడు

>> ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. భండారా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం జరిగిందని ఎనిమిది మంది చనిపోగా ఏడుగురికి గాయాలని ఇది ప్రాథమిక సమాచారం మాత్రమే అని మంత్రి ట్వీట్‌చేసారు. మృతులకు సంతాపసూచకంగా ఒక నిమిషం మౌనం పాటించాలని గడ్కరీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీలోని ఎల్టీపీ సెక్షన్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే అన్నారు. అగ్నిమాపక సిబ్బంది, వైద్యసిబ్బంది ప్రమాదస్థలిలో ఉన్నారని మంటలు అదుపుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈపేలుడుతో పైకప్పు కూలిపోయి డజనుకుపైగా కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరిలో ముగ్గురిని వెలికి తీసారు. ఒకరు చనిపోయారు. ఇందుకోసం ఇక ఎక్స్‌కవేటర్‌ను వినియోగించి శిథిలాలను తొలగిస్తున్నారని సీనియర్ అధికారులు తెలిపారు. భారీ శబ్దంతో ఈ విస్ఫోటనం జరిగిందని,పేలుడుధ్వని ఐదు కిలోమీటర్లదూరం వరకూ వినిపించడంతోపాటు దట్టమైన పొగ ఆ ప్రాంతం మొత్తం కమ్మేసిందని అధికారులు చెపుతున్నారు.

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ ఉన్న తాధికారులు ఇప్పటికే పేలుడు స్థలం వద్ద ఉన్నారని, నాగ్‌పూర్‌నుంచి సహాయక బృందాలు ఆప్రాంతానికి చేరుకున్నాయన్నారు. వైద్యబృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు సిఎం వెల్లడించారు.

# 'ఆయుష్'లో అవకతవకలెన్నో!

>> ఇన్‌స్పెక్టర్‌బోర్డ్ ఆఫ్‌ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్య విధానం కోసం రాష్ట్రానికి కేటా యించారు. ఇన్‌స్పెక్టర్ బోర్డ్‌ఆఫ్ ఇం డియన్ మెడిసిన్ తోపాటు తత్సమానమైనసూపరింటెండెంట్ /సి.ఎం.ఓ/ ఆర్.ఎం.ఓ పోస్టులు కేంద్రంసూచించిన మార్గనిర్దేశనంలో పేర్కొన బడ్డాయి.ఈ కేడర్ స్ట్రెంత్ 4గా మారుతుంది. ఇదిలా వుండగా రీజన్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు నాలుగు ఆంధ్రప్రదేశ్‌కు 2 పోస్టులు తెలంగాణకు కేటాయించారు.ఆ నాలుగు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులను ఆయుర్వేదం,యునానీ,హోమియో విభా గాలకు 2:1:1 నిష్పత్తిగా పంపిణీ చేశారు.దీంతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించేది. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 53 జి.ఓ ప్రకారం పరిపాలనా విభాగం పూర్తిగా గందరగోళంగా మారింది. యునానిలో ఆసు పత్రీలేదు, ఫార్మసీలేదు అయినా 2023లో జరిగిన సాధారణ బదిలీలలో ఇన్‌స్పెక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టు యునాని విభాగంతో భర్తీ చేశారు. దీంతో కేడర్ స్ట్రెంత్ నాలుగుకు పడిపోయింది, కేడర్‌స్రెంత్ 6 కంటే తక్కువ వుంటే పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించదు,దీని పర్యవసానంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ,ఎస్టీల కేడర్ తగ్గి వారు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు దూరం అయ్యారు. ఇది ఒక రకంగా రాజ్యాంగం ఎస్సీ.ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రక్రియకు విఘాతం కలి గించడమే అవుతుంది.ఇన్ని సున్నితమైన అంశాలను పక్కనబెట్టి మొండిగా ఈ జి.ఓను అప్పటి ప్రభుత్వంలో అమలుచేసిన కీలక అధికారులే ఇప్పటికీ వైద్య ఆరోగ్య శాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.జి.ఓ నెం53 మీద అనేక మంది అనేక రకాలుగా తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా అవి ప్రభుత్వ పెద్దలదాకా వెళ్ళ కుండా చేయడంలోనూ ఆ కీలక అధికారులు తమ చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. కేవలం కొందరు వ్యక్తుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే ఈ జి.ఓ తీసుకువచ్చి కొన్ని పోస్టులను తొలగించారు. ఈ జి.ఓను కూడా ఎన్నికల నియమావళి అమలులో వున్నపుడు నోట్‌ఫైల్ ద్వారా కేబినెట్ ఆమోదం తీసుకుని అమలుచేయడం వెనుక ఎందరు పెద్దల హస్తం వుందోనని అనుమానాలు ఆయుష్ ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. జి,ఓ వెనుక ఎ.పి సెక్రటేరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షుడుగా అప్పట్లో పనిచేసిన వెంకటరామిరెడ్డి కీలక పాత్ర పోషించారని కొందరు ఆయుష్ ఉద్యోగులు అభియోగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నియమిత్కులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికీ ఆ శాఖ మీద పూర్తి పట్టు సాధించలేదు.ఆయన మాట కీలక అధికారులు పెద్దగా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు.శాఖలో పెత్తనం అప్పుడూ ఇప్పుడూ ఒకరిద్దరు కీలక అధికారులదే. వీరు తమ శాఖలో ఎన్ని లొసుగులు వున్నా వాటిని తమ పలుకుబడితో కప్పేస్తుంటారని ఆ శాఖలో ఎవరిని అడిగినా చెబుతారు.సాక్షాత్తూ ముఖ్యమంత్రిని కూడా తప్పుదోవ పట్టించే శక్తి సామర్థ్యాలున్న కీలక అధికారుల విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవకపోతే ఉద్యోగుల్లో తీవ్ర నిరసనలు ఎదురవ్వక తప్పదు.

**మందుల కొనుగోలులో దారుణాలు**

ఇక గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో మందుల కొనుగోలు అంశలో కూడా అనేక అక్రమాలు జరిగాయి. ఆయుష్ మందుల కొనుగోలు కోసం జగన్ ప్రభుత్వం గోవాకు చెందిన ఓ కంపెనీ నుంచి 20 కోట్లతో కొనుగోలు చేశారు.ఈ కంపెనీకి మన ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చే నాటికే పలు రాష్ట్రాలు ఆ కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టాయి.ఇక్కడ ఇంకో ముఖ్య మైన అంశం పరిశీలిస్తే ఆ కంపెనీ మందులు సరఫరా చేయక మునుపే మొత్తం నగదును చెల్లించేశారు.దీని వెనుక అప్పటి సి.ఎం.ఓలో ఓ కీలక అధికారితో పాటు,వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్ విభాగంలోని కీలక అధికారుల పాత్ర వుందని తెలసింది.గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో కీలక అధికారిగా వున్న ఓ అధికారి కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా మూడునెలల పాటు కొనసాగారు.మందుల కొనుగోలు విషయంలో వచ్చిన ఆరోపణలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశింగా 14 డిస్పెన్సరీలలో తనిఖీలు చేయగా అసలు చాలా చోట్ల మందులే కని పించలేదు. విశాఖ పట్టణం,ఏలూరు,ఒంగోలు,కడప ప్రాంతీయ విభాగాల పరిధిలో విచారణ మొదలు కాగానే కొందరు ఉన్నతాధికారుల ఒత్తిడితో ఆ విచారణ అర్థంతరంగా ముగిసింది. అప్పటికే విచారణ బృందం శాంపుల్‌గా చేసిన తనిఖీలలో దాదాపు 2 కోట్ల రూపాయల విలువచేసేమందులు కనిపించలేదు. ఇక పూర్తి స్థాయిలో విచారణచేసి వుంటే మరింత అవినీతి బయటపడేది.

ఇక మరో అంశం విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదం,యునాని వైద్యవిధానాలను గ్రామీణుల చెంతకు ఆశా వర్కర్ల ద్వారా తీసుకువచ్చేందుకు దాదాపు రూ.5 కోట్ల కేంద్రం నిధులు మంజూరు చేసింది.ఈ నిధులు వినియోగంపైన అభియోగాలున్నాయి.ఆయుష్ శాఖ ప్రక్షాళన చేయాలని ఆ శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.

# రెండేళ్లు పొడిగింపు

>>చెల్లిస్తున్నారు. అంటే నెలకు రూ.5,69,084 అద్దె కట్టాల్సి వస్తుంది. రెండేళ్లపాటు ఇదే పద్ధతి అమల్లో ఉంటుందని, పెంపుదల ఉండదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## యువతి దారుణ హత్య: పెట్రోలు పోసి తగుల బెట్టిన దుండగులు

**మేడ్చల్, జనవరి 24. ప్రభాతవార్త :** ఓ యువతి దారుణ హత్యకు గురైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామ శివారులోని ఔటర్ రింగు రోడ్డు బ్రిడ్జి కింద ఓ యువతి (26)ని దుండగులు బండరాళ్లతో దారుణంగా కొట్టి చంపి ఆమె ఆనవాలు తెలియకుండా చేయాలని మృతదేహన్ని పెట్రోల్ పోసి కాల్చివేశారు.

# మౌని అమావ్యాసరోజు నో విఐపి జోన్!

## మహాకుంభ్‌లో అధికారుల ఆంక్షలు

**మహాకుంభ్‌నగర్(యుపి), జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభ్‌మేళాలో భక్తులు రోజురోజుకూ పెరుగుతున్నారు. దేశవిదేశాలనుంచి భక్తులు వెల్లువలా తరలివస్తున్నారు. గంగా, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పెద్ద ఎత్తున పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కాగా ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లుచేస్తున్నారు. ఇందులోభాగంగామౌని అమావాస్య రోజున ఆ ప్రదేశంలో విఐపి జోన్ ఉండదని ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని ప్రభుత్వం వెల్లడించింది. ప్రయాగరాజ్‌లోకి వాహనాలను అనుమతించేదిలేదని స్పష్టంచేసింది. ప్రజలభద్రత దృష్ట్యా ఈచర్యలు అనివార్యంగా తీసుకోవాల్సి వస్తుందని తెలిపింది. ఆ ఒక్కరోజే సుమారు 8నుంచి పదికోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉంది. 12 కిలోమీటర్ల పొడవైన ఘాట్‌ను ఏర్పాటుచేసామని అధికారులు తెలిపారు. ట్రాఫిక్, జనం రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక సిబ్బందిని మొహరించామన్నారు. 144 ఏళ్ల తర్వాత గ్రహాల అరుదైన కలయిక ఏర్పడనున్న సందర్భానికి ప్రత్యేకత ఉండటంతో భారీ రద్దీ నెలకొనబోతోందని అధికారులు పేర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అఖిలభారతీయ అఖాడాపరిషద్, అఖాడాలకు ప్రత్యేక సూచనచేసింది. ఆరోజు అమృత్‌స్నాన్‌కు తరలిరానున్న 13 లక్షల అఖాడాలు తమకు కేటాయించిన సమయంలోనే త్రివేణి సంగమంలో స్నానమాచరించేప్రక్రియను ముగించాలని కోరింది. దీనివల్ల ఇతర భక్తులకు అసౌకర్యం ఉండదని వివరించింది. జనవరి 29 మౌని అమావాస్య, ఫిబ్రవరి 3 వసంతపంచమి, ఫిబ్రవరి 12 మాఘపూర్ణిమ, ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

25-01Pg3exHMNWJQEKTRL.qxd:25-01Pg3exHMNWJQEKTRL.qxd 01/01/01 10:27 AM Page 1



# మినీబ్రహ్మోత్సవానికి భారీ ఏర్పాట్లు



## భక్తులకు స్నేహపూర్వక సేవలు - ఒకేరోజు ఏడువాహనాలు ఊరేగింపు మూడంచెల భద్రత - అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

**తిరుమల.జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** మరో పదిరోజుల్లో కలియుగ వైకుంఠం తిరుమల కొండపై ప్రారంభం కానున్న మినీబ్రహ్మోత్సవమ్(సూర్య జయంతి - రథసప్తమి) వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఒకరోజు బ్రహ్మోత్సవమ్‌లో ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు లక్షలాదిమంది తరలివచ్చే భక్తులకు అన్ని విభాగాలు, శాఖలు సమన్వయంతో స్నేహపూర్వక సేవలందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం తిరుమలలో రథసప్తమివేడుకల ఏర్పాట్లు, మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు అంశాలపై శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రతో కలసి తనిఖీలు చేశారు. పరిశీలించిన విషయాలపై అన్నమయ్యభవనంలో సమీక్షించారు. గత పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల ఉచిట టోకెన్ల జారీ నేపథ్యంలో తిరుపతిలో చోటు చేసుకున్న అపశ్రుతులు, విషాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతో బాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవంగా ఏడుకొండల స్వామి ఏడువాహనాలపై మాఢవీధుల్లో ఊరేగనున్న నేపథ్యంలో, దేవుని చెంత విధులు నిర్వహించే భాగ్యం కలగడం అదృష్టం, అవకాశమని, ఆ సేవలను భగవంతుని సేవతో సమానంగా భక్తులకు అవసరమైన సేవలు మర్యాదపూర్వకంగా ,మంచిమాటతో అందించేలా అధికారులకు నిర్ధేశం చేశారు. మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు రద్దుచేశామన్నారు. భక్తులకు గ్యాలరీల్లోకి చేరుకునేలా, నిష్క్రమణ, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,కాఫీ పంపిణీ, మరుగుదోడ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్యాలరీలను మరింత విశాలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మాఘమాసం సప్తమితిథి ఘడియ ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఒకేరోజు శ్రీవేంకటేశ్వరస్వామి ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో రంగవల్లులు,గ్యాలరీలు ఏర్పాట్లు వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. సూర్యజయంతి (రథసప్తమిన)రోజున తిరుమలలో ఏడువాహనసేవలు గంటల సమయం వ్యవధిలో జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ నిర్వహిస్తారు.

# కడప రవాణా శాఖలో కీచక అధికారిపై మంత్రి వేటు!

**కడప జనవరి 24 ప్రభాతవార్త :** రవాణా శాఖలో మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉన్నతాధికారి తీరుపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. సదరు అధికారి దుష్ప్రవర్తనపై మీడియాలో వార్తలు రావడం దురదృష్టకరమని తెలుపుతూ ఈ సంఘటనను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామన్నారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా ఎదురైతే వెంటనే నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు. లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబ సభ్యలతో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మికకేంద్రంలో సేవాభావంతో విధులు

- మాటల్లోకాదు.. చేతల్లో పనితీరు చూపిస్తాం
- తిరుపతి జిల్లా నూతన ఎస్పీ హార్షవర్ధనరాజు

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికకేంద్రంలో సేవాభావంతో పోలీసులు విధులునిర్వహించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా అధికారులు, సిబ్బంది కూడా పనిచేయాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ వి.హర్షవర్ధనరాజు సూచించారు. తిరుపతి,తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల భద్రత, వారికి అవసరమైన సేవలందించేందుకు పోలీసుశాఖాపరంగా ఎప్పుడూ సిద్ధంగాఉంటామన్నారు. పోలీసులు భక్తిభావంతో భగవంతునికి సేవచేసినట్లు యాత్రికులకు సమాచారం అందించడం, అవసరమైన సహాయం చేయాలన్నారు. అప్పుడే తిరుపతి జిల్లాలో పోలీసుశాఖకు మంచి పేరుతీసుకురాగలమన్నారు. తిరుపతి జిల్లాలో మళ్ళీ పనిచేసే అవకాశం కలగడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించి, శక్తివంచనలేకుండా నా ప్రయత్నం నేను నెరవేరుస్తానన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా నియమితులైన వి.హర్షవర్ధన్‌రాజు శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలను గౌరవిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి తొలుత ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్ స్వాగతం పలికారు. ఆలయంలోపల ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన సాయంత్రం తిరుపతికి చేరుకుని నూతన ఎస్పీగా జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.



## శ్రీవారి సేవలో జస్టిస్ శ్రీరామ్


**తిరుమల,జనవరి 24ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషంగా ఉంటుందని, ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని వేడున్నట్లు చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెఆర్ శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ధర్మక్షేత్రంలో విశ్రాంతిగృహాలకు ఆధ్యాత్మిక పేర్లు

### - పాతపేర్లను తొలగించిన టిటిడి

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆధ్యాత్మికభావం ఉట్టిపడాలని, గోవింద నామం తప్ప మరెలాంటి నామం వినిపించకూడదని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. తిరుమలలో ఏదేని భగవంతుని నామంతోనే గదులు, ఉద్యానవనాలు, విశ్రాంతి,అతిధిగృహాలు కూడా ఉండాలని ఇటీవల టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయంతో టిటిడి ఇఒ శ్యామలరావు,,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,వసతి కల్పన డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్‌లు అతిధిగృహాల పేర్లను మార్పుచేస్తున్నారు. వసతిగృహాల విషయంలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని దాదాపు సగానికి పైగా దాతలు నిర్మించిన, దాతల సహకారంతో ఇటీవల ఆధునీకరించిన కాటేజీలు, అతిధిగృహాలు, విశ్రాంతి గృహాలకు పెట్టిన వ్యక్తుల,సంస్థల పేర్లను తొలగించి దేవుని నామంతో వచ్చే ఆధ్యాత్మిక,ధార్మికుల పేర్లను రాయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు 45వరకు అతిధిగృహాలు, విశ్రాంతిగృహాల పేర్లు పూర్తిగా మారి పోనున్నాయి. తిరుమలలో 7వేలవరకు గదులు ఉన్నా అతిధిగృహాలు, విశ్రాంతిగృహాలు దాతలు నిర్మించినవే ఉండటంతో వాటిపేర్లను మార్పుచేస్తుండటం విశేషం.




# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం

## - మంత్రి పి.నారాయణ



**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** జనవరి నెలాఖరులోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి రాజధాని నిర్మాణాన్ని ఫిబ్రవరి రెండోవారంలో పనులు ప్రారంభిస్తామని ఏపీ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు. ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు , ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందేమొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గతప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది.

# విజయవాడ ఎంపి కేశినేనికి మామిడి రైతుల కృతజ్ఞతలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** మామిడి రైతులకు అండగా నిలిచిన విజయవాడ యంపి కేశినేని శివనాథ్‌కు మామిడిరైతులు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం రెడ్డిగుంట గ్రామానికి చెందిన మామిడిరైతులకు 50శాతం రాయితీపై మామిడికాయలకు మచ్చలు, పురుగులు రాకుండా కట్టె ఫ్రూట్ కవర్స్ అందించేందుకు కృషిచేసిన చిన్నికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఉదయం విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎన్‌టిఆర్ భవన్‌కు వచ్చిన రెడ్డిగూడెం రైతు ఉత్పత్తి దారుల సంఘం డైరెక్టర్‌లు చే బ్రోలు శ్రీనివాసరావు, చేబ్రోలు రాజు ఆధ్వర్యంలో మామిడి రైతులు తాము పండించిన మామిడికాయలను యంపికి చూపించి ధన్యవాదాలు తెలిపారు. యం.ఐ.డి.హెచ్ పథకం ద్వారా 800 హెక్టార్‌లకు ఒక్కో హెక్టార్‌కు పదివేల కవర్‌ల చొప్పున 50శాతం రాయితీపై కవర్లు అందించారు. కవర్లు కట్టిన కాయలకు మార్కెట్‌ల మంచి ధర లభిస్తుందని ఈసందర్భంగా రైతులు తెలిపారు. మంగళగిరిలోని ఎయిమ్స్ పాలకమండలి సభ్యుడైన విజయావాడ యంపి కేశినేని చిన్నిని ఎయిమ్స్ డైరెక్టర్ మధుబానందకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. గురునానక్ కాలనీలోని యంపి కార్యాలయంలో యంపిని కలిసి ఎయిమ్స్‌లో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను వివరించారు. ఎయిమ్స్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించారు. ఈకార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటి డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా తదితరులు పాల్గొన్నారు.



కేశినేని చిన్నితో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాధబానందకం


# వైఎస్సార్సీ నేత గౌతంరెడ్డికి సుప్రీంలో ఊరట

## హత్యాయత్నం కేసులో ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత గౌతంరెడ్డికు సుప్రీంలో ఊరట లభించింది. అతనిపై నమోదైన హత్యాయత్నం కేసులో గౌతంరెడ్డికి సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆయనకు పలు షరతులను కూడా విధించిన సుప్రీంకోర్టు. దర్యాప్తుకు పూర్తి స్థాయిలో సహకరించాలని, దర్యాప్తు అధికారి ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు కావాలని న్యాయస్థానం షరతు విధించింది. ఆధారాలను ధ్వంసం చేయడం, సాక్ష్యులను బెదిరించడం చేయకూడదని స్పష్టం చేసింది. ఇతర షరతులు అన్ని దర్యాప్తు అధికారి నిర్ణయిస్తారని సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొంది. జస్టిస్ పార్దివాలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఫోర్జరీ పత్రాలతో తన భూమిని ఆక్రమించడమే కాకుండా, తనను చంపేందుకు ప్రయత్నించారంటూ గౌతంరెడ్డిపై విజయవాడకు చెందిన గండూరి ఉమా మహేశ్వరశాస్త్రి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైసీపీ నేత కిరాయి హత్యకు ప్రణాళిక వేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. దీంతో గౌతం రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా.. సత్యనారాయణపురం శివాలయం వీధికి చెందిన గండూరి ఉమామహేశ్వరశాస్త్రి తల్లి పేరిట లక్ష్మీనగర్‌లో 325 చదరపు అడుగుల స్థలం కొని, 2014లో రిజిస్టర్ చేశారు. తమ స్థలాన్ని గౌతమ్‌రెడ్డి ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేశారని ఉమామహేశ్వరశాస్త్రి ఆరోపించారు. ఈ స్థలంపై వీరిద్దరి మధ్య ఏడేళ్లుగా వివాదం నడుస్తోంది. గౌతమ్‌రెడ్డి విజయవాడ కార్పొరేషన్ అనుమతి తెచ్చి ఈ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్, రెండు అంతస్తులు నిర్మించారు. 2017లో శాస్త్రి ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం ఠాణాలో గౌతమ్‌రెడ్డిపై కేసు పెట్టారు. గౌతమ్‌రెడ్డి వ్యవహారంపై శాస్త్రి యూట్యూబ్‌లో వీడియోలతో తన ఆవేదన పోస్టు చేశారు.

# శ్రీహరికోట నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

## స్వదేశీ నావిక్ ఉపగ్రహం ప్రయోగం



**శ్రీహరికోట, జనవరి 24:** భారత అంతరిక్ష కార్యక్రమంలో మరో కీలక ఘట్టంగా, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైంది. జనవరి 29న ఉదయం 6.23 గంటలకు గుండ్రంగా నిర్ణయించిన జీఎస్ఎల్వీనీ15 మిషన్ ద్వారా ఎన్‌విఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఇది భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ నావిక్ అభివృద్ధికి దోహదపడుతుంది. జీఎస్ఎల్వీనీ15 మిషన్ జీఎస్ఎల్వీ యొక్క 17వ ప్రయాణం, స్వదేశీ క్రయోజెనిక్ దశను కలిగిన 11వ ప్రయోగం. ముఖ్యంగా, ఇది పూర్తి స్వదేశీ క్రయోజెనిక్ దశతో జరిగిన ఎనిమిదవ ఆపరేషనల్ ప్రయోగం, ఇది ఇస్రో సాంకేతిక నైపుణ్యాన్ని చాటిచెబుతోంది. శ్రీహరికోటలోని రెండో ప్రయోగ వేదిక నుంచి 3.4 మీటర్ల వెడల్పు కలిగిన లోహ ఫెయిరింగ్‌తో ఈ ప్రయోగం జరుగుతుంది. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం ఎన్‌విఎస్02 ఉపగ్రహాన్ని భూమి సమకాలిన బదిలీ కక్ష్యలో ప్రవేశపెట్టడం. స్వదేశీ నావిగేషన్ నావిక్ నావిక్ భారతదేశ స్వదేశీ ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. ఇది ఖచ్చితమైన స్థాన, వేగం, సమయం సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది భారతదేశం మరియు దాని పరిసర 1,500 కిలోమీటర్ల పరిధిని కవర్ చేస్తుంది. ఇది రెండు సేవలను అందిస్తుంది: స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ 20 మీటర్లలోపు ఖచ్చితత్వంతో పనిచేస్తుంది. రెస్ట్రిక్టెడ్ సర్వీస ప్రత్యేక నావిగేషన్ సామర్థ్యాలను అందిస్తుంది. ఎన్వీఎస్ 02 నావిక్ రెండో తరం ఉపగ్రహం. ఇది ఐ2కె బస్ ప్లాట్‌ఫారమ్‌ను కలిగి ఉంది. దీని లిఫ్ట్ ఆఫ్ మాసు 2,250 కిలోగ్రాములు, 3 కిలోవాట్ల శక్తి నిర్వహణ సామర్థం, ఎల్1, ఎల్5,ఎస్ బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్లు,సీ బ్యాండ్‌లో రేంజింగ్ పేలోడ్లు ఉన్నాయి. ఇది 111.75 ని స్థానంలో ఐఆర్ఎన్ఎస్ఎస్1ఇని భర్తీ చేస్తుంది. ఎన్వీఎస్ 02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూ.ఆర్. శాటిలైట్ సెంటర్ (యూఆర్ఎస్‌సి)లో రూపొందించి తయారుచేశారు.

దీన్ని అంతరిక్ష పరిస్థితులలో పనితీరును నిర్ధారించడానికి థర్మోవాక్, డైనమిక్ టెస్టింగ్ సహా కఠినమైన పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్వీఎస్ ఉపగ్రహం స్వదేశీ అణు గడియారాలను కలిగి ఉండటం ద్వారా సమయం ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఇది 2023 మే 29న ప్రయోగించిన ఎన్వీఎస్01 ఉపగ్రహం ఆధారంగా మరింత అభివృద్ధి చేయబడింది. ఈ జీఎస్ఎల్వీనీ15 ప్రయోగం ఇస్రో యొక్క 100వ ప్రయోగ విజయాన్ని మాత్రమే కాకుండా, స్వదేశీ అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధి పట్ల భారత కట్టుబాటును కూడా ప్రతిబింబిస్తుంది.

# కర్నాటక భక్తుడు అదృశ్యం

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చి రెండవవైకుంఠం క్యూలైన్‌లో నాలుగురోజుల క్రిందట కర్నాటక భక్తుడు జట్టుసోముగౌడ(60)తప్పిపోయినట్లు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. బంధువులు 8మందితో కలసి ఈనెల 20వతేదీ సోమవారం తిరుమలకు వచ్చారు. అందరూ సర్వదర్శనంలో వైకుంఠమ్ 2క్యూలైన్లోకి వెళ్ళారు. చెకింగ్‌పాయింట్ వద్ద తప్పిపోయాడు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చినా అతని ఆచూకీ లేక పోయింది. బంధు వులు తిరిగి వారి స్వగ్రామాలకు చేరుకుని వెదికినా కనిపించలేదు. దీంతో శుక్రవారం తిరుమలకు చేరుకుని సోముగౌడ తప్పిపోయినట్లు 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ మోహన్ నాయుడు కేసు నమోదు చేశారు.

# రాజమండ్రి రైల్వేస్టేషన్ పునర్నిర్మాణానికి రూ.271.43కోట్లు మంజూరు

**గుంతకల్లు రైల్వే,జనవరి 24,ప్రభాతవార్త** రాష్ట్రంలోని చారిత్రాత్మక పట్టణమైన రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు పునర్నిర్మాణానికి రైల్వే బోర్డు రూ. 271.43కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని ప్రముఖ రైల్వే స్టేషన్ అయిన రాజమండ్రి రైల్వేస్టేషన్‌ను రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి ఒక మైలురాయి నిర్ణయంలో,రాజమండ్రి రైల్వేస్టేషన్ యొక్క సమగ్ర పునరాభివృద్ధికి రైల్వే మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్‌ను అత్యాధునిక సౌకర్యాలుగా మార్చడానికి, ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడానికి,తూర్పు గోదావరి జిల్లాలో భవిష్యత్తు అభివృద్ధికి అనుగుణంగా ఏర్పాటు చేయబడింది. రీ డెవలప్‌మెంట్ ప్రాంతం అంతటా ఉన్న కీలకమైన రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడానికి దక్షిణ మధ్య రైల్వే యొక్క విస్తృత నిబద్ధతలో భాగం,ఆధునిక నిర్మాణ డిజైన్లను ఏకీకృతం చేయడం,ప్రాంతం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడంపై దృష్టి సారించడంతో అప్‌గ్రేడ్ చేయబడిన రాజమండ్రి రైల్వేస్టేషన్ పురోగతి,ప్రాంతీయ అభివృద్ధికి చిహ్నంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడానికి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి నిబద్ధతను చాటి చెబుతుంది.

# మధురపూడి ఎయిర్‌పోర్ట్‌లో కుప్పకూలిన ఐరెన్ షెడ్డు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24( ప్రభాతవార్త):** మధురపూడి ఎయిర్పోర్ట్ లో అదనపు టెర్మినల్ కోసం షెడ్డు నిర్మిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఐరన్ షెడ్డు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాద సమయంలో 25 మంది కార్మికులు సంఘటన స్థలంలో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఎయిర్పోర్టు సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికితరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యుడు తెలిపారని సమాచారం. ప్రమాద సంఘటనను కవరేజ్ కి వెళ్ళిన మీడియాను ఎయిర్పోర్ట్ సిబ్బందిఅడ్డుకున్నారు.

# తిరుపతి ఐఐటిలో తిరుత్సవ 2025

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో తిరుత్సవ-2025ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటరాక్టివ్ 3డి మ్యాప్‌ను రూపొందించి ఆవిష్కరించారు. తిరుపతి ఐఐటి స్వయంపతిపత్తి సంస్థగా కేంద్ర ప్రభుత్వం స్థాపించి సుమారు 10 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా తిరుత్సవను డైరెక్టర్ డాక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సూచనలతో నిర్వహించారు. మూడు రోజుల వార్షిక టెక్నో-కల్చరల్ ఫేస్ట్ తిరువత్సవను రూపకల్పన చేసారు. ఈ ఉత్సవానికి శుక్రవారం నిర్వహించారు. ఈ ఉత్సవానికి హాజరైన ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఒక భావోద్వేగం చోటు చేసుకుంది. ఫేస్ట్ అనేది సాంకేతిక పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వర్క్‌షాపులు, ఎగ్జిబీషన్‌ల సమ్మేళనంను నేర్చుకోవటం ఆనందించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ ఉత్సవకు సంబంధించి డైరెక్టర్ సత్యనారాయణ వివరిస్తూఆకట్టుకునే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తూ, ఏర్పాట్లలో భాగంగా కళాశాల క్యాంపస్‌లో ఇంటరాక్టివ్, పేపధ్యంలో 3డి మ్యాప్‌ను అభివృద్ధి చేసారు. వారి సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శిస్తా రని వివరించారు.


నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 8885002445

NFL నవరత్న కంపెనీ

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)
హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు

అతిప్రధానమైన ఒక CPSU, M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), తెలంగాణ రాష్ట్రం యొక్క రేక్ పాయింట్ పందిలపల్లి (PNDP) వద్ద NFL ఫర్టిలైజర్స్ కొరకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ను 2 సంవత్సరాల యొక్క కాలానికి, నియామకానికి ఉద్దేశిస్తోంది. టెండర్ వివరాలను వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి వీక్షించవచ్చును. మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. టెండర్ కొరకు దరఖాస్తు చేయడానికి చివరి తేదీ: 15.02.2025. ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ/చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రదర్శింపబడతాయి.

జోనల్ మేనేజర్



InCred finance

INCRED FINANCIAL SERVICES LIMITED
(Formerly known as KKR INDIA FINANCIAL SERVICES LTD.)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం. 1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నం.సి-70, జి-బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబాయి-400 051.

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 (సదరు చట్టం) సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (సదరు నిబంధనలు) యొక్క నిబంధన 3(1)తో చదువబడే దాని యొక్క 13(2) సెక్షన్ క్రింద, సదరు నిబంధన యొక్క నిబంధన 3తో చదువబడే సదరు చట్టం యొక్క 13(12) సెక్షన్ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు చట్టం యొక్క 13(2) సెక్షన్ క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసును రుణగ్రహీత/లు/సహ-రుణగ్రహీత/లు వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసులలో పేర్కొనబడిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ జారీ చేసారు. పై దానికి సంబంధించి, రుణగ్రహీత/లు/సహ-రుణగ్రహీత/లు అందరికీ ఈ నోటీస్ యొక్క ప్రచురణ నుండి 60 రోజులలోపుగా క్రింద ఇందులో సూచించబడిన మొత్తాలు డిమాండ్ నోటీస్ యొక్క చెల్లింపు యొక్క తేదీ వరకు తేదీ(లు) నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలసినదిగా మళ్లీ ఒకసారి ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది. డిమాండ్ నోటీస్ యొక్క తేదీన రుణగ్రహీత(లు) బకాయి మొత్తం మరియు రుణ మొత్తం తిరిగి చెల్లింపుకు ఆఫర్ చేయబడిన సెక్యూరిటీ యొక్క వివరాలు ఈ క్రింది విధంగా:

| రుణ ఒప్పందం నెం.(లు)/ రుణగ్రహీత పేరు(లు)/హామీదారు(లు) | సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ (స్థిరాస్తి/(లు) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
| --- | --- | --- |
| రుణ ఒప్పందం నెం. LNHYD31521-224983939 1. మంజునాథ ట్రేడర్స్ 2. V S చైతన్య బాబు V 3. నాగ జ్యోతి పావులూరి 4. అంజనా దేవి వరద | ఆస్తి:- MIG-1 యొక్క షెడ్యూల్ ఇ.నం.326 (M.C. ఇ.నం. 35-3-69/370/326 మామిడిపాలెం వద్ద. 122.22 చ.గజాలలో మొత్తం ఏరియా మరియు 251.01 చ.అ' ప్లింత్ ఏరియా కవర్డ్. సర్వే నం.81, 84, 85, 86, 88, 89 మరియు 91 కలిగి ఉన్నది. ఈ క్రింది సరిహద్దులచే: 251.01 చ.అ' యొక్క ప్లింత్ ఏరియాతో సరిహద్దులలో నిర్మించబడిన RCC బిల్డింగ్. ఉత్తరంచే: 20'-00 వెడల్పు రోడ్, దక్షిణంచే: MIG-1 ఇ.నం.347, తూర్పుచే: 20'-0" వెడల్పు రోడ్, పడమరచే: MIG-1 ఇంటి నం.327. | 06.02.2025 & మొత్తం రూ. 32,18,997.73/- (రూపాయలు ముప్పై రెండు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఏడు మరియు డెబ్బై మూడు పైసలు మాత్రమే) 03.01.2025 నాటికి |

సదరు రుణగ్రహీతలు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లింపు చేయడంలో విఫలమైతే, ముందు పేర్కొనబడిన విధంగా వర్తించే నిబంధనలు మరియు సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులకు వ్యతిరేకంగా IFSL ప్రొసీడ్ కావచ్చునని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి
తేది: 25.01.2025 ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరఫున(గతంలో KKR ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)

వార్త

వయసు పెరుగుతున్న కొద్దీ జీవితంలో కొత్త స్నేహాలకు అవకాశం ఉండదు. ఎందుకంటే వయసు పెరుగుతున్న కొద్దీ మనిషిని ఒంటరితనం కమ్ముకుంటుంది.

-రోఫ్ ఫోకాల్డ్

# పెట్టుబడులు వెల్లువాయె!

అంతర్జాతీయ సంస్థల నుంచి వెల్లువలా వస్తున్న పెట్టుబడులు తెలుగు రాష్ట్రాల ప్రగతికి శుభ సూచకం. దావోస్‌లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అయి వారిని ఆకట్టుకోవడంలో కృతకృతులయ్యారు. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే రెండు రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రగతికి ఉన్న అనుకూల అంశాలను ఏకరువు పెట్టడంలో ప్రభుత్వ బృందాలు కూడా ఒక అడుగు ముందుకేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు విభజిత రాష్ట్రంలోఆంధ్రప్రదేశ్ వనరులు, వసతుల ప్రాధాన్యతలను తనదైన శైలిలో వివరించారు. అనూహ్యంగా పెట్టుబడుల సమీకరణలో మనసుపెట్టి సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ రైజింగ్ విజన్‌ను వారికి స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కాముక నిర్ణయాలే దావోస్ పెట్టుబడుల ఆకర్షణకు దోహదపడ్డాయి.ఒకప్పుడు కోస్తాతీరం, హైదరాబాద్, విశాఖ పట్టణం పోర్టు వంటి అంశాల ప్రాతిపదికన బిజినెస్ ప్రమోషన్ చేస్తే ఇప్పుడు ప్రాంత హంగులు మారి,కొత్త రంగులద్దుకోవడంతో అంతే స్థాయిలో ప్రమోషన్ చేయాల్సి వచ్చిందనే చెప్పాలి. తెలంగాణ రైజింగ్ విజన్‌తో కొన్ని రోజులక్రితం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీపాదరావుల బృందం సింగపూర్‌లో పెట్టుబడుల సమీకరణకు వెళ్లి మంచి మంచి ప్రతిపాదనలతో అదే స్ఫూర్తితో దావోస్‌కు వెళ్లారు.ఎవరెవరు ఏ రాష్ట్రానికి సంబంధించి ఎన్నెన్ని ప్రతిపాదనలు చేసి ఆకట్టుకున్నా పలువురు పారిశ్రామిక దిగ్గజ కంపెనీలు మన ప్రాంతానికి రావడానికి ఆసక్తి చూపడమే తొలిఅడుగు. దావోస్‌లో పెట్టుబడుల ప్రతిపాదనలు ఆయా రాష్ట్రాలనుస్వర్గధామం చేయగలవు. అందుకే తెలుగు రాష్ట్రాల బృందాలు ఎంతో పటిష్టమైన సూచనలు, సలహాలు, ఆకర్షించే అంశాలతో తరలివెళ్లాయి. ప్రపంచ ఆర్థికసదస్సులో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ ఎపి బ్రాండ్ ఇమేజి విజన్ 2047 లక్ష్యం ఒకరిదైతే, తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్ యోచనతో మరొకరు ముందుకు సాగారు. వారు కలవని కంపెనీ అధినేతలేరు. కలవని పారిశ్రామిక దిగ్గజాలు లేరు. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే తాజాగా కోస్తాతీరం పొడవు పెరగడం సానుకూలాంశం. గతంలో 976 కి.మీ ఉండేది. ఇప్పుడది 1024కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజా వినియోగ వస్తువుల తయారీలో అందె వేసిన సంస్థ హిందూస్థాన్ యూనిలీవర్ సంస్థకి ఉత్పత్తులు ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ,హోమ్‌కేర్ తయారీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవచ్చే వ్యవసాయోత్పత్తులను వినియోగించుకోవచ్చునని ఆంధ్రా సిఎం చంద్రబాబుప్రమోట్ చేశారు. ఎపిలో రూ.330కోట్లతో ఏర్పాటు చేయాలనుకున్నపామాయిల్ ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ అనువైనదిగా భావిస్తోంది.తెలంగాణలో కూడా ఈ ప్రతిపాదన ఉంది.అయితే విశాఖ పట్టణంలో బ్యూటీ పోర్ట్‌ఫోలియోకి సంబంధించిన టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమని నిర్దేశించారు. వివిధదేశాలకు చెందిన 15మంది ప్రపంచఅత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై తమ రాష్ట్రాలలో పరిశ్రమలుస్థాపిస్తే ఒనగూరే సదుపాయాలు,ప్రయోజనాలు, గురించి వివరిస్తూనే వారి దృష్టిని మనవైపు మళ్లించగలిగారు.ఎవరి ప్రయత్నం వారిది.మార్ట్స్ నుంచి మైక్రోసాఫ్ట్ దాకా ప్రపంచ శ్రేణి సంస్థల పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. ఈసారి దావోస్ సమావేశాల్లో భారత్ నుంచి ఎన్నిరాష్ట్రాలు ఏయే ప్రతిపాదనలతో వచ్చినా భారత్ అజెండా ఒకటేనని స్పష్టంచేశారు. ప్రపంచానికే భారతదేశం టెక్నాలజీ అందిస్తోందని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ వెలుగొందుతోందని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడు వేదిక సమావేశాల్లో వివరించారు. దావోస్ నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు దేశంలోని అన్నిరాష్ట్రాలు పోటీపడుతున్నా టీమ్ ఇండియా స్ఫూర్తి తమలో ఉందని ఈసారి నిర్ద్వంద్వంగా తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన ప్రగతిని, కృషిని పారిశ్రామికవేత్తలకు చాటి చెప్పడం విశేషం. పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మనుపెన్నడూ లేని విధంగా 1లక్షా 78వేల 950 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజపారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. గత యేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆనాటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లమేరకు ప్రతిపాదనలు వచ్చాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న కంపెనీలు విప్రో,ఇన్ఫోసిస్, అమెజాన్ వంటి సంస్థలు తమ విస్తరణ చేపడితే ఎన్నోవేల మందికి ఉద్యోగకల్పన జరుగుతుంది.దావోస్ఒప్పందాలన్నీ ఫలవంతమై యూనిట్ల స్థాపనజరిగితే ఒక్క హైదరాబాద్ లోనే 49,500ఉద్యోగాలు వస్తాయి.ఎన్ని సంస్థలువచ్చినా స్వీకరించేందుకు, వారికి భూ కేటాయింపులు చేసేందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు సిద్ధంగానే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ డేటాసెంటర్‌ల హబ్‌గానూ, సాఫ్ట్‌వేర్ ఐటి కంపెనీల విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రథమ ప్రయారిటీని స్తోంది. ఇవన్నీవస్తే కనుక ఏమాత్రం అవస్థలు లేకుండా తక్షణమే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ఆయా రాష్ట్రాలలో వనరులు, వసతులు రీత్యా రెండు రాష్ట్రాలు తమ ఎంపికలకు ప్రాధాన్యమిస్తున్నాయి. పెట్టుబడుల సంఖ్య కన్నా సమృద్ధతే ముఖ్యంగా ముందుకు సాగితే లభించేవన్నీ సత్ఫలితాలే.

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు

**రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కోరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ, ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలం గడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ఇతరత్ర ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటడం లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా అన్నదాతల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలోని రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నాడు. తోటి మనుషులు చేస్తున్న దగాతోపాటు ప్రకృతి ఎందుకో ఏమో కానీ రైతులపై పగబట్టి పంతం పూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరికొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణ దేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగు నీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కూడా కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈసారి కూడా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగైదు వందల జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నట్లు చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఏ రైతు ఎవరి దయాదాక్షిణ్యాల మీద బతకాలని కోరుకోవడం లేదు. కోరుకోదు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది వారికి సకాలంలో అందిస్తే చాలు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పిస్తే చాలు. నాసిరకం, నకిలీల ఎరువులు, విత్తనాలతో దగా చేయకుండా ఉంటేచాలు. కానీ ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలు కావడానికికారణం అవుతున్నాయి. ఈ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. దేశంలో రాయితీల పేరుతోనో, సబ్సిడీల పేరుతోనో కోట్లాది రూపాయలు రైతుల కోసం ఖర్చుపెడుతున్నారు. ఎన్ని పథకాలు ప్రకటించినా, సబ్సిడీలు ఇస్తున్నా, పెట్టుబడిసహాయం అందిస్తున్నా వ్యవసాయరంగం కోలుకోలేకపోతున్నది. తెలంగాణలో సైతం రోజూ రైతులు, అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ ఆత్మహత్యలపై అధ్యయనం చేసేందుకు మాజీ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. అన్నదాతల ఆత్మహత్యలకు కారణాలు, కారకుల గురించి పరిశోధించి, పరిశీలించి అధ్యయనం చేయాల్సిన అవసరం లేదు. వారు ఎందుకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో అందరికి తెలిసిందే. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత కీలకమైనవి. నాణ్యమైనవిత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ఆ కోణంలో ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరి

## ఒక్క మాట

స్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరో తోవలేక ఆత్మాభిమానం చంపుకొనిఅప్పుల వారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరుకాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నదే తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని పంటలు పండించేరైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఉన్నారు. వ్యవసాయరంగాన్ని ఇంత సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒక్కటైన ఈ నకిలీ, నాసిరకం విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపంఉంది. విత్తన చట్టం అన్నదాతలకంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయారాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్ప ఈవిత్తనాల నకిలీ అక్రమ వ్యాపారం గురించి బయటపడే అవకాశం లేదు. ఇందుకు అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటు చేసుకోవడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ,నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకమందులు సరఫరా చేసేవారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఇకపోతే అన్నింటి కంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్‌ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.గతంలో గంటకు ట్రాక్టర్ దుక్కులు దున్నేందుకు ఆరువందలుఉండగా ఇప్పుడు ప్రస్తుతం అది పద్నాలుగు వందలకుచేరింది. కూలీలరేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి.గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని మాత్రం కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి వ్యయప్రయాసలకులోనై సాగుచేసినా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనలతో అసలు వ్యవసాయానికే మంగళం పాడుతున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ వాస్తవాలు నేతలకు తెలియంది కాదు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి అంతెందుకు విత్తన చట్టాన్ని మరింత పటిష్టం చేస్తామని ప్రకటనలు ఇచ్చిన పెద్దలే ఆచట్టం పార్లమెంటులో ఆమోదం పొందకుండా మోకాలొడ్డుతున్నారంటే ఏమనుకోవాలి? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెపుతున్న మాటలకు అధికారంలోకి వచ్చిన తరువాతస్వరం మారిపోతున్నది. ఇలాఅన్నదాతల జీవితాలతో ఆటలాడు కోవడం ఏనాటి నుండో ప్రారంభమైంది. ఇలా రైతు బతుకులతో రాజకీయాలు ఆడడంఏమాత్రం సమంజసం కాదు. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కోరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తనచట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. ఇతరత్రా ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకుకావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలోచూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

> మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.



విల్‌కిన్స్

# పర్యాటక పరిశ్రమకు అపూర్వ ఆదరణ!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ 2027 నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో,వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకు కనులవిందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థికపరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌలిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తనవంతు బాధ్యతను నిర్వహిస్తున్నది.2024 ట్రావెల్‌టూరిజం అభివృద్ధి సూచిక ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారతదేశ స్థానం 54గా నమోదు అయ్యింది. పర్యాట పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దిన దినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులను ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 25 జనవరి రోజున జాతీయ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తారు.స్వతంత్ర భారతంలో ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పీట వేయాలని భావించి1948లో జాతీయ పర్యాటక దినంప్రారంభించారు. జాతీయ పర్యాటక దినం2025 ఇతివృత్తంగా సమ్మిళిత అభివృద్ధిలో పర్యాటకం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్నివర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. 2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది.పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది 21 ట్రిలియన్ల జిడిపికి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023-24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి.కుంభమేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజులమహా కుంభమేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరవుతారని అంచనా వేశారు. ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలి. ●

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటుహక్కు

సుంకవల్లి సత్తిరాజు

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక వహిస్తున్నాయి. ఓటరు ప్రజాస్వామ్యానికి ఊపిరి. 'ఓటు హక్కు' ప్రజాస్వామ్యంలో ప్రజలకు దక్కిన వరం. ఈ వరాన్ని సద్వినియోగపరుచుకుని తమ జీవితాలను తీర్చుదిద్దుకోవడంలోనే ఓటరు విజ్ఞత ఆధారపడి ఉంది. బాధ్యత మరచి, ఓటరు డబ్బుకు అమ్ముడుపోతే, ప్రజాజీవితాలు తల్లక్రిందులవుతాయి. ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ప్రభుత్వాలను,ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే హక్కు కోల్పోతే ప్రజాసమస్యలు ఎలా పరిష్కారమవుతాయి.ప్రజాస్వామ్యవ్యవస్థ మాత్రమే భారత్‌కు అన్నివిధాలా శ్రేయస్కరం. ప్రజాస్వామ్యానికి ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్న దృష్ట్యా, ఎన్నికలు సజావుగా జరిగితేనేప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ఎన్నికలు సక్రమంగా జరగకపోతే, ప్రజలకు ప్రజాస్వామ్యం దూరమవుతుంది. ప్రజా ప్రతినిధులపై ప్రజలకు పట్టుకోల్పోతుంది. నియంతృత్వం ప్రబలుతుంది. కేవలం 5 సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికైన ప్రభుత్వాలు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడడం గత కొన్ని దశాబ్దాలుగా చూస్తున్నాం. ప్రజలను కూడా బెదిరించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ధోరణి ప్రజాస్వామ్యానికిఅత్యంత ప్రమాదకరం. కేంద్రం,రాష్ట్రాల మధ్య రాజకీయ విబేధాలతో వర్తమాన రాజకీయాలు రావణకాష్టంగా రగులుతున్నాయి. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతున్నది. ఎన్నికల్లోఎవరు గెలిచినా,ఎవరు ఓడినా క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలి. కక్షసాధింపు చర్యలను అన్ని రాజకీయ పార్టీలు వదలిపెట్టాలి. దేశ శ్రేయస్సు, రాష్ట్రాల భవిష్యత్తు, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని, రాజకీయ నాయకులు విశాల దృక్పథంతో మెలగాలి. ఓటరును ప్రలోభపెట్టి, ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించడం ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ప్రమాదకరం. వర్తమాన రాజకీయాల్లో డబ్బు,మద్యం లేకపోతే ఎన్నికల్లో గెలిచే పరిస్థితులు లేవన్నమాట వాస్తవం. రాజకీయాలు అవినీతి మయమైపోతున్నాయి. రాజకీయాలను అక్రమ సంపాదనకు దగ్గర మార్గంగా ఎంపిక చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డబ్బు పంచకుండా నిజమైన మేథావులు, దార్శనికులు,నిజాయితీపరులు, సేవా దృక్పథం గల వ్యక్తులు ఎన్నికల్లో పాల్గొని గెలిచే అవకాశాలుకలగాలి. ఇందుకు ఎన్నికల యంత్రాంగం పటిష్టంగా రూపుదిద్దుకోవాలి.రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయి స్వతంత్ర వ్యవస్థగా ఎన్నికల సంఘం రూపాంతరం చెందాలి. ఎన్నికల వ్యవస్థలోను, ఎన్నికల అధికారుల విషయంలోను, ఎన్నికల నిర్వహణ విషయంలోను ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. నీతి, నిజాయితీ,సచ్ఛీలత,పారదర్శకత కల వారిని ఎన్నికల సంఘంలో నియమించాలి. ఎన్నికల ప్రధానాధికారి, ఇతర సభ్యుల నియామకంలో వినూత్న మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతనుబట్టే ఎన్నికల సక్రమ నిర్వహణ ఆధారపడి ఉంటుంది. ఓటర్లు విజ్ఞత ప్రదర్శించకుండా కేవలం ఉచిత పథకాలకు ఆకర్షితులై, అభివృద్ధికి దూరమవుతున్నారు. ప్రజలు తమకు కావలసిన మౌలిక అవసరాలను పొందలేకపోతున్నారు.విద్య వైద్యం,పరిశుభ్రమైన త్రాగునీరు ప్రజలకు ఉచితంగా అందించాలి.రోడ్లను నిర్లక్ష్యం చేయకూడదు. ఓటరు ప్రథమ ప్రాధాన్యత అభివృద్ధి కావాలి.ఉపాధి అవకాశాలు పెరగాలి. సంక్షే




మ పథకాలు పరిమితంగా ఉండాలి. అవి కూడా నిజమైన అర్హులకే లభించాలి. ఉచిత పథకాలకు బదులు నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులోకి రావాలి. ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ లభించాలి. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకపోతే భవిష్యత్తులో ఆహార భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఓట్లు వేసే ముందు ప్రజలు అన్ని విషయాలపై కూలంకషమైన అవగాహనకు రావాలి.సంక్షేమ పథకాల పేరుతో చేసే అప్పులు, వాటిపై చెల్లించే వడ్డీలు రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు భరించరు. ప్రభుత్వాలు చేసే అప్పుల భారం ప్రజల నెత్తిపైనే పడుతుంది.ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు,ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఖర్చుపెట్టే డబ్బంతా అంతిమంగా ప్రజలేభరించాలి.ఈ విషయాన్ని ఓటర్లు గమనించాలి. డబ్బుకు అమ్ముడుపోకుండా ఓటు విలువ గుర్తించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. ప్రజాస్వామ్యం స్వేచ్ఛకు ప్రతిరూపం. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం.ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభువులు కారు. కేవలం ప్రజా సేవకులే అన్నభావం గుర్తుంచుకోవాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. రాజకీయ వైరుధ్యాలు ప్రజాజీవనానికి ప్రతిబంధకం కారాదు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం. ప్రజల అభిప్రాయాలుఆయా ప్రభుత్వాల పరిపాలనా విధానాలను బట్టి తారుమారు కావడం సహజం. ఈ సత్యాన్ని అన్ని రాజకీయ పక్షాలు గమనించాలి. ప్రజలు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.143 కోట్ల జనాభాతో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా అవతరించింది. భిన్న మతాలతో, విభిన్న కులాలతో, సంస్కృతులతో ప్రత్యేకతను సంతరించుకున్న భారతావనికి నియంతృత్వం,అధ్యక్షతరహా పాలనా సరికాదని ఆనాడే మన పెద్దలు భావించారు. ప్రజాస్వామ్య పద్ధతే శ్రేయస్కరమని, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అన్నివర్గాల ప్రజలకూ సమన్యాయం జరుగుతుందని భావించారు.ప్రజాభీష్టం ప్రకారమే పాలన జరగాలని, ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారానే పాలన జరగాలనేది ప్రజాస్వామ్య మూలసిద్ధాంతం. భారత దేశ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.యువత ఆలోచనలు, పెద్దల అనుభవాలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఓటుహక్కు అందుకు మార్గం సుగమం చేస్తుంది. ప్రజాస్వామ్యం పదికాలాలు వర్ధిల్లడానికి ఓటు హక్కు ఒక మహత్తర అవకాశం.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలుప్రధానమైనవి. అలాంటి ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించడానికి ఓటర్ల హక్కులను కాపాడడానికి ఒక స్వతంత్ర చట్టబద్ధమైన ఎన్నికల సంఘం 1950వ సంవత్సరం, జనవరి 25 వ తేదీన ఏర్పడింది. ఎన్నికల సంఘం ఏర్పడిన జనవరి 25 వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవం"గా 2011 వ సంవత్సరం నుండి అధికారికంగా నిర్వహిస్తున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు విజ్ఞతమీదే దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఓటుహక్కు ప్రజల జీవితాలను ప్రభావితంచేస్తుంది. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును దుర్వినియోగం చేసుకోరాదు.అయితే నేటి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ముచేస్తున్నాయి. ఎన్నికల్లో ధనం, మద్యం ప్రజాస్వామ్యాన్ని శాసించడం దురదృష్టకరం. ఎన్నికలలో గెలవడానికి రాజకీయ పక్షాలన్నీ అడ్డదార్లు త్రొక్కుతున్నాయి. ప్రజాస్వామ్యస్ఫూర్తిని పరిహాసప్రాయం చేస్తున్నాయి. యథాశక్తి ఓటరు కూడా ధనప్రభావానికి లోనౌతున్నాడు. డబ్బుకు అమ్ముడు పోయిన వ్యక్తులు ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును కోల్పోయినట్టే. ఓటు విలువ గుర్తిస్తేనే ప్రజా ప్రయోజనాలు కాపాడబడతాయి. విద్యావంతులు, పట్టణ ప్రాంత ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయడానికి నిరాసక్తత చూపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం హాస్యాస్పదం. ఈ విధానం మారాలి. ●

# ప్రజావాక్కు



### సామాన్యులకు అందని సినీ వినోదం

**ఒకప్పుడు** పండుగ వస్తే కుటుంబ సమేతంగా అందరూ కలిసి సినిమాలకి వెళ్ళేవారు కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వతప్పిదాలు కారణంగా ప్రస్తుతం సామాన్యుడికి ఇప్పుడా సినీ వినోదం లభించడం లేదు. కుటుంబ సమేతంగా ఒక సినిమాకి వెళ్ళాలి అంటే దాదాపు 1800 నుండి 2000రూపాయల వరకూ ఖర్చుఅవుతుంది. ప్రతీ సినిమా టికెట్ ధర రూ.250 పైనే వుంటుంది. అందుకే సినీవినోదం అనేఆలోచనకు సామాన్యులు పూర్తిగా దూరమైపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని సినీ థియేటర్ లీజు యాజమాన్యాలు అవకాశం వచ్చింది దోచేయ్ అన్న చందంగా తయారయ్యారు.టికెట్లను అధికరేట్లకు అమ్ముకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన చిన్న అవకాశాన్ని వారు పెద్ద అవకాశంగా చేసుకుంటున్నారు. టికెట్లను అధిక రేట్లకు విక్రయించే థియేటర్ల పై చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సెల్ఫ్ డిక్లరేషన్ మంచిదే

స్కూల్, కాలేజీ అడ్మిషన్ కోసం దరఖాస్తు ఏదైనా ఉద్యోగం పొందాలంటే దానికోసం దరఖాస్తులతోనే తీసుకోవాలంటే దరఖాస్తు ఇలా ప్రతీ దానికి దరఖాస్తు తీసుకుంటున్నారు. అలాగే రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ దరఖాస్తులో రైతులకి సంబంధించిన వివరాలు ఉంటాయి. కాబట్టి అటు ప్రభుత్వం రైతులు మోసపోయే అవకాశం ఉండదు. పేద రైతులు లబ్ధిపొందుతారు.గతబి.ఆర్.ఎస్‌ప్రభుత్వ హయాంలో నియమ నిబంధనలు లేకపోవడంతో అనర్హులు, ఎవరు పడితేవారు ఈపథకాన్నిఅందుకుని ప్రయోజనం పొందారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మరో డీ.ఎస్సీపై భారీ ఆశలు

**తెలంగాణ** రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఉద్యమాల ఫలితంగా2017లో 8792పోస్టులకు డీ.ఎస్సీ( టిఆర్టి) నోటిఫికేషన్ జారీ అయింది. మళ్ళీ 6 సంవత్సరాల తర్వాత అభ్యర్థుల పోరాటాల ఒత్తిడి ద్వారానే మరో నోటిఫికేషన్ 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు 15 వేల ఖాళీలు అప్పట్లో ఉన్నప్పటికీ కేవలం 5వేల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు జాయిన్ కాకుండా కొన్ని పోస్టులు మిగిలినాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### కల్లు దుకాణాలు బంద్ చేయాలి

చంద్రబాబు హయాంలో బ్రాంది, విస్కీ అమ్మకాలు జోరుగా సాగాయి.వాటితోపాటుకల్లుకూడా ఎక్కడపడితే అక్కడదొరికేది. ఇది చాలా చౌక కావడంతో పేదలు, నిరుపేదలు దాన్ని బాగా లాగేసేవారు. రోగాలబారినపడ్డారు. ఎంతోమంది అర్థాంతరంగ చనిపోయారు.తనహయాంలో ఇలాంటివి జరగకూడదనే ఆలోచనతో వై.యస్ రాజశేఖర్‌రెడ్డికల్లు దుకాణాలను మూయించేసారు. కల్తీ కల్లు అమ్మకాలను నిరోధించారు. అయితే 2014లో కె.సి.ఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే కల్లు దుకాణాలను తెరిపించారు. దీంతోకథ మొదటికొచ్చింది. రోగాలు, మరణాలు మళ్లీ మొదలయ్యాయి. ఈ పరిస్థితికి కె.సి.ఆరే కారణం.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల అభివృద్ధి కమిటీలు అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలోని వివిధ గురుకులాల విద్య, వైద్యం, మౌలిక వసతులు ఉత్తీర్ణత శాతం వంటి అంశాలలో అభివృద్ధి సాధించడానికిగాను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నుండి జూన్ 13నుండి ప్రతిజిల్లాలో అభివృద్ధి కమిటీలు నియమించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలలో అభివృద్ధి కమిటీలను టీచర్స్ లెక్చరర్స్ నుండి కొంతమందిని ఎంపిక చేసి గురుకుల అభివృద్ధి కమిటీలుగా నియమించాలి.ప్రతివారం ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, ప్రతి గురుకులం సందర్శించే విధంగా సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించే విధంగా అభివృద్ధి కమిటీలు పనిచేస్తాయి. అభివృద్ధి కమిటీలలో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు మహిళలు సామాజిక వర్గాలనుండి ప్రతికమిటీలో ప్రాధాన్యత కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అహంకారం కూడదు

**రాజకీయ** నాయకులు పదవుల్లో ఉన్నన్నాళ్లు అహంకారంతో విర్రవీగుతారు. అహంకారంలో కళ్లు మూసుకుపోయి తప్పులు చేస్తారు.వాటిపై విచారణలు,దర్యాప్తులు మొదలుకాగానే తాము ఏ తప్పు చేయలేదని ప్రత్యర్థులు తమపై కుట్రలు పన్నులూ రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారని అహంకారంగా సమాధానం ఇస్తారు. అణువణువునా అహంకారం పదవులు పోయినా వారిలో ఉన్న అహంకారం మాత్రం ఎక్కడికి పోదు. అందుకే కొత్త చట్టాలు కూడావారిపై జాలి,దయచూపడం లేదు.వారి అహంకారానికి తగ్గ తీర్పులు ఇస్తున్నాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం - గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 24, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దావోస్ సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకు చాటడం ద్వారా పర్యటన విజయవంతమైందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీ గొట్టిపాటి లక్ష్మీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సమావేశం, స్విస్ కంపెనీలు ఓర్లికాన్, స్విస్ మెన్, ఆంగ్స్ ఫిష్టర్, స్విస్ టెక్స్టైల్ సంస్థల సీఈఓలతో ఏపీలో పెట్టుబడులు అవకాశాలపై చర్చించారు. సీఐఐ నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో పాల్గొని గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ఎంతో ఆసక్తిదాయకంగా ప్రసంగించి స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లోని 10 మార్గదర్శక సూత్రాల గురించి వివరించారని తెలిపారు. చంద్రబాబు బృందం దిగ్గజ కంపెనీలతో వరుస సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి గల అనుకూలతను వారికి వివరించారు. ద్వారా వారు ఏపీలో పెట్టుబడులకు పెట్టడానికి ముందుకు వచ్చే విధంగా ఒప్పంచడం ద్వారా దావోస్ పర్యటన విజయవంతమైంది.

## దర్శి తహశీల్దార్ శ్రావణ్ కుమార్‌కి అరుదైన గౌరవం

- ఉత్తమ ఏఈఆర్ఓ అవార్డుకి ఎంపిక
- అభినందనలు తెలిపిన పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు

**దర్శి, జనవరి 24, ప్రభాతవార్త**



దర్శి తహశీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్ ఉత్తమ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎంపికయ్యారు. ఆయన గత ఎన్నికలలో బాపట్ల ఏఈఆర్ఓగా పని చేయడం జరిగింది. ఈ మేరకు ఎన్నికల సంఘం రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 25వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ అవార్డుని ఆయన అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోకి పలువురు అధికారులు వీఆర్వోలు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీనివాసరావు, ఎన్నికల డీటీ దేవప్రసాద్, ప్రజలు నాయకులు శ్రావణ్ కుమార్‌ని అభినందించారు.అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పునుగోడు కండ్రికలో రీసర్వే గ్రామ సభ

- పొరపాట్లు దొర్లితే సరిచేయాలి - ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి

**కనిగిరి, జనవరి 24, ప్రభాతవార్త**



కనిగిరి మండలం పునుగోడు పంచాయతీలోని పునుగోడు కండ్రిక గ్రామంలో శుక్రవారం రీ సర్వే గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆర్డీఓ గండ్లూరి కేశవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రీ సర్వేను పారదర్శకంగా, రెవెన్యూ రికార్డుల సమగ్ర సమాచారంతో చేయాలని రెవెన్యూ అధికారులను సూచించారు. ప్రజల నుంచి ఏమైనా విజ్ఞప్తులు ఉంటే స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రీ సర్వేలో గతంలో ఏదైనా పొరపాట్లు దొర్లితే వాటిని సరి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆకుల వెంకట రవి శంకర్, డివిజనల్ సర్వేర్ రాజేంద్ర, మండల సర్వేయర్ వైష్ణవి, వీఆర్వో కాశీరావు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు కనిగిరి యువకుడు

- సమాజసేవ పరమాధిగా దేశభక్తి ఊపిరిగా ఎన్సీసీలో రాణిస్తున్న హర్షవర్ధన్
- నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న హర్షవర్ధన్

**కనిగిరి, జనవరి 24, ప్రభాతవార్త**



అమరావతిలో ఈనెల 26వ తేదీ ఆదివారం జరిగే రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవం పరేడ్‌కు మార్చ్ ఫాస్ట్ నిర్వహించడానికి కనిగిరి మండలం కొత్త ఏరువారి పల్లికి చెందిన కనిగిరి హర్షవర్ధన్ ఎంపికయ్యారు. హర్షవర్ధన్ నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో నాల్గో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్నాడు. హర్షవర్ధన్ ఇంజనీరింగ్ చదువుతూనే ఎన్సిసి క్యాడర్లో సెలెక్ట్ అయి 2022 ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపు ద్వారా శిక్షణ పొంది రాష్ట్ర స్థాయి క్యాంపుల్లో పాల్గొన్నాడు. హర్షవర్ధన్ సమాజసేవే పరమావధిగా దేశభక్తి ఊపిరిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుండటంతో త్వరలో జరిగే గణతంత్రవేడుకల్లో మార్చ్ ఫాస్ట్‌కుబృందంలో పాల్గొననున్నారు.

## రక్తదాన శిబిరం ప్రారంబోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని 33వ డివిజన్ శ్రీ సత్యసాయి దేవస్థానం నందు ప్రకాశం జిల్లా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు.

## 26న మాంసాహార నిషేధం

**చీమకుర్తి, జనవరి 24, ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 26న ఆదివారం చీమకుర్తిలో మాంసాహారాన్ని నిషేధిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య తెలిపారు. జంతు వధశాలల మూసివేతలో భాగంగా మాంసం దుకాణాలు, చికెన్ స్టాల్ లు, చేపల వ్యాపారులు తమ అంగళ్లను 26న మూసివేయాలని కోరారు. రెస్టారెంట్లు, హోటల్ లలో మాంసాహార విక్రయాలు చేయరాదని తెలిపారు. ఇందుకు భిన్నంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## విద్యార్థులలో ప్రతిభను వెలికితీద్దాం

**చీమకుర్తి, జనవరి 24, ప్రభాతవార్త**



విద్యార్థులలో చదువుతోపాటు దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. చీమకుర్తిలోని డాక్టర్ చెరుకూరి ఇండోర్ స్టేడియంలో, విద్యార్థుల ప్రతిభాపాటవ పోటీలను శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ చెరుకూరు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. జిల్లాస్థాయిలో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ చిత్రలేఖనం దేశభక్తి గీతాల ఆలాపనలలో పోటీలను నిర్వహించారు. రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘు కిరణ్,అధ్యక్ష కార్యదర్శులు కడప రామకృష్ణ,కె సుధాకర్ రావులు దీని నిర్వహణ పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. మొత్తం 432 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.విజేతలకు శనివారం బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ సభ్యులు అడుసుమల్లి శ్రీనివాసరావు, అంబటి వీరారెడ్డి,పి శ్రీనివాసమూర్తి,గొల్లపూడి వెంకట్రావు, యడ్లపల్లి రామబ్రహ్మం, పోకూరి రామకృష్ణారెడ్డి, దొంతు సోమయ్య వాసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా నాగ కుమార శర్మ తాడికొండ శ్రీనివాసులు వ్యవహరించారు.

## కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

- వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు - పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు

**నాగులుప్పలపాడు, జనవరి 24, ప్రభాతవార్త**



పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఒమ్మెవరం గ్రామంలోనిర్వహించిన కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య శాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 80 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భాషా, నాగరాజు, గ్రామ తెలుగు యువత నాయకులు కోట రవి, కోట శ్రీనివాసరావు, అల్లంనేని సాయి, పమిడిమళ్ల వెంకటేశ్వర్లు, పిన్నింటి రఘు, కోట సుమంత్, పిన్నింటి బాలకృష్ణ, అల్లంనేని సుధీర్, బెల్లం సురేష్, కోట ఆంజనేయులు, కోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**టంగుటూరు, జనవరి 24, ప్రభాతవార్త**




గ్రామాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి వారిని నూరుశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరక్టర్ పాలంకీర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరక్టర్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ, ఎంఈఓ, మండల సమాఖ్య అధ్యక్షురాలు గడ్డం కవితలు శుక్రవారం ఉల్లాస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ పథకంతో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.మొదటి విడతగా 1223మందిని అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఏపీఎం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.


# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## అద్దంకి ఆర్‌టిసిలో అద్దె బస్సుల దుస్థితి

**అద్దంకి, జనవరి 24, ప్రభాతవార్త**




అద్దంకి ఆర్‌టిసి డిపో పరిధిలో ప్రవేటు యజమానుల నుండి అద్దె బస్సులను పలు రూట్లలో తిప్పుతుంది. అయితే అద్దె బస్సులు కండిషన్ విషయంలో పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ కలిగి వుండాలి. అద్దంకి - పొదిలి రూట్లలో తిరిగే అద్దె బస్సును కదలలేని స్థితిలో ఆర్‌టిసి కండక్టర్, ప్రయాణికులు కలిసి, చెయ్యి చెయ్యి కలిపి ముందుకు నెడితే కాని, కదలలేని దుస్థితి. ఈ దృశ్యం ప్రభాతవార్త గమనించి క్లిక్‌మనిపించింది. ఇది అద్దంకి డిపో పరిధిలో అద్దె బస్సుల దుస్థితి.

# ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదిగే సమాజ ఆవిష్కరణకు చర్యలు








- రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

**ఒంగోలు, ప్రభాతవార్త**

సామాజిక రుగ్మతలను రూపుమాపి ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదిగే సమాజ ఆవిష్కరణకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం యంత్రాగానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముందుగా బాలికా స్వేచ్ఛ, బాల్య వివాహాల నివారణ కోసం మద్దతుగా ఏర్పాటు చేసిన బ్యానర్‌పై వీరు సంతకాలు చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడ పిల్లలు లేని సమాజం చీకటితో సమానమని వ్యాఖ్యానించారు. ఆడ పిల్లలు పుట్టకూడదనుకోవడం, బాల్య వివాహాలు చేయడం వంటి రుగ్మతలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నివారించడం కోసం కలెక్టర్ ప్రత్యేక చొరువ తీసుకుని బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై సమాజంలో చర్చ ప్రారంభమైందని, దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తరుపున రూపొందించే ప్రతి పోస్టులోనూ బంగారు బాల్యం గురించి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బాలికల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని మంత్రి అన్నారు. మహిళా సాధికారతతో ఆరోగ్యకరమైన కుటుంబం ఏర్పడుతుందని, దీనికి విద్యే ప్రధాన ఆధారమని ఆయన చెప్పారు. ఇప్పటికే స్వయం సహాయక సంఘాలో ఉన్న మహిళలు ఆర్థిక సాధికారిత సాధించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బాల్య వివాహాలను నివారించడం కోసం అవసరమైతే కేజీబీవీ, రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో బాలికలకు సీట్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ నిర్ణయ స్థాయికి మహిళలు ఎదగాలని అన్నారు. ప్రతి బాలిక కనీసం డిగ్రీ పూర్తి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలోని పరిణామాలను గమనిస్తూ స్వంత భావాలు వ్యక్తపరిచేలా ఉండాలని, తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే అవకాశాలను అందిపుచ్చుకోవాని అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్‌డాక్యుమెంట్‌లో మానవ వనరుల అభివృద్ధి-వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తు చేశారు. మేయర్ మాట్లాడుతూ లింగబేధం లేకుండా తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని పిలుపునిచ్చారు. బాలికల చదువే భవిష్యత్తులో వారికి దిక్సూచిలా ఉంటుందన్నారు. బాలికలలోని ప్రతిభా పాటవాలను గుర్తించి వారు ఉన్నత స్థానాలకు ఎదిగేలా అండగా నిలవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ టి.వెంకటేశ్వర్లు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్, డీఈఓ కిరణ్ కుమార్, జిల్లా సాంగిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, కార్మిక శాఖ సహాయ కమీషనర్ అనిత, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన, డీసీపీఓ దినేష్‌కుమార్, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, సీడీపీఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- డ్రైవర్లకు అవగాహన కల్పించిన డిటిసి ఆర్ సుశీల
- స్కూల్, కళాశాల బస్సు డ్రైవర్లకు మెడికల్ పరీక్షలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉప రవాణాకమిషనర్ వారి కార్యాలయంలో ఒంగోలు నగరంలోని స్కూల్, కాలేజీ బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రత నియమాల మీద అవగాహన సదస్సు, మెడికల్ అండ్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల, మోటార్ వాహనము తనిఖీ అధికారి కె రామచంద్రరావు మాట్లాడుతూ స్కూలు, కాలేజీ బస్సు డ్రైవర్లు అందరూ విధిగా యూనిఫారం ధరించాలని, మద్యం తాగి, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, సరైన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వాహనాల్లో ఫైర్ అలారం సిస్టం, ఫైర్ డిటెక్టివ్ సిస్టంలపై అవగాహన, ఇతర అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై




సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి కె జయప్రకాష్ అవగాహన కల్పించారు. ఉపరవాణా కమిషనర్ ఆర్ సుశీల కంటి పరీక్షలు, మెడికల్ హెల్త్ చెకప్ శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, డాక్టర్ ఎంవి రమణారెడ్డి, డాక్టర్ బి రామాజంనేయులు, మోటార్ వాహన తనిఖీ అధికారి ఏ కిరణ్‌ప్రభాకర్, ఎల్ సురేంద్రప్రసాద్, జి భాస్కర్‌రావు, కె జయప్రసాద్, యు ధర్మేంద్ర, బి భాను ప్రకాష్, శ్రీనివాసులు రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిబిడ్డ బాల్యం బంగారుమయం కావాలి : కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం అయ్యేలా వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో ఈ దిశగా విస్తృత అవగాహన కల్పించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి బంగారు బాల్యం కమిటీ సమావేశం జరిగింది. ఎస్పీ ఏఆర్ దామోదర్ తో కలిసి వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో ఆమె చర్చించారు. బంగారు బాల్యం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జిల్లాలో రూపొందించడానికి గల నేపథ్యాన్ని, ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రధానంగా బాల్య వివాహాలను నివారించడంతో పాటు బాలికల సమగ్ర ఎదుగుదల కోసం బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ వివరించారు. అందుకే ప్రధానంగా ఆసుపత్రిలోనే ప్రసవాలు, జనన రిజిస్ట్రేషన్లు, ఆధార్ కార్డుల కోసం రిజిస్ట్రేషన్లు, పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారి ఆరోగ్యం కోసం సరైన చర్యలు తీసుకోవడం, అర్హులైన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి వారు స్థిరంగా కొనసాగేలాగా చూడడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాపౌట్ అయిన 15,-18 ఏళ్ల విద్యార్థులను తిరిగి విద్యా సంస్థల్లో చేర్పించడం, బాల పంచాయతీలు , కౌమర దశ పిల్లల క్లబ్‌లు ఏర్పాటు చేయడం, బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడటం, ఉల్లంఘన జరిగినప్పుడు కేసులు నమోదు చేయడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించేలా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖ పరంగా ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ ద్వారా విడిపించిన పిల్లలకు తదుపరి మెరుగైన భవిష్యత్తు కోసం అందుబాటులో ఉన్న మార్గాలను కూడా తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, డీసీ పీవో దినేష్ కుమార్, బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ, మెప్మా పీడీ రవికుమార్, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కనకదుర్గ, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ సూరిబాబు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, డీఈఓ కిరణ్ కుమార్, జడ్పీ సీఈఓ చిరంజీవి, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్, ఐజేఎం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్యామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేరాలు, రోడ్డు ప్రమాదాలు అదుపుచేయడమే మా లక్ష్యం

- డీజీపీ ద్వారకా తిరుమలరావు
- చీరాల 1టౌన్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ వ్యవస్థ, కారంచేడు పోలీసుస్టేషన్‌లో వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన డీజీపీ

**చీరాల టౌన్, జనవరి 24, ప్రభాతవార్త**

నేరాలు చేయాలనే ఉద్దేశం నేరస్తులకు రాకూడదనేది ప్రధమ లక్ష్యమని, రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందడుగులు వేస్తున్నామని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లాలోని చీరాల 1టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్‌లను తనిఖీ చేశారు. చీరాల1టౌన్ పోలీసు స్టేషన్‌లో సిబ్బది కొరకు నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డీజీపీ తిరుమలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని ఉపయోగించుకుంటూ భవిష్యత్తులో నేరాలు జరగడానికి ఏవైనా అవాంఛనీయ ఘటన జరగడానికి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి అత్యాధునిక అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి అత్యాధునిక పరిజ్ఞానంతో టూ వే కమ్యూనికేషన్ విధానంతో చీరాల పట్టణంలో 150సీసీ కెమెరాలను అదే విధంగా సముద్ర తీర ప్రాంతమైన ఒడరేవు నుండి పొట్టి సుబ్బయ్య పాలెం వరకు 30, సముద్రానికి ప్రధాన రాకపోకల మార్గాలలో 30 సీసీ కెమెరాలను మొత్తం 210 సీసీ కెమెరాలను అర్చడం జరిగిందన్నారు. ఈ సీసీ కెమెరాలన్నింటిని అనుసంధానం చేసి చీరాల 1 టౌన్ పోలీసు స్టేషన్ నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా 25 మ్యాను ఫ్యాక్‌లు, ఒక డ్రోన్, ఎల్ఈడీ మానిటర్‌లు, రిపీటర్ వ్యవస్థ, ప్రతి కెమెరావద్ద కూడా పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం పెట్టం ద్వారా ఈ వ్యవస్థలన్నింటిని ఒక తాటి మీదకు తీసుకువచ్చి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థ



వలన నేర నియంత్రణ చేయవచ్చని నేర పరిశోధనలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతంలో యాత్రికులకు మరింత రక్షణ ఇవ్వవచ్చని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలను అమర్చాలనే ఉద్దేశంతో ముందడుగు వేస్తున్నామన్నారు. ఇటీవల 1150 కెమెరాలను విజయవాడ పట్టణంలో అమర్చడం జరిగిందన్నారు. ఇటీవల సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో కార్తీక మాసంలో డ్రోన్ సహాయంతో సముద్రంలో మునిగిపోతున్న వారిని గుర్తించి గజీతగాళ్లు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ముగ్గురు భక్తుల ప్రాణాలను కాపాడారని తెలిపారు. విజయవాడ హాస్పిటల్‌ల్లో ఒక పాపను ఎత్తుకెళ్లడం జరిగిందని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే ఆ కేసును




గంటల వ్యవధిలోనే చేదించడం జరిగిందన్నారు. డ్రోన్‌లు, సీసీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు ఇతర సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కారంచేడు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసి స్టేషన్‌పైన నూతనంగా నిర్మించిన సిబ్బంది విశ్రాంత హాల్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల పట్టణంలో ఇటువంటి అధునాతన వ్యవస్థ అందుబాటులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజీ ఐసీ సర్వ శ్రేష్ట త్రిపాటి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కందుల ఆధ్వర్యంలో మన ఊరు - మన ఎమ్మెల్యే కార్యక్రమం



**మార్కాపురం, జనవరి 24, ప్రభాతవార్త**
వార్డు సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమం మన ఊరు మన ఎమ్మెల్యే శుక్రవారం మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒకటో వార్డులో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని ప్రజలు శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కందుల డ్రైనేజీ సమస్యను సత్వరమే పరిష్కరించి కాలువలను పరిశుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. పంట కాలువ పూర్తిగా డ్రైనేజీతో నిండి వ్యర్థాలు చేరి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని, ఈ కారణంగా దోమల తీవ్రత పెరిగి ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు వివరించారు. గత ప్రభుత్వంలో గుత్తేదారుడు అసంపూర్తిగా పనులను చేశారని తిరిగి గుత్తేదారున్ని పిలిచి పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టానని తద్వారా సమస్యలను పరిష్కరించి ప్రజల వెతలు తీర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, టీడీపీ నాయకులు ఎం.వెంకటరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి, మల్లిఖార్జునరావు, టి.సత్యనారాయణ, ఇబ్రహీం ఖాన్, హుస్సేన్ ఖాన్, గులాబ్‌లతో పాటు వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలు విలువ చేసే దేవాదాయ భూమి స్వాధీనం






**మార్కాపురం, జనవరి 24, ప్రభాతవార్త**
ఆక్రమణ చెరలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం భూమిని శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెంబరు 624 లోని సుమారు కోటి రూపాయలు విలువ చేసే భూమి గత కొంత కాలంగా ఆక్రమణలో ఉంది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాలరావు ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు పాల్గొని సదరు భూమిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంబంధిత భూమిలో దేవాదాయ శాఖ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

## బాలికలు చైతన్యవంతులు కావాలి

**- సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్**



**మార్కాపురం, జనవరి 24, ప్రభాతవార్త**
బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి చైతన్యవంతులు కావాలని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కిశోర బాలికలు కేవలం విద్యపైనే దృష్టి సారించాలని, ఎటువంటి పరిస్థితుల్లోనైనా వాళ్లే వివాహాలకు అంగీకరించవద్దని సూచించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, విద్యా చట్టం, హక్కుల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీని మార్కాపురం తహశీల్దార్ కే.చిరంజీవి ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కోర్టు సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి కిశోర బాలికల సాధికారిత అంశంపై అవగాహన కల్పించారు.

## సలనూతలలో పశు ఆరోగ్య శిబిరం

**- గేదెలకు సూడి పరీక్షలు**

**కొనకనమిట్ల, జనవరి 24, ప్రభాతవార్త**
మండలంలోని సలనూతలలో శుక్రవారం పశు ఆరోగ్యశిబిరంను పశువైద్యాధికారి డాక్టర్ వి.రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశు సంవర్ధకశాఖ శ్రీకారం చుట్టారని తెలిపారు. గేదెలకు చూడి పరీక్షలు, కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్లు చేశారు. అలాగే పశువులు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు తాపించారు. పశువులు, జీవాలలో చలికాలంలో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ వి.రాజ్యలక్ష్మీ రైతులకు వివరించారు. గొర్రెలు, మేకలలో వచ్చు బొబ్బ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. బొబ్బ వ్యాధికి టీకాలు వేయించుకోవాలని, గొర్రెల కాపరులకు తెలియజేశారు. ఆరోగ్య శిబిర ప్రారంభ కార్యక్రమంలో నాయకులు విడగొట్టు బాల ఆంజనేయులు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతం కొండయ్య, పశు పోషకులు, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మీ, పశు సంవర్ధక శాఖ సహాయకులు మేఘావత్ శివాజీ నాయక్, బరిగే శ్రీనివాసులు, ఆఫీసు సబార్డినేట్ కాసు వెంకటేశ్వరరెడ్డి, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**పొన్నలూరు, జనవరి 24, ప్రభాతవార్త**
మండలంలోని ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు ప్రోత్సహించ కూడదని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు కుటుంబ సభ్యులు వివరించాలని, పాఠశాలకు బాలికలు డ్రాపౌట్ కాకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు శాంతి, ఎంఎల్‌హెచ్‌పీ బాల్య, పాఠశాల ఉపాధ్యాయునులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మార్టూరు మండల బీజేపీ నూతన అధ్యక్షుడుగా ఆర్వపల్లి



**మార్టూరు, జనవరి 24, ప్రభాతవార్త**
బీజేపీ మార్టూరు మండల నూతన అధ్యక్ష పదవి ఎన్నిక కార్యక్రమం శుక్రవారం స్థానిక పార్టీ కార్యాయలంలో జరిగింది. మండల అధ్యక్షులు అర్వపల్లి నాగహరగోపాల్‌ను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండవ రామకృష్ణ, మండల ప్రతినిధిగా కోటా వెంకట సుబ్బారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల ఆర్వో లంకా సాంబశివరావు అధ్యక్షత వహించగా జిల్లా ఆర్ఓ యడ్లపాటి స్వరూపారాణి పరిశీలకులుగా వ్యవహారించారు. జిల్లా ఏఆర్ఓ రాంపల్లి జగన్నాధశాస్త్రి పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, జనవరి 24, ప్రభాతవార్త**
కారంచేడు గ్రామంలో డీజీపీని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కారంచేడులో నిర్వహించిన కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## బీజేపీ సంతమాగులూరు మండల అధ్యక్షుడిగా దేవరపల్లి ఎన్నిక



**సంతమాగులూరు, జనవరి 24, ప్రభాతవార్త**
బీజేపీ పార్టీ సంతమాగులూరు మండల అధ్యక్ష పదవికి శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. ఏల్చూరు గ్రామంలోని కాపు కళ్యాణ మండపంలో బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కే.శ్రీరాం, యడ్లపాటి స్వరూపారాణి, రాంపల్లి జగన్నాథశాస్త్రి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏల్చూరు గ్రామానికి చెందిన దేవరపల్లి నరసింహారెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా సిరిపురపు వెంకటరెడ్డి, అధికార ప్రతినిధిగా మక్కెన శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో అద్దంకి అసెంబ్లీ ఇన్‌ఛార్జీ మండవ రామకృష్ణ, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**యర్రగొండపాలెం,జనవరి24,ప్రభాతవార్త**
జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బి బాలికల పాఠశాలలో శుక్రవారంప్రిన్సిపల్ ఎస్.తిరుమలదేవి అధ్యక్షతన ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఎ.పద్మజ మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు హాజరైనారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పద్మజ మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం 2008వ సంవత్సరం జనవరి 24వ తేదిన స్థాపించడం జరిగిందన్నారు.సమాజంలో బాలికలు,ఎదుర్కొంటున్న సమస్యలు బాలికల సంరక్షణ,హక్కులు,బాల్యవివాహల గురించి విద్యార్థునులకు వివరించడం జరిగింది.బేటి బజావో భేటి పడవో కార్యక్రమం 2015నుండి ఇప్పటివరకు 10సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 24.1.2025 నుండి8.3.2025 వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మండల విద్యాశాఖదికారి పి.ఆంజనేయులు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుకు పోవాలని బాల్యవివాహాలను నిర్మూలించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.అడపిల్లలు తీసుకోవాలనిసిన జాగ్రత్తలపై ఆవగాహన కలించడం జరిగింది.విద్యార్థునులచే ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం మొక్కలు నాటినారు.ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడ కార్యకర్తలు రామసుబ్బమ్మ, షేక్.షంషాద్,జి.పద్మ, రామకుమారి,విజయలక్ష్మి,రూత్‌మేరి,పాఠశాల ఉపాద్యాయురాలు కె.జ్యోతిఫ్లొరెన్సి, ఆర్.పద్మ, వై.నాగేశ్వరి,పి.మేరి సుజాత,కె.సి.సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీడీపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, జనవరి 24, ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామ పంచాయతీ, ఉసుళ్ళపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో మంజూరైన సీసీ రోడ్డు పనులను టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య, మండల నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, ఉసుళ్లపల్లి ఎస్సీపాలెం టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవి వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించిన పార్టీ శ్రేణులు



**యర్రగొండపాలెం రూరల్, జనవరి 24 ప్రభాతవార్త**
తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి పరిటాల రవి 20వ వర్ధంతిని శుక్రవారం స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకం సెంటర్ ఎన్టీఆర్ బొమ్మదగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ మన్నె రవీంద్ర ముఖ్య అతిధిగా పాల్గొని పరిటాల రవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నె రవీంద్ర మాట్లాడుతూ పరిటాల రవి మరణించి 20 సంవత్సరాలు గడిచినా ఆయన అభిమానులు నేటికి గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. ఒక వ్యక్తిగా కాకుండా ఒక వ్యవస్థగా బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తూ తాను నమ్మిన సిద్దాంతాల కోసం కట్టుబడి పోరాడిన వ్యక్తి పరిటాల రవి అని అన్నారు. పరిటాల రవి సేవలను గుర్తుచేస్తూ ఆయన వర్ధంతి సందర్భంగా మన్నె రవీంద్ర ఆసుపత్రి ఆవరణలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నె రవీంద్రతోపాటు మాజీ మండలపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, మండలపార్టీ మాజీ అధ్యక్షులు వడ్లమూడి లింగయ్య, రాష్ట్ర రైతుసంఘం నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, కాకర్ల చిన్నకోటయ్య, కొల్లిపాటి వెంకటేశ్వర్లులతోపాటు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బాలికల దినోత్సవ వేడుకలు




**కంభం, జనవరి 24, ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని స్థానిక వివిఎస్ బాలికోన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి చెంచులక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి అమూల్య అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ చెంచులక్ష్మీ మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, దేహదారుఢ్యాలలో కాకుండా జాతీయ స్థాయి క్రీడా పోటీలలో సైతం ముందుండాలని మరిన్ని పథకాలు సాధించాలన్నారు. ప్రపంచంలో స్త్రీ అంటే ఒక శక్తి అని అన్నింటిలోనూ మగవారికి ధీటుగా ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రపంచంలోనే చైతన్యం తెచ్చే దిశగా మహిళాశక్తి ముందుంటుందని ఆమె కొనియాడారు. కంభంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వందలాది మంది మహిళా శక్తుల మధ్య విద్యార్థినీలను ఉత్తేజపరుస్తూ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చెంచులక్ష్మీ మాట్లాడారు. బేటీ బచావో బేటీ పడావో అనే జాతీయ నినాదంతో విద్యార్థినీలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## తమిళనాడు బిజేపి నాయకులను కలిసిన అప్పిశెట్టి ఉదయ శంకర్

**గిద్దలూరు రూరల్, జనవరి 24 ,ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తమిళనాడు రాష్ట్ర బిజేపి వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగమనిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన గిద్దలూరు సమస్యలమీద ఆయనకు వినతిపత్రం అందజేశారు. గిద్దలూరు పట్టణంలో ప్రధానంగా నెలకొన్న రైల్వే బ్రిడ్జి సమస్యను కేంద్రమంత్రుల దృష్టికి తీసుకువెళ్ళి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా బిజేపి కేంద్ర సహాయంతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలాగే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలంటూ ఉదయ్ శంకర్ తమిళనాడు వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగమని కోరారు. ఈ సందర్భంగా షణ్ముగమ స్పందించి సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, గిద్దలూరులో రైల్వే బ్రిడ్జి, సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని ఉదయ్ శంకర్ తెలిపారు. ఉదయ్ శంకర్ వెంట పలువురు బిజేపి నాయకులు ఉన్నారు.

## బాలికలు తమ హక్కులపట్ల అవగాహన కలిగి ఉండాలి

**- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి**

**గిద్దలూరు రూరల్, జనవరి 24 ప్రభాతవార్త**
బాలికలు తమ హక్కులపట్ల అవగాహన కలిగి ఉండాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాజు పారామెడికల్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరూపరెడ్డి మాట్లాడుతూ సమాజంలో లింగవివక్ష రూపుమాపడానికి మహిళా సాధికారత కోసం పోరాటం అనేవి బాలిక దినోత్సవ ముఖ్య లక్ష్యాలని అన్నారు. మన దేశంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజుని పురస్కరించుకొని జనవరి 24వ తేదీని జాతీయ బాలిక దినోత్సవంగా జరుపుతారని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళల సైతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా నేటికీ ఆ లక్ష్యం సాధించలేకపోవడం గమనార్హమని అన్నారు.మన దేశంలో ఆడపిల్లలు అనేక వివక్షతలు ఎదుర్కొంటున్నారని ఎన్నో చట్టాలు ఉన్నా రక్షణ కల్పించలేకపోవడం బాధాకరణమని అన్నారు. దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో బాలికలకు కనీసం టాయిలెట్ లేని పాఠశాలలో కోకొల్లలని గణాంకాలు చెబుతున్నాయని పేదరికం కారణంగా చాలమంది బాలికలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని అన్నారు. చిన్నతనములోనే బాలికలు బాల కార్మికులుగా మారిపోతున్నారని ఇంటిపనుల్లో, కుటుంబ పోషణకై పనిమనుషులుగా మారిపోతున్నారని అన్నారు. అసంఘటిత రంగంలో, భవన నిర్మాణంలో, ఇటుకల బట్టీలలో ఎక్కువగా అమ్మాయిలు పనిచేస్తున్నారని అన్నారు. పని ప్రదేశాలలో సౌకర్యాలు సైతం లేవని భద్రత లేదని లైంగిక వేధింపులకు, దాడులకు గురవుతున్నారని అన్నారు. అక్రమ రవాణాకు గురి అవుతున్నారని, ఫోక్సో చట్టం, బాలికా సంరక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా నేటికీ ప్రతిరోజు పదుల సంఖ్యలో బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. బాలిక సాధికారత వస్తేనే మహిళా సాధికారత వస్తుందని దానికి విద్య ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, కళాశాల నిర్వాహకులు కొండేటి రాజేష్, అధ్యాపకులు విజయలక్ష్మి, నాగమణి, షేక్ మహబూబ్ బీ, కృష్ణవేణి, సుష్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుమందుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు



**గిద్దలూరు రూరల్, జనవరి 24 ప్రభాతవార్త**
మండలంలోని పురుగుమందుల దుకాణాలపై కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గిద్దలూరు పట్టణం లోని చీతిరాల నాగేశ్వరరావు, శ్రీకృష్ణ ట్రేడర్స్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్టులు, ప్రిన్సిపుల్ సర్టిఫికేట్లు తనిఖీ చేసి రూ. 2,23,309ల అమ్మకాలు నిలుపుదల చేశారు. స్టాక్‌బోర్డులో ఖరీదు, నిల్వ స్టాక్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, రైతులు అడిగిన మందులు మాత్రమే ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వై విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## పొటేళ్ళలో బ్రూ సెల్లా వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక పరీక్షలు

**- పశువైద్యాధికారులు సాయిచక్రవర్తి, హరిబాబు**



**రాచర్ల, జనవరి 24, ప్రభాతవార్త**
పొటేళ్ళలో బ్రో సెల్లా వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక పరీక్షలు చేస్తున్నామని అనుములవీడు, రాచర్ల పశువైద్యాధికారులు వివి సాయిచక్రవర్తి, డి హరిబాబులు అన్నారు. పశువైద్య ఆరోగ్య శిబిరాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని అనుములవీడు, అక్కపల్లి గ్రామాల్లో వారు ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించారు. దాదాపు 4500గొర్రెలు, మేకలు, పొట్టేళ్ళకు మరియు గేదెలకు, గేదె దూడలకు చికిత్సలు నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులకు గురన పశువులకు గొర్రె మేకలకు చికిత్సల అనంతరం అవసరమైన వైద్యాన్ని అందించి మందులు పంపిణీ చేశారు. అనుములవీడు ఆరోగ్య శిబిరంలో విత్తనపు పొట్టేళ్ళలో బ్రూ సెల్లా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు విత్తనపు పొట్టేళ్ళ రక్తనమూనాలను నియోజకవర్గ స్థాయి పశువ్యాధి నిర్ధారణశాల ల్యాబ్ టెక్నీషియన్ సుబ్బమ్మ పాల్గొని నమూనాలను సేకరించారు. వింత వ్యాధులు ఏవైనా సోకితే అందుకు అవసరమైన చికిత్సలు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఎలాంటి వ్యాధులు సోకినా మందులు అందుబాటులో ఉన్నాయని పశుపోషకులు గొర్రెలు, మేకల పెంపకం దారులు భయపడాల్సిన పనిలేదని అన్నారు. వ్యాధులు సోకిన వెంటనే సమీప వైద్యశాలలో పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. వైద్యశిబిరాలు ఈనెల 31వ తేదీ వరకు ప్రతి గ్రామంలో జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచర్ల, అనుములవీడు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రతపై విద్యార్థినీలకు అవగాహన



**కొండపి, జనవరి 24 ప్రభాతవార్త**
జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కొండేపిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు సామాజిక భద్రతపై కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ విక్టోరియా రాణి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.వారితో పరిచయాలు పెంచుకోరాదని,ఎవరైనా చొరవగా పలకరించినా దూరంగా తొలగిపోవాలని ఆమె సూచించారు. ఏదైనా అభద్రతకు గురైనట్లు గుర్తిస్తే తక్షణమే 100, 102 నెంబర్లకు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని సూచించారు. విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వారికి పలు సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేఖ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను, కార్మికులను బానిసలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం



**కొండపి, జనవరి 24, ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల్ని, కార్మికులను బానిసలుగా మార్చడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఉన్న 29చట్టాలను రద్దు చేసిందని దానిని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు పేర్కొన్నారు. కొండపిలో శుక్రవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దుపరచిన చట్టాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్మిక, కర్షక వేధిక పిలుపునిచ్చిందన్నారు. పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా ఇలాంటి చట్టాలు రద్దుపరచడం సరైన చర్య కాదని ఆయన అన్నారు. గతంలో వ్యవసాయ నల్లచట్టాలు రద్దుచేయాలని పెద్దఎత్తున పోరాడితే చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దొడ్డిదారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. రవాణా కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు, సంక్షేమ చట్టాని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కె విజయ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెజి మస్తాన్, జి వందనం, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**రాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త**
మండలంలోని జేపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో నేడు (శనివారం) ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ కార్య నిర్వాహణాధికారి బధ్యపురి రమేష్ తెలిపారు. ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయని అందులో భాగంగా నేడు సైతం జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ప్రతినెల రెండవ శనివారం ఆలయంలో స్వామివారి కళ్యాణ కార్యక్రమం జరుగుతుందని భక్తులు ఈ విషయం గమనించాలని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వామిని దర్శించుకుని పూజలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## నయన మనోహరంగా శ్రీ శంకర విజయం



**ఒంగోలు కల్చరల్ జనవరి 24,ప్రభాతవార్త**
ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్థానిక రంగా రాయుడు చెరువు దగ్గర పివిఆర్ మున్సిపల్ గ్రౌండ్స్ ఆవరణలో శ్రీ నళినీ ప్రియా కూచిపూడి నృత్య నికేతన్ ఆధ్వర్యంలో, యస్.వి. శివకుమారినృత్య దర్శకత్వంలో ప్రదర్శించిశ్రీ శంకర విజయం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఈ నృత్య రూపకాన్నినెమ్మాని సీతారామమూర్తి రచించగా, శాంతి, జే బాలార్క సంగీతం అందించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు సారధ్యంలో కళాకారులను ఘనంగా సన్మానించారు. కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని ప్రసాద్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారుమాట్లాడుతూ యువతలో ఉన్నత సాంస్కృతిక విలువలు ఏర్పడతాయన్నారు. ఈ నృత్య రూపకంలో జగద్గురు శంకరాచార్య స్వామి జీవితాన్ని సంపూర్ణంగా కళాకారుల ప్రదర్శించడం విశేషం. స్వామి కాలడిలో జన్మించినది మొదలు, కనకధారా స్తోత్రం చేయడం, సన్యాసం స్వీకరించడం, గోవిందపాదుల వారి శిష్యులుగా మారడం, వివిధ ప్రకరణ గ్రంథాలు, వేదాంత భాష్యాలు, స్తోత్రాలు అందించటం మొదలైనటువంటి సవివరంగా తెలిపారు. మూఢ భక్తిని ఖండించి, సనాతన ధర్మంలోని శాంతియుమైన కర్మ, జ్ఞాన సిద్ధాంతాలను ప్రబోధించి అహం బ్రహ్మాస్మి అంటూ మానవుడే మహనీయడని చాటిన జగద్గురు శంకరాచార్యుల వారిప్రభావంతో, ఆనాటి.... సమాజం ఏ విధంగా పరివర్తన చెందిందో రూపకం స్పష్టంగా తెలియజేసింది. ప్రధానంగా శంకరాచార్య స్వామి వివిధ సిద్ధాంతాలను ఖండించి, షణ్మత స్థాపన చేసి అద్వైతభేరిని భారతదేవ్యాప్తం చేసిన వైనాలను చక్కగా తెలిపారు. చివరిగా స్వామి కాశ్మీర దేశంలో సర్వజ్ఞ పీఠం అధిష్టించడం, భారతదేశానికి నాలుగు దిక్కుల పీఠాలను ఏర్పాటు చేయడం మొదలైన అంశాలను సవివరంగా ప్రస్తావించారు. శంకర విజయం నత్య ప్రదర్శన లో శంకరాచార్యులు వారి పాత్రలో హర్షిత, హేమ సాయి, శంకరాచార్యులు వారి తల్లిగా సిరివెన్నెల, శివుని రూపంలో ఫణి కుమార్, పార్వతీదేవిగా శ్రీ వర్షిని. నర్తకి గా, శిష్యులుగా, సేవకురాలుగా, తదితరులు పాల్గొన్నారు

## బాలికల రక్షణ చట్టాలపై అవగాహన



**కురిచేడు, జనవరి 24, ప్రభాతవార్త**
బాలికలందరూ తమకు గల రక్షణ చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ కురిచేడు మండల సూపర్‌వైజర్ ఆర్.నాగమణి పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలందరూ తమకు గల చట్టాల పట్ల అవగాహనతో ఉండాలని బాలికా వికాసం దేశ వికాసానికి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బాలికలను డ్రాపౌట్స్‌గా మారకుండా చూడాలని పేర్కొన్నారు. గ్రామాఆల్లో సైతం బాల్య వివాహాలు జరగకుండా చూడాలని తెలిపారు. బాలికలు కూడా తమకు చిన్న వయసులో పెళ్లి చేయాలనే ఉద్దేశం కలిగిన తల్లిదండ్రులకు నచ్చచెప్పి ఆ పెళ్లిళ్లను ఆపుకోవాలని లేకపోయినట్లయితే ఐసీడీఎస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్‌కేఫాతిమా, ప్రభావతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలను ఎదగనివ్వాలి



**తాళ్లూరు, జనవరి 24, ప్రభాతవార్త**
ఆడపిల్లల్ని ఇంట్లో నుంచే తక్కువ చేయడం జరుగుతోందని వారికి అందరితో సమానంగా ఎదిగే అవకాశమివ్వాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం తాళ్లూరులోని కేజీబీవీ, వీకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ఎదిగే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.సుబ్బయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ సుజిత, ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శేషగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవము సందర్భముగా జెండా వందనము

**దొనకొండ,జనవరి 24,ప్రభాతవార్త**
దొనకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 26 వ తేదీ ఆదివారము ఉదయము 8.30 గంటలకు 76వ గణతంత్ర దినోత్సవము సందర్భముగా జెండా వందనము జరుగును. సదరు కార్యక్రమమునకు మిమ్ములను ఆహ్వానించడమైనది.. కావున తామెల్లరు సదరు కార్యాక్రమమునకు విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

## ప్రకాశం జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు శెగ్గాం

**దొనకొండ,జనవరి 24,ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులు శెగ్గాం శ్రీనివాసులు నియోజకవర్గాల్లో పర్యటన భాగంగా తొలి సారి దర్శి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా అయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు శాలువతో సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల మాజీ బిజెపి అధ్యక్షులు రొడ్డ వెంకట్రామయ్య దొనకొండ మండల బిజెపి అధ్యక్షులు పోతురాజు వెంకట్రామయ్య బత్తుల శ్రీనివాస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు .

## చీమకుర్తి వెంకటేశ్వర్లుకి ఘన నివాళి

### - రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

### దోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



**సింగరాయకొండ,జనవరి 24,ప్రభాతవార్త**
మాజీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చీమకుర్తి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మూలగుంట పాడు మలినేని ఐటిఐ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా చీమకుర్తి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తొలుత మంత్రి స్వామి చేతుల మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు కార్యకర్త స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. చీమకుర్తి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు బైరపునేని మోహన్ రావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, వైద్య సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో అద్దంకి సీమ బ్రహ్మణ సేవా సంఘ ఆరామక్షేత్రం








**అద్దంకి , జనవరి 24 , ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలో అద్దంకి సీమ బ్రహ్మణ సేవా సంఘం ఆరామక్షేత్రం అధునీకరణ నేపద్యంలో అన్నీ హంగులతో అభివృద్ధి పథంలో వుంది. అద్దంకి పట్టణంలో 1987 సంవత్సరంలో అనాడు కొంతమంది వధాన్యులు సహయ సహకారాలతో అద్దంకి సీమ బ్రహ్మణ సేవా సంఘం ఏర్పడింది. సంఘ సభ్యులు ముందు చూపుతో బ్రహ్మణ సేవా సంఘం వారి అపరకర్మల అవసరాల నిమిత్తం అరామ క్షేత్రాన్ని శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరసా ్వమి దేవస్దాన సమీపంలో ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఈ సంఘ అధ్యక్షులుగా అగస్త్య రాజు సర్వేశ్వరరావు, యడవల్లి గోపాలకృష్ణమూర్తి, చదలవాడ నరసింహం ప్రసాద్, రావినూతల హనుమంతరావుతోపాటు పలువురు సభ్యుల కృషితో ఆరామక్షేత్ర నిర్మాణానికి అంకుర్పాణ జరిగింది. వీరికి తర్వాత కాలంలో ధర్మవరపు చలపతిరావు, వలివేటి సుబ్బారావు, పుట్టంరాజు కన్నయ్య, దీని కొరకు పోలంరాజు సీతారామాంజనేయుల స్థలం కొనుగోలుకు ఆర్థిక సహకారం అందించారు. అనాటి కార్యదర్శి పోలంరాజు వెంకటరమణరావు ఆరామక్షేత్రం నిర్మాణ దశలో కీలక పాత్ర నిర్వహించారు. ఇది ఇలా వుండగా పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షులుగా నియమింపబడిన తరువాత తన స్వంత నిధులతో పాటు దాతల సహకారంతో రెండు గదులను నిర్మించారు. ఆనాటి నుండి పేద బ్రహ్మణలకు పలు సేవా కార్యక్రమాలను, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. టంగుటూరి ప్రకాశం, మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి, పంచాంగ్నుల ఉదయ భాస్కర్‌లు అధ్యక్షులుగా వున్న సమయంలో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగాయి. ఇది ఇలా వుండగా అపరకర్మలను నిర్వహించుకొనుటకు పమిడిగంటం చంద్రశేఖర్ అధ్యక్షులుగా వున్న సమయంలో అదనపవు గదికి శ్లాబు, గ్రిల్స్, రేకుల షెడ్‌లను దాతల సహకారంతో నిర్మించారు. ధర్మవరపు శ్రావణ్ కుమార్ అధ్యక్షులుగా వున్న సమయంలో కరోనాతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో పేద బ్రహ్మణులకు ఆర్థిక, హార్ధిక సహకారాన్ని అందించారు. నిత్యావసర వస్తువులు, నగదు, అందజేశారు. అనంతరం జమ్మలమడక హనుమంతరావు అధ్యక్షులుగా ఎన్నికైన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా శ్రావణ్ కుమార్, కార్యదర్శి ఈదర శివ ప్రసాద్, కోశాధికారి ఇనుకపల్లి నాగరాజు, వామరాజు వెంకటేశ్వరరావు, లక్కరాజు చంద్రశేఖర్, ఆదిపూడి మోహనరావుల సహకారంతో ఆరామక్షేత్రం క్రింద వారండా శ్లాబ్‌ను, దానిపై ఉపరితల నిర్మాణాన్ని పూర్తిచేశారు. ధర్మవరపు చారిటీస్ సహకారంతో ఆరామక్షేత్ర కార్యాలయ గది నిర్మాణం చేశారు. జమ్మలమడక వెంకటసుబ్బారావు, వారి కుమారుల సహకారంతో ఒక గదిని, పలువురు దాతల సహకారంతో గ్రిల్స్ రూం, రేకుల షేడ్‌ను, అన్నీ వసతులతో కూడిన 6 మరుగు దొడ్లను నిర్మించారు. గాలి ఫణికుమార్ సహకారంతో సోలార్ సిస్టంను సమకూర్చారు. ఈ సంఘ ఆధ్వర్యంలో పేద విద్యార్థినీ, విద్యార్థులకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్టు, సేవాసంఘ సభ్యుల బంధు గణం సహకారంతో అనారోగ్యంతో వున్నవారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అద్దంకి ప్రాంతానికి చెంది, వివిధ ప్రాంతాలలో వుంటున్న అనేక మంది దాతల సహకారంతో ఆరామక్షేత్ర అభివృద్ధికి త్వరితగతిన అన్నీవసతులను కల్పించినట్లు తాజా మాజీఅధ్యక్షులు జమ్మలమడక హనుమంతరావుతో పాటు కార్యవర్గ సభ్యులు వెల్లడించారు. ఇది ఇలా వుండగా కొత్త కార్యవర్గం ఇటీవల బాధ్యలను చేపట్టిన నేపద్యంలో ఈ ఆరామక్షేత్రాన్ని అభివృద్ధి పరంగా మరింత ముందుకు తీసుకెళ్ళాల్సి న బాధ్యత నూతన కార్యవర్గంపై వుందని బ్రహ్మణ సేవా సంఘం సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

## రిపబ్లిక్ డే సందర్బంగా మాంస విక్రయాలు నిషేదం

### - మున్సిపల్ కమీషనర్ వెల్లడి

**అద్దంకి , జనవరి 24 , ప్రభాతవార్త**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26వ తేదిన ఆదివారం అద్దంకి పట్టణంలో అన్నీ రకాల మాంస విక్రాయలను నిషేధించినట్లు అద్దంకి మున్సిపల్ కమీషనర్ రవీంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చికెన్, మటన్, చేపలు, తదితర అమ్మకాలు నిర్వహించే నిర్వాహుకులు ఈ ప్రకటనను గుర్తించి, ఆదివారం షాపులన్నింటిని మూసివేయాలని ఆయన కోరారు.

## వృత్తి నిబద్దతతోనే కుటుంబ సమగ్రాభివృద్ది

### - ఎల్ఐసీ వినుకొండ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు



**అద్దంకి రూరల్ జనవరి 24 ప్రభాతవార్త**
వృత్తి ఏదైనప్పటికి దాన్ని నిబద్దతతో చేసినప్పుడే వృత్తిలో అభివృద్ధి తద్వారా కుటుంభ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎల్ఐసీ వినుకొండ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు.ఏజంట్ల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ రంగ జీవిత భీమా సంస్థ ఎల్ఐసీ వినుకొండ బ్రాంచిలో పలువురు సీనియర్ ఏజంట్ల సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పోటీ ప్రంచంలో అనేక సవాళ్లను ఎదుర్కొని జీవిత భీమా పట్టా పొందిన వారికి అత్యున్నత సేవలందించడంలో దేశంలో ఎల్ఐసీ అగ్రగామిగా నిలచిందన్నారు.ఏజంట్ల అసోషిఏషన్ నాయకులు మాట్లాడుతూ ఏజంట్లు తమ వృత్తిలో నిబద్దతతో పనిచేస్తూ తమ హక్కులు కాపాడుకునేందుకు ఐఖ్యతగా ఉండాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ ఏజంట్ ఒర్సు కొండలరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ శ్రీనివసారావుతో పాటు ఏజంట్ల సంఘనాయకులు రమణయ్య, హరిబాబు, కోటేవ్వరరావు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పోస్టర్స్ బుక్స్ ఆవిష్కరించిన ఎంపీడీఓ



**వెలిగండ్ల, జనవరి 24, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన వెలిగండ్ల వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్స్ బుక్స్ ఆవిష్కరణకార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలంలో చదువు రాని డ్వాక్రా మహిళలకు ఉచితంగా విద్యను నేర్పించడమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని చదువు రాని డ్వాక్రా మహిళలు చదువు నేర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన బుక్స్‌ని పోస్టర్స్‌ని ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ మహబూబ్‌భాషా, వెలుగు ఏపీఎం జీవరత్నం, ఉల్లాస్‌ఫోగ్రాం సూపర్‌వైజర్‌గాయంవెంకటరెడ్డి, వెలుగు సీసీలుఅచ్చయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డువానిపాలెంలో అగ్ని ప్రమాదం

### - 10 లక్షల ఆస్తి నష్టం








**కొరిశపాడు , జనవరి 24 , ప్రభాతవార్త**
మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10లక్షల ఆస్తి నష్టం జరిగింది. గ్రామంలోని చింతం వెంకటస్వామి గృహంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వలన జరిగిన ఈ ప్రమాదంలో గృహంలోని వస్తువులు అన్నీ దగ్ధమైయ్యాయి. అద్దంకి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో అగ్నిమాపక శకటం ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను ఆదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే మంటలలో గృహం దగ్ధమైయింది. ఈ సంఘటనలో సుమారు 10లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా. ఇది ఇలా వుండగా కుటుంబ యజమాని చింతం వెంకటస్వామికి నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి, వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఇంటికి తాళం వేసి, కుటుంబసభ్యులందరూ ఆసుపత్రి వద్దనే వున్న నేపద్యంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**బల్లికురవ, జనవరి 24, ప్రభాతవార్త**
జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సంతమాగులూరు ఐసీడీఎస్, ఎంవీఫౌండేషన్ సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహాశీల్దార్ రవినాయక్ మాట్లాడుతూ స్త్రీ ఆదిశక్తిగా, చదువుల తల్లిగా, అన్నపూర్ణగా, పేర్కొనే భారతీయ సంప్రదాయంలో కుటుంబ భారాన్ని మోస్తూ అన్ని తానై వ్యవహారిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు. బాలిక సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, అన్ని రంగాలలోనూ మరింత అగ్రభాగాన నిలవాలన్నారు. ఎంపీడీఓ కుసుమకుమారి మాట్లాడుతూ గత పరిస్థితులకు భిన్నంగా సంక్షేమం, విద్య, వైద్య సదుపాయాలు అందుకుంటూ నేడు అనేక సవాళ్లను, బాలికలు అధిగమించగలుగుతున్నారంటే వారిలో పెరిగిన ఆత్మస్థైర్యాన్ని అభినందించక తప్పదు అన్నారు. బాలికలకు మరింత సాధికారిత కల్పించడం, వారిని రక్షించడం ప్రధాన అంశాలుగా జాతీయ బాలికా దినోత్సవం 2008 సంవత్సరం నుండి మన దేశం నిర్వహిస్తుందన్నారు. ఫలితంగా విద్య, పౌష్టికాహారం ఆరోగ్యం వంటి రంగాలలో అసమానతలను తగ్గించుకోగలిగేమన్నారు. డిప్యూటీ తహశీల్దార్ ప్రహర్ష మాట్లాడుతూ భేటీ బచావో, బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, బాలికా సమృద్ధి యోజన, లాడ్లి పథకం, మాధ్యమిక విద్య కోసం బాలికలకు జాతీయ ప్రోత్సాహకాలు వంటి పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చి బాలికల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.లింగ నిష్పత్తి అంతరాన్ని తగ్గించటం, పోషకాహారం, బాలికల హక్కులు గురించి గ్రామీణ ప్రాంతాలు మరింత చైతన్యవంతం కావాలన్నారు. ఈ సందర్భంగి జరిగిన కార్యక్రమానికి సీడీపీఓ సుధ అధ్యక్షత వహించగా,ఫౌండేషన్ ప్రతినిధి హరిహరరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవ అవగాహన ర్యాలీ



**చిన్నగంజాం, జనవరి 24, ప్రభాతవార్త**
జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా సంతరావూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంతరావూరు మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు వైద్యాధికారి డాక్టర్ కే.కీర్తి సరోజ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థుల తో జాతీయ బాలికా దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.కీర్తి సరోజ్ మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని క్రీడల్లోనూ చదువులోనూ రక్షణ రంగాల్లో ఎవరికి తీసిపోకుండా ఉండాలని బాల్య వివాహాలకు తలవంచక కనీస వివాహ వయస్సును పాటించాలని తెలిపారు. పోషకాహార లోపం, అధిక నిరక్షరాస్యత, పేదరికం, శిశు మరణాలపై పోరాడేందుకు గర్భిణీ స్త్రీలందరికి ప్రసవానంతరం సంరక్షణ అవసరమని, బాఇకలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ యు.వెంకటరమణ, హెచ్ఎం సత్యనందం, ఏఎన్ఎం శాంతకుమారి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**మద్దిపాడు, జనవరి 24, ప్రభాతవార్త**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ తెల్లదొరల పాలనకు ఎదురొడ్డి ఆనాటి బ్రిటీష్ సామ్రాజ్య నేతల్లో గుండెల్లో వణుకు పట్టించిన ధీరుడు స్వతంత్ర సమరయోధుడు ప్రపంచంలో జయంతి వర్ధంతి రెండు ఉంటాయని, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు మాత్రమే జయంతి వేడుకలు జరుగుతాయని కడియాల యానాదయ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, సన్రైస్ ఫౌండేషన్ వారి సహకారంతో స్వామి వివేకానంద జయంతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి ప్రపంచ యువజన దినోత్సవ సందర్భంగా మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు కబాడ్డీ, వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన సమావేశం నందు పలువురు ఉపాధ్యాయులు, ఆయా సంస్థల అధికారులు స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను, వారు దేశానికి చేసినటువంటి సేవ, సమాజ శ్రేయస్సు కోసం వారి ఇచ్చినటువంటి సందేశాన్ని వివరించడం జరిగింది. ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్రం తరుపున నిర్వాహకులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం పవన్నా, ప్రకాశం జిల్లా కబాడ్డీ అసోసియేషన్ కోశాధికారి దాసరి రమేషన, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖాధికారులు ఎంవీఆర్ ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు, కళాశాల పీడీ ఆదినారాయణ, పాఠశాల పీడీ సౌజన్య సన్రైస్ ఫౌండేషన్‌మెంబరు కిషోర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే చైతన్యం - ఎంపీడీఓ నాసర్‌రెడ్డి



**పెద్దదోర్నాల, జనవరి 24, ప్రభాతవార్త**
చదువు ద్వారానే చైతన్యం కలుగుతుందని పెద్దదోర్నాల ఎంపీడీఓ నాసర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం వెలుగు ఏపీఎం దర్శనం పోలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీడీఓ నాసర్‌రెడ్డి మాట్లాడుతూ చదువు మూడో నేత్రమని, అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి చెందడంతో పాటు సమాజ చైతన్యం చదువు ద్వారానే కలుగుతుందని వివరించారు. వెలుగు ఏరియా కోఆర్డినేటర్ డి.దానం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యతను సాధించాలన్నారు. వయోజన విద్య సూపర్‌వైజర్ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉల్లాస్ ఫోగ్రాం గురించి మహిళలకు వివరించారు. ఎడవల్లి, రామచంద్ర కోట పంచాయతీలకు సంబంధించి విద్య స్వచ్ఛంద కార్యకర్తలకు పుస్తకాలు, పెన్నిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. దోర్నాల మండల వాలంటీర్లు, అకౌంటెంట్, మండల ఓబీ మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం



**మద్దిపాడు, జనవరి 24, ప్రభాతవార్త**
బాలికలు వారి హక్కులు, విద్య, శ్రేయస్సు గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ శిరీష చందన బాలికలకు సూచించారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించు కుని మద్దిపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ శిరీష చందన పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో బాలికలహక్కులు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి జాతీయ బాలికా దినోత్సవం ప్రతి ఏటా జనవరి 24వ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జరుపుతున్నాయని, ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, విద్య, శ్రేయస్సు గురించి అవగాహన పెంచడానికి,సమాజంలో లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి వీలుగా దీన్ని నిర్వహి స్తుంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి కోటిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీహెచ్ రజిత కుమారి,హెల్త్ సూపర్‌వైజర్స్ కే.బాలకోటయ్య, కే.సీతమ్మ,ఏ.నాగరాజి,పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ నందు రికార్డులు - గ్రామాల్లో సర్వే పరిశీలన



**మద్దిపాడు, జనవరి 24, ప్రభాతవార్త**
మండల పరిధిలో ఆయా గ్రామాల్లో నిర్వహించే హెల్త్ సర్వేను, ఈనెల 20 నుండి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించే కుష్టి వ్యాధి సర్వేను ప్రతి ఇంటిని ప్రతి ఒక్కరిని తప్పకుండా స్క్రీనింగ్ చేసి వారికి ఎలాంటి జబ్బులు ఉన్నాయన్న విషయాన్ని ఆన్‌లైన్‌లో అప్‌డేట్‌చేయాలని వైద్య సిబ్బందికి జిల్లా ఫోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ టి.వాణిశ్రీ సూచించారు. శుక్రవారం నాడు స్థానిక పీహెచ్‌సీని సందర్శించి మండలంలో జరుగుతున్న నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, కుష్టి వ్యాధిపై వైద్యవిభాగం, రాష్ట్రీయ బాల్ స్వస్థకార్యక్రమం, పునరుత్పత్తి, చిన్నారుల ఆరోగ్య పర్యవేక్షణ కార్యక్రమం గురించి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న కార్యక్రమాల రికార్డ్స్ ను పరిశీలించారు. మద్దిపాడు మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్థానిక వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న ఎన్‌సీడీ, ఎల్సీడీసీ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా ఈ సర్వేలను చేపట్టాయని రానున్న కాలంలో ఈ సర్వే ఆధారంగా ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సలు మందులు అందజేయనున్నట్లు ఆమె తలెఇపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.శ్రీవాణి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు తలపెట్టిన కుష్టి వ్యాధి సర్వేకి సంబంధించి ప్రతి ఇంటిని ప్రతి ఒక్కరిని తప్పకుండా స్క్రీనింగ్ చేసి వారికి ఎలాంటి జబ్బులు ఉన్నాయన్న విషయాన్ని ఆన్‌లైన్ అప్‌డేట్ చేయాలన్నారు. 100 శాతం సర్వే నిర్వహించి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మలేరియా అధికారి శ్రవణ్ కుమార్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఆనంద మోహన్, డాక్టర్ శిరీష చంద్ర, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీహెచ్ రజిత కుమారి, హెల్త్ సూపర్‌వైజర్స్ కే.బాల కోటయ్య, కే.సీతమ్మ, ఏ.నాగరాజు, హెల్త్ సెక్రటరీ శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

**సంతమాగులూరు, జనవరి 24, ప్రభాతవార్త**
మండలంలోని ఏల్చూరు గ్రామం సచివాలయం-2 లో శనివారం డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ చెంచిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏల్చూరు గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరం అయిన వారికి ఉచితంగా ఆరోగ్య శ్రీ ద్వారా కంటి ఆపరేషన్‌లు చేసి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## కన్వర్షన్ భూమి పరిశీలన



**మద్దిపాడు, జనవరి 24, ప్రభాతవార్త**
రియల్ ఎస్టేట్ వెంచర్లు తప్పనిసరిగా కన్వెర్షన్ చేయించుకున్న తర్వాత మాత్రమే అభివృద్ధి, అమ్మకాలు జరపాలని ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మద్దిపాడు జాతీయ రహదారికి దగ్గరలో ఓ ప్రైవేటు రియల్ ఎస్టేట్ వెంచర్ ను ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న తనిఖీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఐకాన్ రియల్ ఎస్టేట్ వెంచర్స్ వారు ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకోగా సదరు భూమిని ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న స్థానిక రెవెన్యూ సిబ్బందితో కలిసి సందర్శించారు. వీరి వెంట మండల తహశీల్దార్ ఎం.సుజన్ కుమార్, మండల సర్వేయర్ అంజనీదేవి, ఆర్ఐ రమణయ్య, గ్రామ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.


## మహాకూటమిది మహామాయ

### - హామీల అమలు కోసం పోరాటం చేస్తాం



**బల్లికురవ, జనవరి 24, ప్రభాతవార్త**
ప్రజా సమస్యలపై అధికార పార్టీ విధానాలను ఎండగడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా సమిష్టిగా పోరాడుదామని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దేవినేని కృష్ణబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కొనిదెన గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాలికలకు ఎంతో భరోసా కల్పించిందన్నారు. నేడు మహాకూటమి ప్రభుత్వం బాలికా దినోత్సవం జరుపుకుంటున్న నేటి రోజుల్లో సైతం ఆడ పిల్లల కోసం ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేకపోవడం విడ్డూరమన్నారు. తల్లికి వందనం పథకం ఏమైందన్నారు. బాలికల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు మంగళం పాడుతూ, తాము ప్రకటించిన పథకాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. మహాకూటమి ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయడంలో విఫలమైందని, వారు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తాము గ్రామ స్థాయి నుండి కార్యకర్తలను చైతన్య పరుస్తూ పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, గత ప్రభుత్వం అమలు చేసిన మరికొన్ని పథకాలను అమలు చేయడం మినహా, మహాకూటమి ప్రభుత్వం బాలికల అభివృద్ధి కోసం కొత్తగా ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. ఇంట్లో పిల్లలు ఎంత మంది ఉన్నా అంత మందికి రూ.15వేలు తల్లికి వందనం వేస్తామని ప్రకటించి, ఇప్పుడు చేతులెత్తేసిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల హామీల పథకాలు అంతులేకుండా ఉన్నాయన్నారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నాగ సాధువులు



**బల్లికురవ, జనవరి 24, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ పరిధిలోని రామకూరు గ్రామంలో వేంచేసి ఉన్న అత్యంత పురాతనమైన రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం నాగ సాధువులు దర్శించుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్‌లో జనవరి 13నుండి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా కొనసాగుతుంది.ఈ కుంభ మేళాలలో నాగ సాధువులు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగానే వారు దేశంలోని అత్యంత పురాతనమైన శివాలయాలను దర్శించుకుంటూ ముందుకు పోతున్నారు. నాగ సాధువుల ఆలయాల సందర్శన కార్యక్రమంలో భాగంగానే రామకూరులోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పూజారి స్వాగతం పలికారు.

## నిజాయితీకి మారు పేరు డీజీపీ తిరుమలరావు

### - పోలీసు శాఖలో అత్యున్నత స్థానానికి ఎదిగారు - వన్నె తెచ్చిన వ్యక్తి తిరుమలరావు

### - కారంచేడు సన్మాన సభలో ఎమ్మెల్యే ఏలూరి




**మార్టూరు, జనవరి 24, ప్రభాతవార్త**
విధి నిర్వహణలో నిబద్ధత కార్య దక్షత, నిజాయితీకి మారు పేరు డీజీపీ ద్వారకా తిరుమలరావు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కారంచేడులో ద్వారకా తిరుమలరావు సన్మాన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. పోలీసు శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తి తిరుమలరావు అని కొనియాడారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ పనిచేశారని గుర్తు చేశారు. ప్రజా రక్షణ ధ్యేయంగా పోలీసు శాఖను అనుక్షణం అప్రమత్తం చేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించాలని కొనియాడారు. ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజలకువిశేష సేవ అందించిన ద్వారకా తిరుమలరావు అత్యున్నత స్థానానికి ఎదిగారన్నారు. ద్వారకా తిరుమలరావు జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ద్వారకా తిరుమలరావును గజమాలతో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, గుంటూరు రేంజ్ ఐడీ శ్రేష్ట త్రిపాటి బాపట్ల ఎస్పీ తుషార్ డూడి, సీఐలు రమణయ్య, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తిరుమలశెటిన శ్రీహరి, పొద వీరయ్య, షేక్ శంషుద్దీన్, తాటి నాగేశ్వరరావు, రంగయ్య, నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామ సభలో రైతులకు అవగాహన కల్పించిన ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి



**హనుమంతునిపాడు, జనవరి 24, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వీరరామపురం గ్రామంలో శుక్రవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్‌రెడ్డి పాల్గొని రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి, సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణ చైతన్య, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు జేమ్స్, కాశయ్య, గ్రామ సర్వేయర్లు బ్రహ్మం, కాశిరెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణయ్య, లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దర్శి ఏజీపీగా ముప్పరాజు రవీంద్రబాబు



**దర్శి, జనవరి 24, ప్రభాతవార్త**

దర్శి కోర్టు నందు విధులు నిర్వహిస్తున్న దర్శి మండల వీరాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది ముప్పరాజు రవీంద్రబాబుని ప్రభుత్వ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించడం జరిగింది. దర్శిలోని సీనియర్, జూనియర్ రెండు కోర్టులలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఆయన ఏజీపీగా బాధ్యతలు చేపట్టారు. ఏజీపీగా నియమించబడిన అడ్వకేట్ ముప్పరాజు రవీంద్రబాబుని పలువురు న్యాయవాదులు, దర్శి ప్రజలు వీరాయపాలెం గ్రామ ప్రజలు అభినందించారు. అదే విధంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏజీపీగా మూడు సంవత్సరాలు ఆయన బాధ్యతలు నిర్వహిస్తారు. సమాజంలో సేవాగుణం కలిగిన వ్యక్తిని ఏజీపీగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఆటోలలో ప్రయాణిస్తున్న కూలీలకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎంవీఐ రవికుమార్



**దర్శి, జనవరి 24, ప్రభాతవార్త**

పరిమితికి మించి కూలీలతో ప్రయాణిస్తున్న ఆటోలు నడిపేవారిపై చర్యలు తీసుకుంటామని దర్శి మోటారు వెహికల్ తనిఖీ అధికారి పి.రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పరిమితి నుంచి ఆటోలలో ప్రయాణికులు ఎక్కించుకోరాదని అతి వేగంగా వాహనాలు నడపరాదని సూచించారు. వెనుక వైపు డోర్ ఓపెన్ చేయకూడదు, డ్రైవర్ ఇరువైపులా ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## తప్పిపోయిన కృష్ణాపురం గ్రామ వాసి సురేష్



**దర్శి, జనవరి 24, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బేల్దారి మేస్త్రీ గుత్తి సురేష్(40) అనే వ్యక్తి ఇంటి నుండి బేల్దారి పని నిమిత్తం విజయవాడకు వెళ్లి జనవరి 6వ తేదీ నుండి అప్పటి నుండి ఇప్పటి వరకు కనపడటం లేదు. సురేష్ అనే వ్యక్తికి ఒక భార్య, నలుగురు పిల్లలు కలరు. కావున దయవుంచి అతని ఆచూకీ తెలిసినట్లయితే వెంటనే వారి భార్య నాగమ్మకి బంధుమిత్రులకు తెలియ జేయాలని వారు కోరారు. 7032031354, 9573758628 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## వెంకటాపురం హైస్కూల్‌లో ఘనంగా బాలికా దినోత్సవం



**దర్శి, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పువెంకటాపురం హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవం ను సీడీపీఓ సీహెచ్ భారతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ కిశోరి బాలికలకు బాలల హక్కులు గురించి, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కే.అనురాధ, ఆర్.అనందలత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సేవ్ గర్ల్స్ చైల్డ్ కార్యక్రమం



**ముండ్లమూరు, జనవరి 24, ప్రభాతవార్త**

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ముండ్లమూరు కేజీబీవీ నందు సేవ్ గర్ల్స్ చైల్డ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా, బాలికల చట్టాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వరరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజ్ సునీత, ఎంఎస్‌కే శాంతిప్రియ, ఏఎన్ఎం ప్రభావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు**



**పామూరు, జనవరి 24, ప్రభాతవార్త**

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక కేజీబీవీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ కే.స్వఛ్ఛ అధ్యక్షతన స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికలు చదువు భవిష్యత్తుకు వెలుగు అని విద్యార్థులు సరోజిని నాయుడు సావిత్రిబాయి పూలేలను ఆదర్శం గా తీసుకోవాలన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. బాలికల అభివృద్ధి చంద్రబాబునాయుడు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నెం రమణయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు, షేక్ రమీజా, టి.అమల, డి.భాగ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జంగి ఆన్‌లైన్ ఫుడ్ డెలివరి సర్వీస్ యాప్‌ను ప్రారంభించిన డాక్టర్ రాజకుమార్



**చీరాల టౌన్,జనవరి 24, ప్రభాతవార్త**

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరి సర్వీస్ యాప్‌ను జంగి చీరాల నియోజకవర్గంలో స్థానిక పాప రాజుతోటలోని భావనమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజకుమార్, ఫౌండర్ అండ్ సీఈఓ కే.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ జంగి ఫుడ్ డెలివరి యాప్ ఏర్పాటు చేసి అన్ని సిటీలలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇక్కడ ఈ యాప్ ద్వారా చీరాల పట్టణంలోని అన్ని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇదే స్ఫూర్తి తో ప్రతి మండలంలో కూడా ఈ ఫుడ్ డెలివరి యాప్‌ని నిర్వహిస్తామని ఆయన అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ ఇప్పుడున్న బిజీ లైఫ్ లో ఈ ఫుడ్ డెలివరి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్‌ని చీరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాప్ మేనేజర్ డి.భారతి, కే.కళ్యాణ్, ప్రొడెక్షన్ మేనేజర్ కొండా రవి, చీరాల సాస్ అధినేత పటిబెటి వంశీ, చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులు బట్ట మోహనరావు, తుపాకుల నాగేశ్వరరావు, ఎర్రం మమత, ఎర్ర సుమన్, డెలివరి బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

దావా సమను

# నాడు ఐటీ..నేడు పునరుత్పాదక విద్యుత్

**- చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం - సిద్దార్థ సేవలు మరింత విస్తరించాలి**

**- రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**బల్లికురవ, జనవరి 24, ప్రభాతవార్త**

ప్రపంచపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకుని అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి దార్శనికత ఉన్న నేత అవసరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. విజయవాడలోని వీఆర్ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ 2025లో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఐటీ అభివృద్ధి విధానాల వలనే.. వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు చెందిన ఎంతో మంది, ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఐటీ రంగంలో నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. లక్షలాది మంది తెలుగువారికి గౌరవం తీసుకొచ్చింది ఐటీ రంగ ఉద్యోగాలే అని అన్నారు. వ్యవసాయ రంగంలో అప్పుడప్పుడు వచ్చే ఒడిదుడు కులను ఎదుర్కొనేందుకు గ్రామీణ యువత కూడా ఐటీ రంగంలో కుటుంబానికో ఉద్యోగం సాధించాలని రెండు దశాబ్దాలకు ముందే పిలుపునిచ్చిన నేత చంద్రబాబు అన్నారు. ముందు చూపుతో ఆయన చెప్పిన మాటలను కొందరు వ్యవసాయం దండగ అంటూ వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేశారన్నారు. గతంలో ఏ విధంగా ఐటీ ప్రాధాన్యతను గుర్తించి అభివృద్ధి చేశారో ఇప్పుడు పునరుత్పాదక విద్యుత్ ప్రాధాన్యతను గుర్తించి అదే విధంగా అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెరిగితే ఆంధ్రప్రదేశ్ ఆదాయ పెరగంతో పాటు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అంతే కాకుండా కాలుష్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుం దని స్పష్టం చేశారు. విద్యార్ది దశ నుంచి ఉత్తమ పరిశోధనలతో అవకాశాలను అందిపుచ్చుకుని ఎంతో మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామిక వేత్తలుగా యువత మారాలని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.


## వాణిజ్య విభాగ అధ్యక్షుడిగా తడికమళ్ళ వెంకటేశ్వరరావు



**కనిగిరి, జనవరి 24, ప్రభాతవార్త**

వైసీపీ కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నేత తడికమళ్ళ వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్, ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డికి ధన్య వాదాలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.


## బస్‌స్టాప్‌లో ప్రయాణికులకు మెరుగైన వసతులు: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, జనవరి 24, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్‌లోని ప్రయాణికులకు బస్ స్టాప్‌లో మెరుగైన వసతులు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరిలోని అన్ని ప్రాంతాలను ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లే సర్వాంగ సుందరతకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరి గోడల శుభ్రత, రంగులు వేయడం ద్వారా ప్రజలకు ఆకర్షణీయమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం గొప్ప ముందడుగు. ఇలాంటి పనులు పట్టణ సుందరతను మాత్రమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను కూడా మెరుగు పరుస్తాయని ఆయన అన్నారు. బస్సుస్టాప్ మెరుగుదల, విద్యుత్ దీపాలు, ఫ్యాన్ల అమరిక వంటి చర్యలు ప్రయాణికుల సౌలభ్యానికి దోహదం చేస్తాయి. ఇదే విధంగా ప్రజల సహకారం కోరడం కూడా సముచితం, శుభ్రం పట్ల ప్రజల చైతన్యం పెరిగితే,పట్టణ అభివృద్ధి మరింతవేగంగా జరుగుతుంది. స్థానిక ప్రతినిధులు ప్రజల సహకారం ఎంతైనా అవసరమన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు



**వేటపాలెం, జనవరి 24, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి సభాధ్యక్షత వహించారు. పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మీ ప్రసాద్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి ప్రసంగిస్తూ ఈ వెనుకబడిన ప్రాంతంలో ఉన్నటువంటి బాలికల విద్యాభివృద్ధికి సంఘం చేస్తున్నటువంటి కృషి ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థినీలకు సంఘం ద్వారా వారిలోవిద్యాభివృద్ధికి ఇస్తున్నటువంటి సహకారం గొప్పదన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులలో లింగ వివక్ష అనేది లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని వారిలో విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలు విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం అభివృద్దే కాకుండా, కుటుంబ ఆర్థిక స్థితిగతులు కూడా మార్పు చెంది అభివృద్ధి బాటలోకి నడవడానికి దోహదకారులు అవుతారని అన్నారు. సాంబశివరావు మాట్లాడుతూ బాలికల అభివృద్ధికి ప్రాథమిక విద్య ప్రధానం అని అన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం ఏర్పాటు అనేది ప్రధానమైన అంశం అన్నారు. బాలికలలో మనోవికాసం, చైతన్యం, విద్యాభివృద్ధికి కంకణం కట్టుకున్న సభ్యురాలు, పాఠశాల ఉపాధ్యాయని నార్ని శివపార్వతిని ఈ సందర్భంగా సత్కరించి వారికి కోలాట సంబంధిత భజన తాళములు అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, పత్తి శరత్‌బాబు, నాగాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీహరి, బుజ్జమ్మ, ఎస్ఎంసీ అధ్యక్షులు మల్లేశ్వర రావు, సభ్యులు హరి, సునీత పాల్గొన్నారు.


# పేదలపట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం టీడీపీ :మంత్రి డోలా

**చీరాల, జనవరి 24, ప్రభాతవార్త**

పేదల పట్ల చిత్తశుద్ధి కలిగి పని చేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆ దిశగా వారిని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం బాపట్లలోని దివ్యాంగుల వసతి గృహాన్ని పరిశీలించి అనంతరం చీరాల పట్టణం ఉడ్ నగర్‌లోని బాలికల వసతి గృహం, ఆనంద నిలయంను ఆయన చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థుల గదులను, భోజన శాలను వంటగదిని, మరుగుదొడ్లను, క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకొంటూ రోజుకు రెండు పూటల



విద్యార్థులు స్నానాలు చేస్తూ ఆరోగ్యకరంగా ఉండాలని కోరారు. వసతి గృహంలో పలు చోట్ల లైట్లు లేకపోవడంతో వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు చేసిన పాపాలను తమ ప్రభుత్వం వచ్చి కడుగుతోందని అన్నారు. టీడీపీ ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తూ పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ వారికి అండగా ఉందన్నారు. బాలికల వసతి గృహానికి సంబంధించి భవనం ఆధునీకరణకు, హాస్టల్ అభివృద్ధికి రూ.37లక్షల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. త్వరలోనే భవనాన్ని మరమ్మత్తులు చేయించి విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా వేడి నీళ్ల కూడా అందించేలా సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు అందిస్తాం అన్న హామీను అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా నోటు పుస్తకాలు అదనంగా కావాలని కోరడంతో వారికి ఆ పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా చీరాల ఎల్‌బీఎస్ నగర్‌లో శిధిలావస్థలో ఉన్న హాస్టల్‌ను త్వరలోనే తొలగించి భవిష్యత్తు కార్యచరణ చేపడతామని అన్నారు. అనంతరం విద్యార్థులో కలిసి ఆయన భోజనంచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. విద్యార్థులందరూ వారికి ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.



అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి వారితో గ్రూప్ ఫోటోలు దిగారు. చీరాల వచ్చిన మంత్రి డోలాకు టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, గోపికృష్ణ, చిన్న గంజాం తహశీల్దార్ ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, పలువురు పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 9831200669, E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 10-02-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 09-02-2025, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ పిఎస్‌వి గ్రానైట్స్, (అకౌంట్ నెం.1353108700000024, 135310IB00000013) ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కాజా అశోక్ రెడ్డి, సర్వే నెం.160-2, నాగరాజుపల్లి టు శాంతి నగర్ రోడ్డు, కొణిదెన, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523301. శ్రీ కాజా అశోక్ రెడ్డి, ఇ.నెం.3-112, ఆంజనేయులు స్వామి గుడి, కొప్పోలు రూరల్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523286. బ్రాంచ్ ఆఫీస్:135310-ఒంగోలు. డిమాండ్ నోటీసు తేది.01-02-2024,ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది.31.12.2024 నాటికి బకాయి రూ.72,59,661.40 పై. (అక్షరాల డెబ్బై రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయల నలభై పైసలు మాత్రమే) + తేది.01-01-2025 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 23-04-2024.

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| ఎమ్‌ఒడి నెం.4523/2021, తేది.31.03.2021తో గల రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.425/2013, తేది.04.03.2013 ప్రకారం శ్రీ కాజా అశోక రెడ్డి గారి పేరున గల ఆస్తి: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం.265/3బి వద్ద ఎ.0.42 సెంట్లు లేదా 2032.80 చ॥గ॥ల విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి మరియు షెడ్ (మెస్సర్స్ అశోక గ్రానైట్స్) యావత్తు ఆస్తి శ్రీ కాజా అశోక రెడ్డి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : కాజా కృష్ణారెడ్డి మరియు కాజా సుబ్బారెడ్డి గార్ల భూమి, దక్షిణం : తనిపర్తి రాఘవరెడ్డి, గోగినేని వెంకటరెడ్డి గార్ల భూమి, పడమర : కాజా శేషిరెడ్డి గారి భూమి, ఉత్తరం : రోడ్డు. | రూ. 39.60 లక్షలు | రూ. 3.96 లక్షలు |

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధికృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.
5. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.10.02.2025న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
6. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 24-01-2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (చర/ స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఎస్ఆర్ గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ ఇనకొల్లు రవి కుమార్ రెడ్డి, రిజిష్టర్డు ఆఫీస్ : సర్వే నెం.160-2డి, నాగరాజుపల్లి నుండి కొనిదెన, డొంక రోడ్డు, కొనిదెన, బల్లికురవ, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523301. ...



పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (చర / స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ శ్రీ బాలాజీ గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి, సర్వే నెం.30/8, వేమవరం గ్రామం, బల్లికురవ, ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ - 523301. 2. శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి (ప్రొప్రయిటర్), భర్త : శ్రీ గద్దె శివ రామకృష్ణ, డి.నెం. 5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522616. 3. శ్రీ గద్దె శివ రామకృష్ణ (హామీదారు), తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522616. (అకౌంట్ నెం.019500IB00010124) వారు తేది.30-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.36,77,195.56 పై (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల నూట తొంభై ఐదు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + తేది.31.10.2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.05-11-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.23-01-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది. 30-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.36,77,195.56 పై (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల నూట తొంభై ఐదు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + తేది.31.10.2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500) వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

సెక్యూరిటీల వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ : (హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు): బ్యాంక్ ఫైనాన్స్ ద్వారా నిర్మించిన/ఇన్‌స్టాల్ చేసిన మెషినరీలు, భవనములతో గల నిర్మాణాలు మరియు సమాన తనఖాలో గల సదరు భూమి నందు నిర్మించిన ప్రతిపాదిత యూనిట్ యావత్తు ఆస్తి.

కొల్లేటరల్ సెక్యూరిటీ : (తనఖాలోని స్థిరాస్తులు): ఆస్తి నెం.1: శ్రీ గద్దె శివరామ కృష్ణ గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.5264/2018, తేది.06.08.2018 ప్రకారం): ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, బల్లికురవ మండలం, వేమవరం గ్రామ పంచాయితీ ఏరియా, వేమవరం గ్రామం, వేమవరం గ్రామ డి.నెం.30-8తో గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : అమ్మకందారుల నుండి గద్దె శివరామ కృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి, దక్షిణం : సర్కార్ డొంక, పడమర : గోరంట్ల వెంకటేశ్వర్లు గారి భూమి, ఉత్తరం : గోరంట్ల పేరయ్య గారి భూమి.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.50 సెంట్లు భూమి, కన్వెర్షన్ తరువాత ప్రస్తుతమున్న విస్తీర్ణం 2450 చ॥గ॥ల స్థలం.

ఆస్తి నెం.2: శ్రీ గద్దె శివరామ కృష్ణ గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.5265/2018, తేది.06.08.2018 ప్రకారం): ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, బల్లికురవ మండలం, వేమవరం గ్రామ పంచాయితీ ఏరియా, వేమవరం గ్రామం, వేమవరం గ్రామ డి.నెం.30-8తో గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : కన్నెబోయిన జోత్న గారి భూమి, దక్షిణం : సర్కార్ డొంక, పడమర : అమ్మకందారుల నుండి గద్దె శివ రామకృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి, ఉత్తరం : గోరంట్ల పేరయ్య గారి భూమి.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.44 సెంట్లు భూమి, కన్వెర్షన్ తరువాత ప్రస్తుతమున్న విస్తీర్ణం 2129.6 చ॥గ॥ల స్థలం.

ఆస్తి నెం.3: శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.7948/2018, తేది.19.11.2018 ప్రకారం): గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 1వ బ్లాక్, కృష్ణా రెడ్డి నగర్ & ఎన్.టి.ఆర్. కాలనీ, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం.114, సమీప డోర్ నెం.1-902, చిలకలూరిపేట మున్సిపాలిటీ ఆమోదపు ప్లాన్ ఎల్.పి.నెం.55/96/జి1 ప్రకారం ప్లాట్ నెం.6తో 267.77 చ॥గ॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.22 లోని స్థలం - 13.10 మీ॥లు, దక్షిణం : 33' వెడల్పు రోడ్డు - 18.20 మీ॥లు, పడమర : 40' వెడల్పు రోడ్డు - 13.10 మీ॥లు, ఉత్తరం : కొనుగోలుదారునికి అమ్మకందారులు అమ్మిన ప్లాట్ నెం.7 స్థలం - 16.00 మీ॥లు.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 267.77 చ॥గ॥లు లేదా 223.85 చ॥మీ॥ల ఖాళీ స్థలం (చిలకలూరిపేట మున్సిపాలిటీ ద్వారా ఆమోదం పొందిన ఎల్.పి.నెం.55/96/జి1 ప్రకారం గల ప్లాట్ నెం.6)
...

25-1Pg5.qxd:25-1Pg5.qxd 01/01/01 9:21 AM Page 1



## వక్ఫ్ జెపిసి సమావేశంలో నిరసన

# పదిమంది విపక్ష ఎంపిల సస్పెన్షన్



**న్యూఢిల్లీ, జనవరి 24:** వక్ఫ్‌బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానెల్‌లో పది మంది విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. వీరిలో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు అనేక సవరణలు సూచిస్తోందని, వక్ఫ్‌బోర్డుల పనితీరును కూడా మార్చివేస్తోందని, ముస్లిమేతర వ్యక్తులు, కనీసం ఇద్దరు మహిళాసభ్యులను నియమించాలన్న అంశంపై మైనార్టీ ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకించారు. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ, మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసి, డిఎంకె ఎ రాజాలను జెపిసి కమిటీనుంచి ఒకరోజు సస్పెండ్‌చేస్తుననట్లు కమిటీ ఛైర్మన్ ఆదేశించారు. 1955 నాటి వక్ఫ్ చట్టంలోని 44 సెక్షన్లకు అనేక మార్పులను ప్రతిపాదించడాన్ని వీరు వ్యతిరేకించడంతో సస్పెండ్‌చేసారు. జెపిసి శుక్రవారం విచారణ సమయంలో ప్యానెల్ సభ్యులమధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విపక్ష ఎంపిలు సమావేశం ప్రొసీడింగ్స్‌పై తీవ్రనిరసన వ్యక్తం చేస్తూ నినాదాలుచేసారు. తమకు ఈ బిల్లు అధ్యయనం చేసేందుకు తగినంత సమయం ఇవ్వలేదని వాదించారు. జమ్ముకాశ్మీర్ మతపెద్ద మీర్వాయిజ్ ఉమర్‌ఫరూక్ తన వాదనలు వినిపిస్తున్న సమయంలోనే జెపిసి ముందు ఈనిరసనలు జరిగాయి. అధికారంలో ఉన్న బిజెపి సభ్యుల వైఖరి పట్ల విపక్ష ఎంపిలు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ వారిపై ఆరోపణలుచేసారు. హడావిడిగా ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కారణం వచ్చేనెలలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు ఉండటమేనని విపక్ష ఎంపిలు వాదించారు. కొద్దిసేపు వాయిదాపడిన తర్వాత కూడా మళ్లీ అదేపరిస్థితి కొనసాగింది. మీర్వాయిజ్ ఆధ్వర్యంలోని ప్రతినిది బృందంమళ్లీ ప్యానెల్‌ముందుకు వచ్చింది. అయినా కూడా నిరసనలు ఆగలేదు. టిఎంసి బెనర్జీతోపాటు కాంగ్రెస్‌కు చెందిన నసీర్ హుస్సేన్ కమిటీముందు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. కమిటీ విచారణమొత్తం ఒక ఫార్సు అని అన్నారు. బిజెపికి చెందిన నిషికాంత్‌దూబే అభ్యంతరం చెపుతూ పార్లమెంటరీ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా వారి వైఖరి ఉన్నదని మెజార్టీ వాణిని తొక్కిపెట్టేప్రయత్నంచేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లుకు సవరణలకకు తాను మద్దతివ్వలేనని మతపరమైన అంశాల్లోప్రభుత్వ జోక్యం పెరుగుతున్నదని అన్నారు. మా సలహాలు సిఫారసులు పరిగణనలోనికి తీసుకుంటారనే ఆశిస్తున్నామని, ముస్లిం ప్రజానీకాన్ని అణిచివేసే ప్రయత్నాలుచేయరని, మైనార్టీలకు అధికారం లేకుండాచేస్తారని భావించడం లేదన్నారు. కమిటీలో ముస్లిమేతర సభ్యులుండాలని, కనీసం ఇద్దరు మహిళలు ఉండాలన్న సెక్షన్‌ను వ్యతిరేకిస్తున్నారు. ఇక కేంద్ర వక్ఫ్ మండలిలో అయితే ముగ్గురు ఎంపిలు, ఒక కేంద్ర మంత్రి ఉండాలని, ఇద్దరు మాజీ న్యాయ మూర్తులు, జాతీయస్థాయిలో ప్రతిష్టకలిగిన నలుగురు వ్యక్తులను, సీనియర్ ప్రభుత్వ అధికారులను నియమించాలని వారు కూడా ఇస్లామిక్ విశ్వాసం ఉన్నవారుగా ఉండకూడదని నిర్దేశించారు. అలాగే వక్ఫ్‌మండలి భూమి తమదేనని చెప్పకూడదని నిర్దేశిస్తోంది. ముస్లింలనుంచి విరాళాలను కూడా కట్టడిచేయాలని మరో సవరణ స్పష్టంచేస్తోంది. కాంగ్రెస్‌కు చెందిన కేసి వేణుగోపాల్‌మాట్లాడుతూ ఈ బిల్లు మతవిశ్వాసాలపై దాడిచేస్తున్నదని ఆరోపించారు. ఒవైసీ, డిఎంకె కణిమొజిలు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 15వ అధికరణం, 30వ అధికరణం నేరుగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఈ కమిటీ వాస్తవానికి నవంబరు 29కల్లా నివేదిక అందించాలని నిర్దేశించినా దడువును పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసే చివరిరోజువరకూ పొడిగించారు. ఈ పొడిగింపును అటు అధికార బిజెపి ఎంపిలు, ఇటు విపక్ష ఎంపిలు కూడా కోరారు.

## అమెరికాలో 500 మందికిపైగా

# అక్రమ వలస దారుల అరెస్టు




**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వచ్చీ రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని నిర్బంధించే బిల్లుకు ఇప్పటికే అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాగాజా ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికిపైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్టు చేశారు. వందల మందిని దేశం నుంచి పంపించేశారు. ఈ వివరాలను శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ వెల్లడించారు.

'ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాల వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు' అని కరోలిన్ వివరించారు.

జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 'గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం' అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మరోవైపు, ట్రంప్ ఆదేశాలతో దక్షిణ సరిహద్దు రక్షణకు 1,500 మంది తమ సిబ్బందిని పంపుతున్నామని పెంటగాన్ ఇటీవల వెల్లడించింది. ఇదిలా ఉండగా అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తున్న నేపథ్యంలో మెక్సికో తన సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. టెక్సాస్‌లోని ఎల్‌పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది.



# సంతల్లో అద్దెకు మహిళలు!

## మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో దురాచారం

**న్యూఢిల్లీ, జనవరి 24:** సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే అంశం. ఆధునికత పెరుగుతున్న రోజుల్లో నాగరిక సమాజంలో కూడా ఇలాంటి దురాచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే అది పాలకుల తప్పిదమే. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌లో కూడా అందులోనూ ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో కూడా ఇలాంటి దురాచారాలు చోటుచేసుకోవడం శోచనీయం. మధ్యప్రదేశ్, రాజస్థాన్ ,గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో మహిళలను అద్దెకిచ్చే సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్‌లోని శివపురిలో ధడీచాప్రత పేరుతో ప్రత్యేకించి ఒక సంతను కూడా నిర్వహిస్తున్నారు. ఇక్కడ మహిళలను అద్దెకు తీసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి కూడా పురుషులు వస్తుంటారు. 15వేల నుంచి మొదలైన అద్దె లక్షల వరకూ ఎగబాకుతున్నది. ఈ వ్యవస్థను సాంప్రదాయం అనాలా లేక దురాచారం అనాలో కూడా తెలియని విధంగా పురాతన మూర్ఖత్వ విధానాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఒప్పందాన్ని ఎప్పుడైనా సరే అద్దెకు వెళ్లిన మహిళ రద్దు చేసుకునేలా బాండ్‌పత్రాలు కూడా సిద్ధం చేస్తారు. ఈ సంతల్లో కన్యలకయితే మరింత ఎక్కువధర పలుకుతుంది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించే హక్కు ఆ మహిళలకు ఉంటుంది. అద్దెకు వెళ్లిన ఇంట్లో తనకు ఇబ్బందులు ఎదురయినా అసౌకర్యంగా ఉన్నా మరే ఇతర కారణం అయినా సరే ఆమె తన ఒప్పందాన్ని రదు చేసుకోవచ్చు. ఒప్పందంలో ఈ విషయం స్పష్టంగా పొందుపరుస్తారు. పెళ్లికి తగిన యువతి దొరకని వారు ఇంట్లోని వయో వృద్ధుల సంరక్షణకోసం కూడా మహిళలను ఇలా అద్దెకు తీసుకుంటారు. ఇలాంటి ఆచారమే రాజస్థాన్; గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని సామాజాకి వర్గాల్లో ఉంది.

రాజస్థాన్‌లో ఈ సాంప్రదా యాన్ని నటప్రత అని పిలుస్తారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ ఎవ్వరూ ఫిర్యాదులుచేయరు. చేసినా వారికి ఏదోరకంగా పరిహారం రూపంలో ముట్టజెప్ప డమో లేక బెదిరించో నయాన్నోభయాన్నో గ్రామపెద్దలు ఉపసంహరించుకునేలా ఆతడిని ఒప్పిస్తారు. మహిళల కాంట్రాక్టుకాలం పూర్తం యితే రెన్యువల్ చేసుకోవచ్చు. ఎక్కువ అద్దెను కూడా చెల్లించవచ్చు. ఒకవేళ ఉపసంహరించు కోవాలంటే మహిళ ప్రత్యేక అఫిడవిట్ ఇవ్వాలి. మరొకరు ఎక్కువ సొమ్ములిస్తామంటే ఆ మహిళా మొదటి కాంట్రాక్టును రద్దుకూడా చేసుకోవచ్చు. పోలీసులకు ఈ దురాచారం అంతా తెలిసినా కూడా న్యాయపరంగా చట్టపరంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన యువతులే ఈ దురాచారానికి బానిసలవుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు కూడా ఈ దురాచారంలో కూరుకుపోతున్నారు. జార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లనుంచి కూడా అక్రమ రవాణాతో వీరిని తెచ్చుకుంటున్నారు. గుజరాత్‌లో అయితే భరూచ్ జిల్లాలోని నేత్రంగ్ తాలూకాలో రెండేళ్లక్రితం ఇలాంటి సంఘటనే వెలుగులోకి వచ్చింది. మెహసానాలోని ఒక పటేల్‌కు నెలసరి ఎనిమిదివేల వంతున భార్యను అద్దెకు పంపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.

ఇదేక్రమంలో మెహ సానా, పటాన్, రాజ్‌కోట్, గాంధీనగర్ ఇతర జిల్లాల్లో కూడా ఈ అద్దె వ్యవహారంలోబ్రోకర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. నేత్రంగ్, వాలియా, దేదిపాద, సక్‌బారా, రాజపిపాలా, జఘాదియా ప్రాంతాల్లోని వాసావా తెగకు చెందిన గిరిజన కుటుంబాలు ఎక్కువ వస్తున్నారు. ఈ బ్రోకర్లను అక్కడ చేతియాలుగా పిలుస్తారు. వారంతా బసకాంత, మెహసానా, అహ్మదాబాద్ జిల్లాల నుంచి వచ్చి పటేళ్లకు వీరి యువతులను అద్దెకిచ్చే ఒప్పందాలు తయారుచేస్తారు. ఠాకూర్, పటేళ్ల కుటుంబాలు ఈ యువతులను అద్దెకు తీసుకెళుతుంటాయి. బ్రోకర్లు పటేళ్లనుంచి రూ.65నుంచి 70వేలు ఛార్జి చేస్తే వాసావా కుటుంబాలకు 15వేలనుంచి 20వేలు చెల్లిస్తారు. గిరిజన ప్రాంతాల్లో అయితే రూ.500 నుంచి రూ.60వేలవరకూ ఇస్తారు. ఈ వ్యాపారంలో బ్రోకర్లే నెలకు రూ.1.5 లక్షల నుంచి రూ.2లక్షలు సంపాదిస్తున్నారని అంచనా. ఎవ్వరూ ఫిర్యాదులుచేసేందుకు ముందు కురావడంలేదని అందువల్లనే తామేమీ చేయ లేకపోతున్నామని అంకలేశ్వర్‌కు సంబంధించిన పోలీసులు చెవుతున్నారు. ఉత్తరగుజరాత్, సౌరాష్ట్రల్లోని మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ దురాచారం కొనసాగుతున్నట్లు మానవహక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. రాజస్థాన్‌లోని పలుజిల్లాల్లో అమలులో ఉన్న ఈ నటప్రతపై జాతీయ మానవహక్కులసంఘం తీవ్రంగా పరిగణించింది. అరికట్టే చర్యలు చేపట్టాలని కేంద్ర మహిళాశిశు సంరక్షణ శాఖతోపాటు ఆనాలుగు రాష్ట్రాలను కోరింది.

రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌జిల్లాకు చెందిన ఒక వ్యక్తినుంచి ఫిర్యాదులు అందాయి. తన కుమార్తెను కిడ్నాప్ చేసారని ఫిర్యాదు చేయడంతో కేసు చేపట్టిన పోలీసులు అనేక విషయాలు వెలుగుచూసాయి. వీటిని తీవ్రంగా పరిగణించిన జాతీయ మానవ హక్కులసంఘం ఈ దురాచారం మహిళలను కించపరిచేదిగా ఉందని వెంటనే రద్దుచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది.

## ఉ.కొరియా అధ్యక్షుడు చాలా స్మార్ట్..

# ఆయనతో భేటీ అవుతా: ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 24:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌తో త్వరలో భేటీ అవుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. గతంలో కూడా వీరిద్దరూ సమావేశమైన విషయం విదితమే. ఇరు దేశాల చర్చలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ స్పందిస్తూ.. 'తప్పకుండా అతడికి నేనంటే ఇష్టం' అని వ్యాఖ్యానించారు. కిమ్ చాలా స్మార్ట్ అని కొనియాడారు. దక్షిణ కొరియా, అమెరికా నుంచి ముప్పు పొంచి ఉందని ఉత్తర కొరియా ఇటీవల ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సమకూర్చుకుంటున్నట్లు ప్యాంగ్‌యాంగ్ కొన్నాళ్ల క్రితం హెచ్చరించింది. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా మరికొన్నిసార్లు చూసీ చూడనట్లు పోయారు. 2019లో వియత్నాంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. కానీ, అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తరకొరియా వెనక్కి తగ్గకపోవడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం పెరిగింది. తాజాగా అగ్రరాజ్యం విషయంలో కిమ్ వైఖరి మరింత కఠినంగా మారింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించారు.

ఉభయ కొరియాల మధ్య కొన్నాళ్లుగా ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. గతేడాది వరుసగా ప్యాంగ్‌యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కవ్వింపు చర్యలతో సియోల్‌తో సంబంధాలు పూర్తిగా దిగజారాయి. కొన్నాళ్ల క్రితం నాటి యుఎస్ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటించారు. అదే సమయంలో తూర్పు సముద్రంలోకి కిమ్ సేన బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.

## అమెరికన్లు సైతం మూల్యం చెల్లించుకోవాల్సిందే

### ట్రంప్ టారిఫ్ బెదరింపులపై కెనడా ప్రధాని ట్రూడో



**ఒట్టావో, జనవరి 24:** తమ దేశ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తే అమెరికాలోని వినియోగదారులే అధిక మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. ఫిబ్రవరి 1 నుంచి కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రూడో మరోసారి దీనిపై స్పందించారు. 'జనవరి 20, ఫిబ్రవరి 1, ప్రేమికుల రోజు బహుమతిగా లేదా ఏప్రిల్ 1 ఇలా ట్రంప్ తన నిర్ణయంపై ఎప్పుడు ముందుకెళ్లినా తగినట్లు స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆయన నిర్ణయం అమలు చేస్తే అమెరికా వినియోగదారులే మూల్యాం చెల్లించాల్సి ఉంటుంది. ఈ చర్యలను మేము కోరుకోవడం లేదు ట్రంపే కావాలనుకుంటున్నారు. ఆర్థిక వృద్ధిని పెంచుతానంటూ ఆయన పేర్కొన్న నేపథ్యంలో మాతో వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. కానీ, ఆయన అందుకు విరుద్ధంగా వెళ్తున్నారు' అని ట్రూడో పేర్కొన్నారు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు కెనడా అత్యధికంగా ఎగుమతులు చేస్తోంది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వసువులు సరిహద్దులు దాటుతున్నాయి. అగ్రరాజ్యంలో ఒకరోజు వినియోగించే చమురులో దాదాపు నాలుగోవంతు కెనడా నుంచే వస్తోంది. ఇక అగ్రరాజ్యం నుంచి స్టీలు, గాజు ఉత్పత్తులతో పాటు ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్ కెనడా దిగుమతి చేసుకుంటోంది.




## అధికారంలోకి వస్తే పూర్వాంచల్‌కి ప్రత్యేక మంత్రిత్వశాఖ

### ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వాంచల్ ఓటర్లకు గాలం

**న్యూఢిల్లీ,జ నవరి 24:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పూర్వాంచల్ కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రత్యేక బడ్జెట్ కూడా ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని ప్రపంచ స్థాయి మౌలికవనరులు అన్నింటిని వ్యర్థాలుగా మార్చివేసిందని కాంగ్రెస్‌నేతలు ఆరోపించారు. ఆప్ ప్రభుత్వం ఒక్క ఆరోగ్యరంగంలోనే 382 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని పేర్కొన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ బీహార్‌యూనిట్ అధ్యక్షుడు కేంద్రమాజీ మంత్రి అఖిలేష్‌ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ అంతర్జాతీయ స్థాయి నగరంగా మారాల్సి ఉందని, పూర్వాచంలీలకు ఈ అభివృద్ధిలో కీలకపాత్ర ఉందని అన్నారు. అందుకోసమే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేకించి బడ్జెట్, ప్రత్యేకపూర్వాంచలి మంత్రిత్వశాఖను ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా వారికి ఆరోగ్యం, విద్యారంగాల్లో కూడా కీలకంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, జర్ఖాండ్ రాష్ట్రాలనుంచి వచ్చి ఢిల్లీలో నివసిస్తున్నవారిని పూర్వాంచలి ప్రజలని పిలుస్తారు. ఎన్నికల్లో వీరి ఓట్లు అత్యంత కీలకం కానున్నాయి. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు వీరి ఓట్లే నిర్ణయిస్తాయన్నారు. ఇపుడు కాంగ్రెస్, బిజెపి, ఆప్ పార్టీలు ప్రస్తుత ఎన్నికల్లో వారిని హామీలతో ఊరిస్తున్నాయి.

కాంగ్రెస్ నేత సుప్ర పియా శ్రీనాతే మాట్లాడుతూ పూర్వాంచలిలు దేశంలోని నలుమూలలకు వెళ్లారని, వారు వెళ్లిన చోటల్లా అభివృద్ధిచేసారని అన్నారు. అయితే వారి హక్కులపరంగా మాత్రం వారికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ వారికి న్యాయంచేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి ఐదున పోలింగ్, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది.

## ఖలేదా జియాకు పనిచేసాడనే నాకుమారుడిని ఈకేసులో ఇరికించారు

### సైఫ్ కేసులో నిందితుడి తండ్రి ఆరోపణలు



**కోల్‌కత్తా, జనవరి 24:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కత్తిదాడిచేసిన నిందితుడు షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ బంగ్లాదేశీయుడన్నది రుజువయిన సంగతి తెలిసిందే. ఈకేసులో మరో ట్విస్ట్‌కూడా నెలకొంది. బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ కార్యకర్త అని ఆతడి తండ్రి వమ్మద్ రుహెల్ అమిన్ శుక్రవారం వెల్లడించాడు. ఒక ఆంగ్ల టివి ఆతడితో ఫోన్‌లో సంభాషించగా ఆమిన్ మాట్లాడుతూ తన కుమారుడిని అక్రమంగా కేసులో ఇరికించారన్నారు. షెహజాద్ మేఘాలయ సరిహద్దుల మీదుగా డాకీ నది దాటి బంగాల్‌లో కొంతకాలం బసచేసాడని తేలింది. ఆతర్వాత ఉద్యోగంకోసం ముంబయికి మకాం మార్చాడు. ఆనాటి అవామి లీగ్ ప్రధాని షేక్ హసీనా వేధింపులనుంచి తట్టుకోలేకనే తనకుమారుడు షెహజాద్ భారత్‌కు పారిపోయాడని, బిఎన్‌పి తరపున మాజీ ప్రధాని ఖలిదాజియాకోసం పనిచేసారని అందుకే కక్షకట్టి వేధించారన్నాడు. ఇంక తనను బంగ్లాలో ఉండనివ్వరనే ఇండియాకు గత ఏడాది వెళ్లిపోయాడని, 16 ఏళ్ల పాటు బంగ్లాలో కొనసాగిన హసీనా ప్రభుత్వంలో తనపై అనేక అక్రమకేసులు బనాయించారని, మొబైల్‌చోరీ కేసు కూడా నమోదయిందని, రాజకీయ వాతావరణం పూర్తిగా చెడిపోవడంతో తనకుమారుడు దేశం వీడి వెళ్లిపోయాడన్నారు. నిందితుడి నుంచి బంగ్లాదేశీ పత్రాలుకూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. తనకుమారుడిని ఎంతో హింసించారని, ఎలాంటి నేరాలు లేకపోయినా ఇద్దరుమారులు కూడా బిఎన్‌పికి పనిచేసారన్నకక్షతోనే ఇలాచేసారని ఆరోపించారు. నాకుకూడా ఒక పదవి ఉందని తనపైనా ఎన్నో కేసులు పెట్టారని ఆరోపించాడు. థాణెలో పోలీసులు అరెస్టుచేసినట్లు చెపుతున్న వ్యక్తి తన కుమారుడు కాదని, సిసిటివిలో చూపిస్తున్న వ్యక్తి తన కుమారుడు కానేకాదన్నారు. ఆతని వయసు 30 ఏళ్లని ముందునుంచే తన కుమారుడికి పెద్దముఖం అని చెపుతూ సిసిటివిలో చూపించిన వ్యక్తి రెండువైపులా జుట్టు ఎంతో బారుగా పెంచుకున్నాడని అన్నారు. ఆతని జుట్టు కళ్లవరకూ వస్తుం దని అలాంటి జుట్టు తన కుమారుడికి లేదని అన్నారు. తన కుమారుడు జుట్టును ఎప్పుడూ పొడుగ్గా ఉంచుకోడని తనకుమారుడిని కావాలనే ఈ కసులో ఇరికించారని అన్నాడు. షెహజాది బంగ్లాదేశీ పౌరసత్వం కూడా ఇపుడు మహా రాష్ట్రలోని అధికార విపక్షాలమధ్య వాడివేడి వాగ్వాదాలను పెంచింది. మహారాష్ట్ర ఓడరేవుల మంత్రి నితిష్‌రాణె మాట్లాడుతూ ఖాన్‌పై దాడినిజం కాదని, ఇదొక చెత్త సంఘటన అని అన్నారు. ఇదిలా ఉంటే పోలీస్ కస్టడీని పొడిగించారు. ఈనెల 29వరకూ పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు మేజిస్ట్రేట్‌వెల్లడించారు. కీలక మైన ఆధారాలకోసం నిందితుడు విడిచిపెట్టిన దుస్తులకోసం కూడా ఆతడి కస్టడీ అవసరమిన భావిస్తున్నారు. షెహజాద్ తండ్రి లాగే ఆతడి న్యాయవాదికూడా అదే తరహాలో మాట్లాడుతూ తన క్లయింట్ అమాయకుడని వాదిస్తున్నారు. ఆతడిని ఈకేసులో బలిపశువును చేస్తున్నార న్నారు. అయితేపోలీసులు మాత్రం తానే ఈ పని చేసినట్లు షెహజాద్ అంగీకరించాడని చెపుతున్నారు. తన క్లయింట్‌తో బలవంతంగా నేరాంగీకారం చేయించారని న్యాయవాది ఆరోపించారు.

## అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన 23 మందికి

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష!

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన 23 మందికి ఆయన క్షమాభిక్ష ప్రసాదించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని వైట్‌హౌస్ పేర్కొంది. 2020లో వాషింగ్టన్‌లోని ఓ ప్రసూతి ఆసుపత్రి వద్ద అబార్షన్లకు వ్యతిరేకంగా పలువురు చేపట్టిన నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. దీంతో అక్కడి సిబ్బందితో పాటు రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. వీటికి నాయకత్వం వహించిన లారెన్ హ్యాండీతో సహా 23 మందిపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాత దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లారెన్ హ్యాండీ ఇంట్లో అయిదు పిండాలను అధికారులు కనుగొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమెకు అయిదేళ్ల జైలు శిక్ష పడింది. తాజాగా వారందరికీ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించారు. నిరసనకారులపై విచారణ జరగకూడదు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే ఉత్తర్వులపై సంతకం చేయడం గౌరవప్రదమైంది అని ట్రంప్ పేర్కొన్నారు. మార్చ్ ఫర్ లైఫ్ అంటూ అబార్షన్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసనలకు ముందు ఈ క్షమాపణ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.

## టిడిఎస్ వల్ల ప్రాథమిక హక్కులకు భంగం

### హైకోర్టుకు అప్పీలు చేయాలన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 24:** ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోట అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు.

టిడిఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టిడిఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.



## వ్యాపారంలో అక్రమాలకు పాల్పడ్డ భారతీయవ్యాపారికి అమెరికాలో జైలుశిక్ష

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికాలో అక్రమంగా బంగారం వ్యాపారం చేస్తూ ఓ భారతీయుడు అడ్డంగా బుక్కయ్యాడు. ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ దోషిషాకు 30 నెలల జైలుశిక్ష విధిస్తూ యూఎస్ కోర్టు తీర్పునిచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ న్యూయార్క్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో రూ.200 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడ్డాడు. కస్టమ్స్ డ్యూటీని ఎగవేస్తూ 13.5 మిలియన్ డాలర్ల విలువైన నగలను దిగుమతి చేసుకున్నాడు. ఆ దేశం విధించే 5.5 శాతం సుంకాన్ని తప్పించుకునేందుకు లేబుళ్ల మార్చినట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. అలాగే వ్యాపారంలో భాగంగా 10.3 మిలియన్‌డాలర్ల అక్రమ లావాదేవీలు నిర్వహించాడని అతడిపై అభియోగాలు నమోదయ్యాయి. కోర్టు పత్రాల ప్రకారం 2019 నుంచి 2022 మధ్యకాలంలో తుర్కియే, భారత్ నుంచి అమెరికాకు సుంకాలు చెల్లించకుండా స్వర్ణాన్ని దిగుమతి చేసుకున్నాడు. షా కుట్రలో దక్షిణకొరియాకు చెందని భాగస్వాములు కూడా పాలు పంచుకున్నారు. ఈ అభియోగాలు నిరూపితం కావడంతో కోర్టు అతడికి 30 నెలల జైలుశిక్ష విధించింది.

25-1Pg6exHMNWJQE.qxd:25-1Pg6exHMNWJQE.qxd 01/01/01 10:09 AM Page 1



# బెజవాడలో నలుగురు మైనర్ బాలికల మిస్సింగ్

## - గంటల వ్యవధిలో కేసులను ఛేదించిన సింగ్‌నగర్ పోలీసులు

**విజయవాడ క్రైం,జనవరి 24,ప్రభాతవార్త** సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని న్యూ ఆర్‌ఆర్‌పేట ప్రాంతానికి చెందిన నలుగురు బాలికలు మిస్సింగ్ అవ్వడం నగరంలో సంచలనానికి కారణమైంది. వివరాల ప్రకారం న్యూ ఆర్‌ఆర్‌పేటకు చెందిన ఫిర్యాది ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. అతని కుమార్తె అయిన మైనరు బాలిక (16) న్యూ ఆర్‌ఆర్ పేట లోని ఒక స్కూలులో చదువుతోంది. ప్రతి రోజు లాగానే బుధవారం స్కూలు వెళ్ళింది. సాయంత్రం అయిన రాకపోవడంతో స్కూలు వద్దకు వెళ్ళి అడుగగా మరో ఇద్దరు మైనరు బాలికలతో కలిసి వెళ్ళినట్లు తెలిసింది. దాంతో వారి కుటుంబ సభ్యులను విచారించగా అందరూ కలిసి పివిపికి వెళ్ళారని తెలుసుకొని రాత్రి పది దాటిని ముగ్గురూ మైనరు బాలికలు ఇంటికి రాకపోవడంతో రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సదరు మైనరు బాలికలు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంటనే సిఐ తన సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. పై అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో వెంటనే స్పందించిన సిపి రాజశేఖరబాబు ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఆయనిచ్చిన సూచనలతో డిసిపి జి.రామకృష్ణ సూచనలతో నార్త్ ఏసిపి స్రవంతిరాయ్ గారి పర్యవేక్షణలో అజిత్‌సింగ్‌నగర్ సిఐ బిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ఎస్,శ్రీనివాసరావు,జి. మహాలక్ష్ముడు వారి సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సుమారు 1.15 సమయంలో న్యూ ఆర్‌ఆర్ పేట ప్రాంతానికి చెందిన మరో 9 సంవత్సరాల వయస్సు గల బాలిక కూడ మిస్సయినట్లు ఫిర్యాదు అందింది. దానిపై కూడ కేసు నమోదు చేసిన సిఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో భాగంగా సంఘటన జరిగిన ప్రదేశాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చేసుకొని అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసుకొని అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో రాబడిన పక్కా సమాచారం మేరకు తెనాలి వెళ్ళి అక్కడ ముగ్గురు మైనరు బాలికలను పట్టుకొని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సదరు మైనరు బాలికలు వెళ్ళడానికి గల కారణలపై విచారణ జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదే విధంగా న్యూ ఆర్‌ఆర్ పేటకు చెందిన 9 సంవత్సరాల బాలిక ఒక స్కూలులో మూడవ తరగతి చదువుతోంది. బాలిక సరిగా స్కూలుకు వెళ్ళడం లేదని తండ్రి మందలించడంతో మనస్థాపం చెంది ఇంటి నుండి వెళ్ళిపోయినట్లు విచారణలో తేలింది. సదరు బాలికను న్యూ ఆర్‌ఆర్ పేట లోని ఆపార్ట్‌మెంట్‌లలో గుర్తించి సదరు మైనరు బాలికను సురక్షితంగా వారి తల్లిదండ్రులకు సిఐ అప్పగించారు.కేవలం ఫిర్యాదు అందిన కొద్ది గంటల వ్యవధిలో రెండు మిస్సింగ్ కేసులలోని నలుగురు మైనరు బలికను పట్టుకొని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాల్లోని ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని దర్యాప్తు చేయడం వలన ఈ కేసును కేవలం ఫిర్యాదులు అందిన కొద్ది గంటల వ్యవధిలో ఛేధించామని సిఐ తెలిపారు.

# లింగ వివక్ష రహిత సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

## - జాతీయ బాలికా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తదితరులు

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన అవసరముందని, మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఛైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్).. మహిళా, శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. బాలికలు బంగారంవారి బాల్యం కాపాడటం మనందరి బాధ్యత శీర్షికతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాలికను రక్షిద్దాం.. బాలికను చదివిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కలిసికట్టుగా లింగ వివక్ష రహిత సమ సమాజ స్థాపనకు కృషిచేయాల్సిన అవసరముందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా వారు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశముంటుందన్నారు. వారి సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలని, సమాన అవకాశాలు పొందడం వారి హక్కు అని స్పష్టం చేశారు. ఏదో ఒక రోజుకే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో ప్రతి అడుగులోనూ వారికి చేయూతనందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెబుతూ జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు డా. జె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశవంతమైన జీవితానికి బాలికా సాధికారత ఇతివృత్తంతో ఈ ఏడాది జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. బాలల హక్కుల రక్షణ, పరిరక్షణకు కమిషన్ కృషిచేస్తోందన్నారు. బాలికలు సాధించిన విజయాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు తోడ్పాటు తదితరాలపై ఎప్పటికప్పుడు చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందడుగు వేయాల్సిన అవసరముందన్నారు. బాల్య వివాహాలు, వేధింపులు వంటివాటికి అడ్డుకట్ట వేయడంలో ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ నోడల్ అధికారి సాయిగీత, సీఆర్ఏఎఫ్ డైరెక్టర్ డా. పి.ఫ్రాన్సిస్ తంబి, శిశు సంక్షేమ కమిటీ సభ్యులు భార్గవ్ కుమార్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇందుమతి, విద్యాశాఖ ప్రతినిధి జీవీ రమణ, సీడీపీవో మంగమ్మ, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, సీఆర్ఏఎఫ్ సిబ్బంది, పోలీస్, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 49,218 మందికి రూ. 326 కోట్ల సబ్సిడీతో రుణాలు

## - రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థికసంస్థ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** మైనార్టీలకు రూ. 326 కోట్ల సబ్సిడీ రుణాలను నాలుగు స్లాబ్స్ లలో 49,218 మంది లబ్ధిదారులకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారురాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు.స్థానిక మహాత్మాగాంధీ రహదారిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ. మొదటి స్లాబ్ గా 1 లక్ష వరకు, రెండో స్లాబ్ లో 1 నుంచి 3 లక్షలు, మూడో స్లాబ్ లో 3 నుంచి 5 లక్షల, నాలుగో స్లాబ్ క్రింద 8 లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు. ఈ రుణాలను లబ్ధిదారులు చెల్లించాల్సిన 10 శాతం షేర్ కూడా వారు చెల్లించ కుండా అందిస్తున్నా మన్నా రు. గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎటువంటి పథకాలు అందించలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం, మైనార్టీలకు సబ్సిడీ పథకాలు అందిస్తున్నా మన్నారు. గతంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయన్నారు. అదేవిధంగా జిల్లాల్లో కూడా ఏవిధమైన యాక్టివిటీస్ నిర్వహించ లేదన్నారు. యువగళంలో మంత్రి నారా లేకేష్ ముస్లిం, మైనార్టీల సమస్యలు నోట్ చేసుకున్నారన్నారు. దానిఫలితంగానే నేడు వేల మందికి సబ్సిడీ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. మొదటి నుంచి ముస్లిం, మైనార్టీలకు అండగా ఉంటున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీల కళా శాలలు, ఐటీఐ కళాశాలలు మూతవే శారన్నారు. అదేవిధంగా కడపలో 25 కోట్లతో హజ్ హౌజ్ నిర్మిస్తే దానిని కూడా వృధా చేశారన్నారు. కర్నూలులో అబ్దుల్ హక్ యూనివర్సిటీ పనులు 40 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే దానిని కూడా కుంటుపడేలా చేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింలలో పేదరికం ఎక్కువగా ఉందని దాన్ని తొలగించేందుకు అవిరళ కృషి చేస్తున్నారన్నారు. అందుకే పూర్ టూ రిచ్ కాన్సెప్ట్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు ముస్లిమ్స్ కు అందించి వారిని ధనవంతులుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి కేరాఫ్ గా రాష్ట్రాన్ని మార్చుతామన్నారు. పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ వీసీ మరియు ఎండీ కే. యాకూబ్ భాషా, జనరల్ మేనేజర్ షణ్ముఖరావు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన వెంకటాపురం

## - పరిటాల ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళులు

## - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి, ఇతర ముఖ్య నాయకులు



సభలో మాట్లాడుతున్న పరిటాల సునీత, చిత్రంలో మంత్రి సవిత, ఇతర టిడిపి నేతలు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో** మాజీ మంత్రి, టిడిపి నాయకుడు పరిటాల రవి 20వ వర్ధంతి వేలాది మంది అభిమానుల మధ్య శుక్రవారం జరిగింది. రవి స్వగ్రామం వెంకటాపురం జనసంద్రంగా మారింది. వివిధ జిల్లాలతోపాటు పక్కనున్న కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలి ర ఆవడంతో ముందుగా వెంకటాపురం ప్రాంతం వేలాది మంది జనంతో కిటకిటలాడింది. మొదట పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రవి కుమారుడు పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద పూజలు చేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారికోసం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారం భించారు. రవిని కీర్తిస్తూ జానపద సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించారు. రవి వర్ధంతి సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయ చౌదరి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, సీపిఐ నాయకులు, కర్ణాటక ప్రాంతం నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రాంతం నుంచి అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భారీ స్థాయిలో వచ్చిన అభిమానులతో వెంకటాపురం జనసంద్రంగా మారింది. వాహనాలు పెద్ద ఎత్తున తరలిరావడం, మంత్రులు, ఎమ్మెల్యేల రాక నేపథ్యంలో పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. రవిఘాట్ వద్ద నివాళులు అర్పించిన సమయంలో ఆయన సతీమణి, ఎమ్మెల్యే ప రిటాల సునీత ఉద్వేగానికి గురయ్యారు. అక్కడే కాసేపు కూర్చుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి మాసం వచ్చిందంటే మా గుండెల్లో ఏదో తెలియని వెలితి కనిపిస్తుందన్నారు. వేలాది మంది తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తుంటే, ప్రజల గుండెల్లో ఎంత బలం ఉన్నారో మాకు అర్థం అవుతోందన్నారు. ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవిని ఎవరు మరువరన్నారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లైనా ఇప్పటి వరకు ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆయన భార్యగా ఉండటం నాకు దక్కిన ఒక గొప్పవరం అన్నారు. ఆయన మరణం తర్వాత నేను ఎదుర్కొన్న కష్టాలు,

పగవాడికి కూడా రాకూడదన్నారు. ఆయనకు ఒక ఫ్యాక్షనిస్టుగా ముద్రవేసే ప్రయత్నం చేశారని, కానీ ఆయన ఫ్యాన్ నుంచి ఎన్నో గ్రామాలకు విముక్తి కలిగించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. రవి 20వ వర్ధంతి సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

# విద్యుత్ దీపకాంతులతో వెలుగొందుతున్నఅసెంబ్లీ



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి::** ఈనెల 26వతేది ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ మరియు సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించడంతో ఆభవనాలన్నీ విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి.ముఖ్యంగా సచివాలయం ప్రధాన ప్రవేశ మార్గానికి సమీపంలో గల సచివాయ ఐదవ భవనాన్ని మువ్వన్నెల జాతీయ జెండా నమూనా రంగులతో కూడిన విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆభవనం అత్యంత ఆకర్షణీయంగా జాతీయత ఉట్టిపడేలా చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. రాష్ట్ర అసెంబ్లీ భవనంతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం ఉన్న సచివాలయం మొదటి భవనంతో పాటు మిగతా నాలుగు భవనాల న్నిటినీ వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంక రించడంతో ఈభవనాలన్నీమిరిమిట్లు గొలిపే రీతిలో వెలుగులు విరజిమ్ముతున్నాయి. అంతే గాక గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇంకా రెండు రోజుల సమయం ఉండగానే రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ ప్రాంగణాల్లో గణతంత్ర శోభ నెలకొంది.

# రాష్ట్రంలో సాగులోకి వచ్చిన గాక్ పండ్లు, మార్కెట్‌లో అందుబాటులోకి..



**విజయవాడ. జనవరి24,ప్రభాత వార్తప్రతినిధి:** పలు పోషక విలువలున్న గాక్ పండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోకి సాగులోకి వచ్చాయి,మార్కెట్లో అందు బాటులోకి ఉన్నాయి.కేరళ రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించి.విరివిగా అందుబాటులో ఉండే ఈ పండ్లు ఏపీ మార్కెట్లోకి వస్తున్నాయి. ఈ గాక్ పండ్లు కంటికి ఇంపుగా ఉంటూ చూపరుల్ని ఆకట్టుకుంటున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో మార్కెట్లోకి వస్తే డ్రాగన్ ఫ్రూట్స్ తరహాలో ఆదరణ పొందే అవకాశముందని వీటిని సాగులోకి తెచ్చిన రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేరళలో పండ్లను అతిధి ఫలాలు,దేవుని వరాలుగా వర్ణిస్తుంటారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన ఓ రైతు ప్రత్యేక ఆసక్తితో గాక్ పండ్లను సాగుచేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. కొత్తగా ఈ పండ్లు సాగులోకి రావడంపై చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆసక్తి ఏర్పడింది.ఎర్రగా, పసుపుగా ఉండే ఈ గాక్ పండ్లు ఎక్కువగా థాయ్ లాండ్, వియత్నాం, చైనా, శ్రీలంక, ఆస్ట్రేలియా, క్వీన్స్ లాండ్ లో సాగులో ఉన్నాయి. మనదేశంలో కేరళలో రెండేళ్ల నుంచి పండిస్తున్నారు. రాష్ట్రంలో పోలవరంలో ఓ రైతు ఈ పండ్లను సాగు చేస్తుండగా యూట్యూబ్‌లో వాటిని చూసి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన రైతు బొద్దులూరి శ్రీనివాసరావు కుమారుడు శేషుబాబు మొక్కలు కొనుగోలు చేశారు. తొలుత విత్తనాలు వేసినప్పటికీ అవి మొలకెత్తలేదు. తర్వాత 200కు పైగా అంటుమొక్కలు తెచ్చి నాటగా వాటిలో కొన్ని మొలకెత్తి కాపు దశకు వచ్చాయి. 20 సెంట్లలో గాక్ పండ్లను సాగు చేస్తున్నారు. ప్రతి 4 ఆడ మొక్కలకు ఒక మగ మొక్కను 6 అడుగుల దూరంలో నాటారు. ప్రస్తుతం వీటికి కాయలు కాస్తున్నాయి. పిందె దశ నుంచి పండు వరకు ఇది 4 రంగుల్లోకి మారుతుంది. ఈ గాక్ పండుని హెవెన్ ఫ్రూట్ అని కూడా అంటారు. రైతు శ్రీనివాసరావు 8 మాసాల కిందట మొక్కలు నాటగా ప్రస్తుతం పండ్లు విక్రయానికి వచ్చాయి. సాగుకు 30 వేల వరకు ఖర్చు చేశారు. వీటి ధర కిలో రూ.500 నుంచి రూ.1000 వరకు పలకవచ్చని రైతు శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం స్థానికంగానే వీటిని మార్కెటింగ్ చేస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన కొందరు వైద్యులు ఈ పండ్లను తీసుకెళ్లినట్లు రైతు చెబుతున్నారు. వివిధ పోషకాలు, విటమిన్లు : ఈ పండ్ల సాగు కొత్త తరహాలో ఉండటంతో కుటుంబ సభ్యులూ సాగు ప్రక్రియలో పాల్గొంటున్నారు. పువ్వుల్ని సంపర్కం చేయడం ద్వారా అధిక దిగబడులు వస్తాయని చెబుతున్నారు. గాక్ పండ్లు అరకిలో నుంచి కిలో వరకు బరువు పెరుగుతున్నాయి. వీటిలో పోషకాలతోపాటు తి, ది విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయని వివరించారు. వీటిని జ్యూస్ చేసుకునీ తాగవచ్చని చెబుతున్నారు.

# దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి కేంద్రీకరిద్దాం: సిఎం చంద్రబాబు



అధికారులతో సీఎం చంద్రబాబు సమావేశం

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ చర్చలతో త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి శుక్రవారం రాత్రి అందుబాటులో ఉన్న అధికారులతో సమావేశమయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టినట్లు వారికి వివరించారు.గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబుకు మంత్రులు,అధికారులు,టీడీపీ ,జనసేన, బీజెపి నేతలు స్వాగతం పలికారు.అనంతరం సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# ఇంటర్ విద్యాశాఖలో దుమారం.. జివో నెం.283

## - సీనియర్ ప్రిన్సిపాల్స్‌కు అన్యాయం

**తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో జీవోనెం.283 అత్యంత వివాదాస్పదంగా మారుతోంది.ఈ జీవోలో స్పష్టత కొరవడటం వలన గత 17 సంవత్సరాలుగా ఆ శాఖలో పనిచేస్తున్న సీనియర్ ప్రిన్సిపాల్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ వివాద స్పదమైన జీవోని ఎవరికి వారు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఇంటర్ విద్యా శాఖలో సర్వీసు తక్కువగా ఉన్న ప్రిన్సిపాల్స్ పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ జీవోని అడ్డం పెట్టుకుని కోర్టులను కూడా తప్పుదోవ పట్టించి అడ్డగోలుగా డీవీఈవో ప్రమోషన్స్ కొట్టేయాలని తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ కొట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అస్పష్టమైన జీవో వల్ల సీనియర్స్ ప్రిన్సిపాల్స్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందని సీనియర్ ప్రిన్సిపాల్స్ నుంచి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతనీ ఈ జీవో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఇంటర్ విద్యా శాఖలో ఒకప్పుడు డీవై డీవీఈవోలు పనిచేసే వారు వారికి కూడా డీవీఈవోలుగా పదోన్నతి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ జీవో 283నీ 2008లో అప్పటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రావడం జరిగింది. అయితే ఇప్పుడు ఎక్కడా అటు తెలంగాణాలో గానీ ఇటు ఆంధ్రాలో గానీ డీవై డీవీఈవో కేడర్‌లో ఎవరూ పనిచేయడం లేదు. కాబట్టి ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో ఈ జీవో పెద్ద దుమారాన్ని రేపుతోంది. అసలు ఏపీలో ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో ఈ జీవో అమలు చేయవలసిన అవసరం లేదు. అయితే ఈ జీవోలో ఉన్న లొసుగులను అవకాశంగా తీసుకుని ఇంటర్ విద్యాశాఖలో ప్రస్తుతం తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ కోర్టుకి వెళ్ళి జీవోని అమలు చేయాలని ఇంటర్ విద్యా కమీషనర్లుపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే గత 16 సంవత్సరాల నుంచి గత కమీషనర్లు ఎవరూ ఈ వివాదాస్పదమైన జీవోని అటు తెలంగాణాలో గానీ ఆంధ్రాలోగానీ అమలు చేయలేదు. కానీ ప్రస్తుత కమీషనర్ కృతిక శుక్ల కోర్టు ఆదేశాల మేరకు అమలు చేసి తీరాలని తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ పట్టుబడుతుండడంతో 18 సంవత్సరాల సర్వీసు ఉన్న సీనియర్ ప్రిన్సిపాల్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ జీవో సారాంశం ఏమిటంటే మూడు సంవత్సరాల సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్‌కు, మూడు సంవత్సరాలు సర్వీసు ఉన్న డీవై డీవీఈవోలకు కలిపి కామన్ సీనియారిటీ చేసేటప్పుడు వారి ఇనిషియల్ గెజిటెడ్ కేడర్ సర్వీస్‌నీ కౌంట్‌లో తీసుకోవాలని, ఎవరి యూనిట్ సీనియారిటీ దెబ్బతినకుండా చూడాలని సారాంశం. ఇక్కడే అధికారులు తప్పుగా జీవోని అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు.

# హెచ్‌ఐవి నియంత్రణలో మరో ముందడుగు - ఆరునెలలపాటు ఆర్టి చికిత్స అందుకున్న వారికి నెలకు రు.4 వేల పెన్షన్

## వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్,టెస్టింగ్ సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రజలను పట్టి పీడిస్తున్న హెచ్‌ఐవి నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సొసైటీ మరో ముందడుగు వేసింది. హెచ్‌ఐవి వైరస్ ద్వారా వ్యాపించే ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ, వైద్య పరీక్షా సౌకర్యాలను మారుమూల ప్రాంత ప్రజల ముంగిటికి తీసుకెళ్లేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ సహకారంతో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్, టెస్టింగ్ సంచార వాహనాల్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ న్యాకో(వితిదివీ) సహకారంతో కొనుగోలుచేసిన 10 కొత్త సంచార ఐసిటిసి వాహనాలను శుక్రవారం విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ స్థాయిల్లోని వైద్యకేంద్రాలలో అందుబాటులో వున్న16 ఐసిటిసిల ద్వారా హెచ్‌ఐవి వ్యాప్తి నిరోధానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివశించే వారికి కూడా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం మొబైల్ ఐసిటిసిలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. పూర్తి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకొచ్చిన ఈ వాహనాల్లో వ్యాధి నిర్ధారణ కోసం మూడు వేర్వేరు కిట్లతో హెచ్‌ఐవి పరీక్షలను నిర్వహిస్తారన్నారు. సాధారణ వైద్యసేవలు అందుకునేందుకు వీలులేని మారుమూల ప్రాంతాల ప్రజలతో పాటు, హెచ్‌ఐవి వైరస్ సోకి ప్రమాద స్థితిలో వున్న వారికి, జైళ్లలోని ఖైదీలు, ఇతర వర్గాల వారికి ఈ మొబైల్ ఐసిటిసిల ద్వారా ఎయిడ్స్ గురించి కౌన్సెలింగ్ తో పాటు పరీక్షలు చేస్తారన్నారు. ఈ మొబైల్ కేంద్రాలలో డిఫరెన్షియల్ హెచ్‌ఐవి స్క్రీనింగ్/పరీక్ష, కౌన్సెలింగ్, ఇండెక్స్ పరీక్ష, సామాజిక, లైంగిక నెట్‌వర్క్ మ్యాపింగ్, పరీక్ష, స్క్రీనింగ్ సైట్‌లలో గుర్తించబడిన పెండింగ్ హెచ్‌ఐవి రియాక్టివ్ కేసుల హెచ్‌ఐవి నిర్ధారణతో పాటు హెచ్‌ఐవి, ఎస్టిఐ చికిత్స సేవలు, ఎఆర్టి ప్రకారం ఎఆర్టి మాత్రల పంపిణీ వంటి సేవలందిస్తారన్నారు. ఈ మొబైల్ ఐసిటిసిలలో కౌన్సెలర్, ల్యాబ్ టెక్నీషియన్, డ్రైవర్, అటెండెంట్లు సేవలందిస్తారన్నారు. వీటి నిర్వహణకయ్యే వార్షిక వ్యయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. న్యాకో గ్లోబల్ ఫండ్ ఫర్ ఎయిడ్స్, టిబి మరియు మలేరియా (బినీతిగిలీ) కింద ఎపిశాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (తిశిలీశీ.దిది) ద్వారా ఒక్కో వాహనం రూ.30.6 లక్షలు వంతున మొత్తం 10 వాహనాలను కొనుగోలు చేసిందన్నారు.

# తెలంగాణకు అవసరమైన ఇళ్లను మంజూరు చేయండి



శుక్రవారం కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహార్‌లాల్ ఖట్టర్‌కు స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### జనాభాకు అనుగుణంగా రాష్ట్రానికి ప్రాధాన్యత అవసరం

### కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహార్‌లాల్ ఖట్టర్‌కు రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన పది సంవత్సరాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహార్‌లాల్ ఖట్టర్ ఒకరోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి పొంగులేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్ వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలో కూడా మంత్రి పొంగులేటి హౌసింగ్ శాఖకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్దుబాటు చేసిందని తెలిపారు. ఈ పరిస్థితులలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.

ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారని వెల్లడించారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామ సభలు నిర్వహించాం.

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాలలోని 6867 గ్రామాలను ఇటీవల యూడిఎ కిందికి తీసుకు రావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలి అని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేజ్-1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇండ్లు మంజూరు కాగా తెలంగాణకు 1.58 లక్షల ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారత దేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇండ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలి అని మంత్రి పొంగు లేటి కోరారు.

## చర్చనీయాంశంగా మారిన సిఎం, మేయర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** అవిశ్వాసం వార్తలు వస్తున్న నేపథ్యంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది. సింగపూర్, దావోస్ పర్యటనలు విజయవంతంగా ముగించుకుని భారీ పెట్టుబడులతో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న కొద్దిసేపటికే మేయర్ తన తండ్రి కే. కేశవరావు(ప్రభుత్వ సలహాదారు)ని వెంట తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ. 1,78,950 కోట్లు పెట్టుబడులు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేసిన మేయర్... సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు తదితరులు కూడా సిఎంను కలిసి అభినందించారు. కాగా, ఇటీవలే జిహెచ్‌ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాసం అని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఎం విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే మేయర్ వెళ్లి కలవడం రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా పదవి గండం భయంతోనే మేయర్ సిఎంను కలిసినట్లు తెలుస్తోంది.

## మిగిలిన స్పౌజ్ బదలీలు తక్షణమే చేపట్టాలి

### విద్యా శాఖ కార్యదర్శికి పిఆర్‌టియు-టిజి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలి పీఆర్‌టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా శుక్రవారం సచివాలయంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న యోగితారాణాను కలిసి ఇటీవల చేపట్టిన స్పౌజ్ బదిలీలకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఏ కారణం లేకుండా మిగతా స్పౌజ్‌ల బదిలీలు ఆపడం భావ్యం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలలో ఖాళీలు ఉన్నప్పటికీ వారి బదిలీలు పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. కాబట్టి తప్పకుండా ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో ఆ ఖాళీలలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. స్పందించిన విద్యా శాఖ కార్యదర్శి .. సాధారణంగా కాకుండా బాధితులుగా ఉన్న వారి పేర్లతో తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా న్యాయం చేసి.. వారికి కూడా బదిలీ చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

## ఛత్తీస్‌గఢ్‌లో తక్షణమే కగార్‌ను నిలిపివేయాలి

### ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరపాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 24, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, యేడాదిగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పలు పౌర హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి. దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడానికి ఎంఒయులను కుదుర్చుకొని కొనసాగిస్తున్న హత్యా కాండలను వెంటనే నిలిపివేయాలని, ఎంఒయులను రద్దు చేయాలని నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ జి. హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్. నారాయణరావు, పియుసిఎల్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిషన్‌రావు, జయవింధ్యాల మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీ ఉద్యమకారులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి ఎన్‌కౌంటర్లుగా ప్రకటిస్తున్నారని, అందువల్లనే 300లకుపైగా ఎన్‌కౌంటర్ హత్యలన్నింటిని ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలని చెప్పారు.

## కిడ్నీ రాకెట్ కేసు సిఐడికి అప్పగింత

### వణికిపోయేలా చర్యలు: మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం పేపుతున్న కిడ్నీ రాకెట్ కేసు విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కేసులో ఎంతటి వారున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధపడింది. ఇకపై ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవడానికి కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని... పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కిడ్నీ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్న మంత్రి సీరియస్‌గా అధికారులను ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు ఉంటాయని..మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి స్పష్టం చేశారు. అయితే హైదరాబాద్‌లో సంచలనం రేపుతున్న అలకనంద ఆసుపత్రి అక్రమ కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలకనంద ఆస్పత్రి ఛైర్మన్‌తోపాటు, మరో వ్యక్తిని అరెస్టు చేసి జడ్జి ఎదుట హాజరుపరిచారు. మొత్తం 8 మంది పోలీసులు అదుపులో ఉన్నారు. ఈ రాకెట్ వెనకున్న వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలిస్తున్నారు.కిడ్నీ రాకెట్ కేసులో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి ద్వారా కొందరి పేర్లు, ఫోన్ నెంబర్లు సేకరించారు. దీని ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడీ శస్త్ర చికిత్సలు ఆరు నెలలుగా జరిగుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి నుంచి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.

## డిఎంఇగా డాక్టర్ నరేంద్రకుమార్ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి రెగ్యులర్ వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ)గా డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా కొనసాగుతూనే అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. పదోన్నతుల్లో భాగంగా ఆయనను డీఎంఈగా నియమించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన జూన్ 2, 2014 నుంచి ఇప్పటి వరకు కూడా ఇన్‌ఛార్జ్ డీఎంఈలు కొనసాగగా.. మొదటిసారి రెగ్యులర్ డీఎంఈగా డాక్టర్ నరేంద్ర కుమార్‌ను నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎంఈ(అకడమిక్)గా డాక్టర్ కె శివరామ్ ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, అకాడమిక్ ఇంచార్జ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో సుమారు 31 ఏళ్లపాటు వైద్యరంగంలో డాక్టర్ నరేంద్ర కుమార్ విశేష సేవలందిస్తున్నారు. పలు అరుదైన శస్త్రచికిత్సలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ కాలేజ్, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజ్‌లో చిన్నపిల్లల సర్జన్‌గానూ, ప్రొఫెసర్‌గా సేవలందించారు. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. తరువాత 2024 మార్చి 14న ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు.

## బిఆర్ఎస్ కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నాం

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణకు వస్తున్న పెట్టుబడుల కారణంగా బిఆర్ఎస్ నాయకులు కడుపులు మండుతుండటంతో కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నామని ఎమ్మెల్సీ బలమురి వెంకట్‌తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ లాగా రైజింగ్ తెలంగాణ బృందం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చారని కితాబు ఇచ్చారు.మేము అభివృద్ధి చేస్తుంటే బి ఆర్ ఎస్ వాళ్ళు తట్టుకోలేక పోతున్నారు అని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ వాళ్ళ కడుపు మంట తగ్గడం కోసం వారికి ఇనో ప్యాకెట్ లు పంపిస్తున్నాము అని చెప్పారు.. బి ఆర్ ఎస్ వాళ్ళు జీర్ణించుకునే తత్వం పెరగడం కోసం ఒక క్యాంపెయిన్ స్టార్ట్ చేస్తున్నాము తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కడుపు మంట తగ్గడం కోసం ఇనో ప్యాకెట్ లను వాళ్లకు కొరియర్ చేస్తున్న చెప్పారు.కాంగ్రెస్ కార్య కర్తలారా మీ వద్ద ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఇనో ప్యాకెట్‌లు పంపండి అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి తట్టుకోలేకపోతున్న వారికి 'ఇనో'తో జీర్ణించుకుంటారు. అభివృద్ధి అడ్డుకోవాలని చూస్తే గుడ్డలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్ బోగస్: మన్నె క్రిశాంక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్‌ను బోగస్ టూర్‌గా మార్చారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గతంలో మాదిరిగానే సీఎం రేవంత్ దావోస్ పర్యటన అబద్ధాలతో గడిచిందని పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. దావోస్ పెట్టుబడులపై రేవంత్‌రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు ఓ మాట, అధికారంలో ఉన్నపుడు ఓ మాట మాట్లాడుతున్నారని మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతంలో ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉపయోగం లేదన్నారు. ఇప్పుడు మాత్రం పెట్టుబడులపై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్‌లో గత సంవత్సరంలో వచ్చిన పెట్టుబడులు రూ. 40 వేల కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది. అందులో ఇప్పటివరకు వచ్చినవి ఏమీలేవు. అదానీ, జేఎస్‌డబ్ల్యూ, ఉబర్, గోడి ఇండియా లాంటి సంస్థలు పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు ఏవీవాస్తవ రూపం దాల్చలేదు. భట్టివిక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు అని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు.



ప్రజావాణికి భారీగా తరలి వచ్చిన దరఖాస్తుదారులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 8,603

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 24, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తుదారులు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 8,603 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువ శాతం 8,100 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 252 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 51 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 5 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 85 దరఖాస్తులు అందినట్లు అధికా రులు తెలియజేసారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 8,100 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నేటి నుంచి సంగారెడ్డిలో సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలు

### సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ

### 26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ

### మహాసభల్లో నూతన కార్యదర్శిని ఎన్నుకోనున్న నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ మహాసభలు నేటి(శనివారం) నుంచి సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. మొదటి రోజు సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది.

26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ కొనసాగనుంది. ఈ మహాసభల్లో సీపీఎం నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నేటి నుంచి 28 వరకు జరనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు 25న మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన, 3 గంటలకు బహిరంగ సభ జరగనున్నాయి. ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారు. సీపీఎం జాతీయ మహాసభలు ఏప్రిల్‌లో జరగనున్న నేపథ్యంలో ఆలోపుగా జిల్లా, రాష్ట్ర మహాసభలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహాసభలు పూర్తయ్యాయి. నేటి నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మూడు రోజుల (26, 27, 28) పాటు పార్టీ ప్రతినిధులతో సభలు కొనసాగనున్నాయి. చివరి రోజైన 28న పార్టీ నూతన రాష్ట్ర కమిటీ, కార్యదర్శివర్గం, రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు. పార్టీ మహాసభకు హాజరైన ప్రతినిధులు రాష్ట్ర కమిటీ సభ్యులను ఎంపిక చేస్తే.. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులను ఎన్నుకుంటారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు.

# వికారాబాద్‌కు ఇక మహర్దశ

### రూ.వెయ్యి కోట్లతో అనంతగిరి అభివృద్ధి

### హైదరాబాద్-మన్నెగూడతో పాటు.. వికారాబాద్, తాండూరు, జహీరాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు

### నియోజకవర్గంలో 7 ఆర్ఒ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి

### మీడియా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ అభివృద్ధిలో దూసుకు పోనుందని, వికారాబాద్ నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్సులో పాల్గొన్నానని, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించిన అంశాలను, అక్కడి అనుభూతులను, నియో జకవర్గ ప్రజలతో పంచుకునేందుకే ఈ సమావేశం నిర్వ హించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ ఎవరూ ఊహించని అభివృద్ధి జరుగనుందని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనతో లక్షల కోట్ల పెట్టుబడులు విదేశీ కం పెనీలు పెట్టేందుకు ముందుకు రావడం సంతో షకరమన్నారు. తెలంగాణ ఊటీగా పేరొందిన వికా రాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిని అభివృద్ధి చేసేందుకు రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టేందుకు కంపెనీలు వచ్చాయన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, మన్నె గూడ నుంచి వికారాబాద్ మీదుగా, తాండూరు, జహీరాబాద్ వరకు రూ. 4,200 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు తయారు చేసి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వివరించినట్లు తెలిపారు. వికారాబాద్ పట్టణంతో పాటు, నియోజకవర్గంలో 7 ఆర్ఒ బ్రిడ్జి నిర్మాణాలకు కేంద్రం అనుమతితో చేపట్టనున్నట్లు తెలిపారు. స్పీకర్ స్థాయిలో ఉన్నందున రాజకీయంగా ఎక్కువగా మాట్లాడ రాదని, గత ఎన్నికల్లో ఓడిన మెతుకు ఆనంద్, స్థాయిని మరిచి సిఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు చురకలు అంటించారు.

## సాటిలేని మేటికవితలు శివారెడ్డి మనసు పూచిన పూలు

### ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 24, ప్రభాతవార్త :** అద్భుతం .. సాటిలేని మేటి కవితలు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితలు అని ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి అన్నారు. నాగ్రామం ఊరుకాదు నా ఊపిరి అని పుట్టిన ఆనాటి ఊరు బొడ్రాయి, అందులో వారి ఇల్లు నేడు దాని స్థితిని గురించి చాలా గొప్పగా రాసారని, వారి ఊరి గురించిన జ్ఞాపకాల కవితతోపాటు 48 కవితలు చాలా చక్కని అద్భుతమైనవని కొనియాడుతూ ఈ కవితలు ప్రతీఒక్కరూ తరచితరచి చదవాల్సిందేనని స్పష్టం చేశారు. తెలం గాణలో మరిన్ని మంచి కార్యక్రమాలు, తెలుగు భాషాభివృద్ధికి చేయాలని వరప్రసాద రెడ్డిని కోరుతూ 80ఏళ్ల శివారెడ్డి నిండునూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తాను రచించిన కవితా సంపుటిని పద్మ భూషణ్ డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, వసంత దంపతులకు అంకితమివ్వడం ఆయన మనసులో పూచిన పూలు అని అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి చమత్కరించారు. రసమయి సంస్థ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శుక్రవారం రాత్రి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితా సంపుటిని ఆవిష్కరించి శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షుడు పద్మభూషణ్ డా. కె.ఈశ్వర వరప్రసాదరెడ్డి, వసంత దంపతులకు తొలిప్రతిని అందించి ఘనంగా సత్కరించి అంకితోత్సవం కావించి రచయితను, కృతి స్వీకర్తలను ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




మనసు పూచిన పూలును ఆవిష్కరిస్తున్న చిన్నారెడ్డి, రమణాచారి, శివారెడ్డి, రాము, వరప్రసాదరెడ్డి, చెన్నయ్య తదితరులు

## ఇంకా కొలిక్కిరాని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య అదృశ్యం కేసు

### ఆధారాల సేకరణ జటిలం కావడంతో కొనసాగుతున్న సస్పెన్స్.. కొత్త టెక్నాలజీతో పోలీసు దర్యాప్తు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి భార్య వెంకట మాధవి అనుమానాస్పద అదృశ్యం కేసు శుక్రవారం నాటికి కూడా ఓ కొలిక్కి రాలేదు. మాధవి కనిపించకుండా పోయిన విషయమై పోలీసులకు ఫిర్యాదు అంది వారం రోజులకు పైగా అవుతున్నప్పటికీ ఆమె ఆచూకీ గానీ ఆనవాలు గానీ తెలియడం లేదు. విచారణ నిమిత్తం పోలీసుల అదుపులో ఉన్నట్లుగా తెలుస్తున్న భర్త గురుమూర్తి తన భార్యను హత్య చేసి మృతదేహాన్ని నామరూపాల్లే చేశాడనేది అంతా నమ్ముతున్నప్పటికీ ఎలాంటి సాక్ష్యం లేకపోవడంతో కేసు మిష్టరీ ఇంకా వీడడం లేదు. మాధవి ఉదంతంపై సోషల్ మీడియాలో ప్రసార మాధ్యమాల్లో రకరకాలుగా వస్తున్నప్పటికీ పోలీసులు నోరు మెదపడం లేదు. మాధవి అదృశ్యం కేసుకు సంబంధించి విచారణ చేస్తున్నామని అంటున్నారే తప్ప మరే విషయాన్ని వెల్లడించడం లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన గురుమూర్తి భార్య మాధవి, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర శివార్లలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దారుణానికి పాల్పడినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్నా అతనిపై ఇంత వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదన్నట్లు తెలుస్తున్నది. భార్య మాధవిని హత్య చేసి అతి కిరాతకంగా మృతదేహాన్ని ముక్కలు చేసి మాంసాన్ని, ఎముకలను వేరు చేసి ఉడక బెట్టి దంచి కాల్చి పొడి చేసి దానితో పాటు కొన్ని ఎముకలను బకెట్‌లో జిల్లెలగూడ చందన చెరువులో వేసినట్లుగా ప్రచారం జరిగినా ఈ కేసు మిష్టరీ మాత్రం వీడడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుడు గురుమూర్తి విచారణలో హత్య చేసిన విషయాన్ని, మృతదేహాన్ని ఆనవాలు లేకుండా చేసిన విధానాన్ని వెల్లడించడం వల్లే ఆ విషయాలు బయట పొక్కాయని తెలుస్తోంది. అయితే ఎలాంటి ఆధారాలు గానీ సాక్ష్యాలు గానీ సేకరణ సాధ్యం కాకపోవడంతో పోలీసులకు మాధవి అదృశ్యం/హత్య? కేసును ఓ కొలిక్కి తేలేకపోతున్నట్లు అర్థం అవుతున్నది. అటు గురుమూర్తి, మాధవిలు నివాసం ఉంటున్న ఇంట్లో గానీ ఇటు పొడి చేసిన మృతదేహం ఆనవాళ్లు, ఇతర ఎముకలను వేసినట్లుగా తెలుస్తున్న జిల్లెలగూడ చందన చెరువులో గానీ సోదాలు, గాలించినా దొరకకపోవడంతో పోలీసులకు ఏమీ పాలుపోవడం లేదని తెలుస్తోంది.



మాధవి చివరి సారిగా సిసి పుటేజీలో కనిపించింది తన ఇంట్లోకి వెళ్తున్న భవనం వద్దే

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసు దర్యాప్తు

కాగా మాధవి అదృశ్యం కేసు మిష్టరీని ఛేదించడానికి పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయిస్తున్నట్లు తెలిసింది. శాస్త్రీయ విచారణ ద్వారా సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం వీలు కాకపోవడంతో పోలీసులు ఆ కోణం నుండి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సిసి కెమెరాల పుటేజీలతో అనుమానితుడు గురుమూర్తి కదలికలను అదే విధంగా మాధవి తన ఇంట్లోకి చివరి సారిగా వెళ్ళి తిరిగి బయటకు రాని విషయమే తెలిసిందే తప్ప మరేది వెల్లడి కాలేదు. బకెట్‌తో గురుమూర్తి జిల్లెలగూడ చెరువు వద్దకు వచ్చిన దానిపై కూడా పోలీసులు విచారణ చేశారు. అయితే వీటి వల్ల అంతగా ప్రయోజనం లేకపోవడం కావాల్సిన అసలు సాక్ష్యం మాధవి ఆనవాళ్ళ కోసం నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు అర్థమవుతున్నది. ఈ నేపథ్యంలో టెక్నికల్ బృందాలు రంగంలో దిగి బ్లూ రేస్ సాంకేతికత ద్వారా దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని రాచకొండ పోలీస్ కమీషనర్ కూడా ప్రకటించారని తెలిసింది.

### కుటుంబ కలహాల వల్లే!?

మొత్తం మీద కలకలం రేపిన ఈ సంఘటనకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులతో సహా అందరూ ఓ నిర్ధారణకు మాత్రం వచ్చారు. గురుమూర్తికి మాధవికి మధ్య స్వగ్రామానికి వెళ్లే విషయంలో, అక్కడ గతంలో జరిగిన ఘటనలపై స్పర్థలు రావడంతో గొడవలు జరిగినట్లు తెలుస్తున్నది. మాధవి విషయంలో అక్రమ సంబంధాలు అని జరిగిన ప్రచారాన్ని పోలీసులతో పాటు ఆమె బంధువులు, ఆమె గురించి తెలిసిన వారంతా తప్పుపడుతున్నట్లు తెలిసింది.

25-01pg10exHMNWJQET.qxd:25-01pg10exHMNWJQET.qxd 01/01/01 9:28 AM Page 1



# రంజీలో స్టార్ క్రికెటర్లు ఫెయిల్

## సింగిల్ డిజిట్‌కే రోహిత్, గిల్, జైస్వాల్ ఔట్

## 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అయ్యర్ వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్‌లో సూపర్ స్టార్లే. పేరుకే స్టార్ ప్లేయర్లు కానీ రంజీ ట్రోఫీలో నిరూపించుకోవడంలో మాత్రం ఈ దిగ్గజాలంతా ఘోరంగా విఫలమయ్యారు. ఈ నెల 23 నుంచి ప్రారంభమైె రంజీ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో ఈ స్టార్‌లు కేవలం 10 పరుగుల మార్క్‌ను దాటలేక పెవిలియన్ బాట పట్టారు. ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్ తో మరోసారి నిరాశపరిచాడు. 10 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో ముంబయి తరపున ఆడుతున్న రోహిత్ కేవలం మూడు పరుగులే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ ఆరంభం నుంచే జమ్ముకశ్మీర్ బౌలర్లను ఎదుర్కోవడానికి ఇబ్బంది పడ్డాడు. దీంతో 19 బంతులు ఎదుర్కొని 3 పరుగులకే ఔట్ అయ్యాడు. గతేడాది రెడ్ బాల్ క్రికెట్‌లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. గత 15 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో పేలవ ఫామ్ కనబరిచాడు. దీంతో తిరిగి ఫామ్‌ను అందుకునేందుకు దేశవాళీ క్రికెట్ వైపు మొగ్గు చూపాడు. దాదాపు 10 ఏళ్ల (3,365 రోజులు) తర్వాత ఈ రంజీ మ్యాచ్‌లో రోహిత్ ఆడుతున్నాడు. ఓపెనర్‌గా బ్యాటింగ్ దిగిన రోహిత్ శర్మ 19 బాల్స్ ఎదుర్కొని కేవలం 3పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. ఇక పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్‌మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్‌గాకూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. కాగా ఓపెనర్‌గా వచ్చిన యశస్వి జైస్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో 5 మ్యాచ్‌ల్లో 43 సగటుతో 391 పరుగులు స్కోర్ చేశాడు. అందులో ఒక సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే జమ్ముకశ్మీర్ పైనా జైస్వాల్‌కు మంచి రికార్డులు ఉన్నాయి. కానీ, కానీ, అతను కూడా 10 పరుగుల మార్కును దాటలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 8 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.

# మహిళల టోర్నీలో సహజ సంచలనం

## ప్రపంచ 134వ ర్యాంకర్‌పై విజయం



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 100 మహిళల టోర్నమెంట్లో భారత్ రెండో ర్యాంకర్, హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజ సంచలనం సృష్టించింది. మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో రెండో రౌండ్‌లో ప్రపంచ 315వ ర్యాంకర్ సహజ 6-1, 3-6, 6-1తో ప్రపంచ 134వ ర్యాంకర్, నాలుగో సీడ్, రష్యాకు చెందిన మరియా తిమోఫీవాను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. రెండు గంటల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరు సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయింది. క్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ చెక్ రిపబ్లిక్ సారా బెజ్లెక్‌తో సహజ తలపడుతుంది. మరోవైపు భారత నంబర్వన్ అంకిత రైనా పోరాటం ముగిసింది. రెండో రౌండ్‌లో అంకిత 1-6, 3-6తో జర్మనీకి చెందిన తాత్యానా మరియా చేతిలో ఓడిపోయింది.

# ఫైనల్స్‌కు సబలెంకా, కీస్

## ఆస్ట్రేలియన్ మహిళల సింగిల్స్ టైటిల్ పోరుకు అర్హత



**న్యూఢిల్లీ:** హ్యాట్రిక్ ఘనత సాధించేందుకు సబలెంకా, కెరీర్లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సొంతం చేసుకునేందుకు మాడిసన్ కీస్ ఒక్క విజయం దూరంలో నిలిచారు. టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో బెలారస్ స్టార్ సబలెంకా వరుసగా మూడో ఏడాది ఫైనల్లోకి దూసుకెళ్లగా, అమెరికా ప్లేయర్ మాడిసన్ కీస్ తొలిసారి టైటిల్ పోరుకు అర్హత పొందింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో టాప్ సీడ్ సబలెంకా 6-4, 6-2తో 11వ సీడ్, స్పెయిన్‌కు చెందిన పౌలా బడోసా పైనెగ్గగా, 19వ సీడ్ మాడిసన్ కీస్ 5-7, 6-1, 7-6 (10/8)తో రెండో సీడ్, ఐదు సార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్, పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ ను బోల్తా కొట్టించింది. ఇక ఈ నెల 25న ఫైనల్లో సబలెంకా, కీస్ అమీతుమీ తేల్చుకుంటారు. కాగా 2023, 2024లలో ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచిన సబలెంకాకు సెమీఫైనల్లో తన ప్రత్యర్థి బడోసా నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. 86 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా 32 విన్నర్స్ కొట్టి, బడోసా సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు బడోసా నాలుగు ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 15 అనవసర తప్పిదాలు చేసిన ఈ స్పెయిన్ ప్లేయర్ కేవలం ఒకసారి మాత్రమే సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసింది. స్వియాటెక్‌తో గంటల 35 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కీస్ నిర్ణాయక మూడో సెట్‌లోని 12వ గేమ్‌లో మ్యాచ్ పాయింట్ కాపాడుకుంది. 6-5తో ఆధిక్యంలో నిలిచిన స్వియాటెక్ తన సర్వీస్‌లో 40-30తో విజయం అంచుల్లో నిలిచింది. అయితే స్వియాటెక్ వరుసగా మూడు తప్పిదాలు చేసి తన సర్వీస్‌ను కోల్పోయింది. దాంతో స్కోరు 6-6తో సమమైంది. ఫలితంగా విజేతను నిర్ణయించేందుకు ట్రైబ్రేక్ అనివార్యమైంది. తొలుత 10 పాయింట్లు సాధించిన వారికి విజయం ఖరారయ్యే ఆఖరి సెట్ ట్రైబ్రేక్‌లో రెండు సార్లు స్వియాటెక్ 5-3తో, 7-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ కీస్ పట్టుదల కోల్పోకుండా పోరాడి చివరకు 10-8తో ట్రైబ్రేక్‌లో నెగ్గి సెట్‌తో పాటు, మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. 2017లో యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచిన కీస్, రెండో గ్రాండ్‌స్లామ్ అవకాశంలోనైనా విజేతగా నిలుస్తుందో లేదో వేచి చూడాలి.



# ఇండొనేసియా మాస్టర్స్‌లో.. ముగిసిన భారత్ పోరు

## లక్ష్యసేన్, సాత్విక్, చిరాగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గత కొంతకాలంగా అంతర్జాతీయ వేదికలపై నిరాశపరుస్తున్న భారత షట్లర్లు మరోసారి తమ వైఫల్య ప్రదర్శనను కొనసాగించారు. ఇండోనేషియా మాస్టర్స్‌లో లక్ష్యసేన్‌తో పాటు సాత్విక్‌చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌లోనే ఓడటంతో ఈ టోర్నీలో భారత పోరాటం ముగిసింది. పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం 20-22, 21-23తో కెడ్రెన్‌డెకపొల్ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో క్వార్టర్స్ చేరిన తనీషాధ్రువ్ జంట 21-18, 15-21, 19-21తో పాంగ్ రొన్ హోసు యిన్ చెంగ్ చేతిలో చిత్తైంది. సింగిల్స్‌లో లక్ష్యసేన్ 16-21, 21-12, 21-13తో జపాన్‌కు చెందిన నిషిమొటో చేతిలో పరాభవం పాలయ్యాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషాపొన్నప్ప 21-13, 22-24, 18-21తో మలేషియాకు చెందిన పీ కీ గొమె జింగ్ ద్వయానికి తలవంచింది.

# భారత్ నంబర్ వన్‌గా గుకేశ్



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) క్లాసికల్ ఫార్మాట్ లైవ్ ర్యాంకింగ్స్‌లో భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. తాజాగా లైవ్ ర్యాంకింగ్స్‌లో గుకేశ్ 2784 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకొని భారత నంబర్ వన్‌గా అవతరించాడు. కొన్నాళ్లుగా నాలుగో ర్యాంక్‌లో నిలిచి, భారత నంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ 2779.5 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం నెదర్లాండ్స్‌లో జరుగుతున్న టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నీలో గుకేశ్, అర్జున్, ప్రజ్ఞానంద పోటీపడుతున్నారు. ఐదో రౌండ్ తర్వాత ప్రజ్ఞానంద నాలుగు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 3.5 పాయింట్లతో గుకేశ్ రెండోస్థానంలో ఉన్నాడు. 14 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 13 రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో అర్జున్ ఒక పాయింట్‌తో 13వ స్థానంలో ఉన్నాడు.

**వాణిజ్యం**

# జామ్ నగర్‌లో అతిపెద్ద డేటా సెంటర్

**న్యూఢిల్లీ, జనవరి 24:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఎఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, ఎఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఒపెన్ ఎఐ, సాఫ్ట్‌బ్యాంకు, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమి మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి విదితమే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిమాణాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకున్నట్లే ముందుకు సాగితే, ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగ వచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయి గా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంపూనయటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్,ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఎఐని అందుబాటులోకి తీసుకు రావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరు త్పాదక ఇంధనం, ఎఐ రంగంలో కీలక పాత్ర పోషించ నుంది.



# 90 గంటలు పనికి టిసిఎస్ సిఇఒ మద్దతు

**ముంబై, జనవరి 24:** సాధారణంగా చాలా విదేశాల్లో రోజుకు 9 గంటలు, వారానికి 5 రోజులు పని పద్ధతిని పాటిస్తున్నారు. ఇక మన దేశంలో రోజూ 8 గంటలు, వారానికి 6 రోజుల వర్క్ కల్చర్ ఉంది. మన దేశంలోని పలు ఐటి సంస్థలు విదేశీ వర్క్ విధానాన్ని పాటిస్తున్న విషయం విదితమే. అయితే ఇటీవల దేశంలోని యువత పని గంటలపై విస్తృతంగా చర్చ నడుస్తుంది. వారానికి 70 గంటలు పనిచేయాలని ఓ పెద్దాయన అంటే, వారానికి 90 గంటలు పని చేయాలని ఇంకొకరు అంటున్నారు. అయితే దేశంలోని దిగ్గజ కంపెనీల అధినేతలే ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం యువతలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుంది. భారతీయ యువత వారానికి 70 గంటలు పని చేయాలని, అప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఇన్ఫోసిస్ సహా వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలు కాస్తా దేశవ్యాప్తంగా పెద్ద ప్రకంపనలే సృష్టించాయి. అయితే ఈ వివాదం ముగిసిపోక ముందే, దేశంలోని మరో దిగ్గజ సంస్థ ఎల్అండ్‌టి చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 70 కాదు 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా పనిచేయాలంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్నే రేపాయి. అంతేకాకుండా ఇంట్లో కూర్చుని భార్యను ఎంత సేపు చూస్తారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివిధ వర్గాల నుంచి విమర్శలు రాగా, మరో వైపు కొందరు ఇండస్ట్రీ లీడర్లు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. తాజాగా టిసిఎస్ సిఇఒ క్రితివాసన్ కూడా ఈ అంశంపై సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తూ తన అభిప్రాయాన్ని తెలియచేశాడు. పని నీతిపై సుబ్రహ్మణ్యన్ వంటి అనుభవజ్ఞుల వ్యాఖ్యల 'స్పిరిట్'ని అర్థం చేసుకోవాలని అన్నారు. సుదీర్ఘ పని గంటల సూచనలను సంద ర్భోచితంగా తీసుకోవద్దని, ఇక్కడ ఎన్ని గంటలు పనిచేస్తున్నామనే విషయం తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉన్న అంశంగా ఆయన పేర్కొన్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. చివర్లో అమ్మకాలు కొనసాగడంతో సూచీలు ఈ వారాన్ని నష్టాలో ముగించాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చివరికి సెన్సెక్స్ 329.92 పాయింట్లు నష్టపోయి 76,190.46పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 113.15 పాయింట్లు నష్టపోయి 23,092.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.22పైసలు లాభపడి రూ.86.22 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్‌యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.60 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2780.70 డాలర్ల వద్ద కొనసాగింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps